ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

అక్రిడేషన్ ల కలవు
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యం | కొత్త వారికి కూడా అవకాశం
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

గురువారం 12 ఫిబ్రవరి 2026 | సంపుటి: 27 సంచిక: 282
Thursday 12 February 2026 | Vol.No 27 Issue No .282
హైదరాబాద్ | Hyderabad
పేజీలు: 12+12
వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
www.visionandhra.in

## మున్సిపోల్స్‌పై పీపుల్స్ పల్స్ సర్వే

- అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ గెలుపు
- 7 కార్పోరేషన్లలో 5 కాంగ్రెస్, 2 బిజెపి గెలుపు
- పలుచోట్ల ఎంఐఎం కీలకం కానుందని వెల్లడి




హైదరాబాద్,ఫిబ్రవరి11: తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలు కోలాహలం ముగిసింది. ఉదయం నుంచీ సాయంత్రం వరకూ ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకునేందుకు తరలివెళ్లారు. సాయంత్రం 5 గంటలకు పోలింగ్ ముగిసిపోగా.. బూత్ లలో ఉన్న వారికి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించారు. అయితే, ఎన్నికలు ముగిసిన వెంటనే ఎగ్జిట్ పోల్స్ విడుదలయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు జరిగిన ఈ పోలింగ్‌లో కాంగ్రెస్ పార్టీ తన ఆధిపత్యాన్ని చాటుకోనుందని పీపుల్స్ పల్స్ ఎగ్జిట్ పోల్ సర్వే వెల్లడించింది. వారి అంచనాల మేరకు మంచిర్యాల, రామగుండం, నల్లగొండ, మహబుబ్ నగర్, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్లలో కాంగ్రెస్ జోరు ప్రదర్శించింది. కరీంనగర్, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్లను బీజేపీ కైవసం చేసుకునే అవకాశాలు ఉన్నట్లు వెల్లడించింది. ఈ రెండు మున్సిపల్ కార్పొరేషన్లలో బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించనుంది. నిజామాబాద్, కరీంనగర్, మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్లలో ఎంఐఎం కింగ్ మేకర్ కానున్నదని వెల్లడించింది. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీ ఏ ఒక్క మున్సిపల్ కార్పొరేషన్ గెలిచే అవకాశాలు లేవని చెప్పింది. ఉత్తర తెలంగాణలో బీజేపీ తన పట్టును నిరూపించుకోనుందని సర్వే చెప్పింది. కరీంనగర్, నిజామాబాద్ కార్పొరేషన్లలో బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించి, వాటిని కైవసం చేసుకునే అవకాశాలు మెండుగా ఉన్నాయంది. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీకి ఈ ఎన్నికలు కోలుకోలేని దెబ్బ తీసేలా మిగతా2లో..

## ఓటేసిన పలువురు ప్రముఖులు

- కొడంగ్‌లో ఓటేసిన సిఎం రేవంత్
- మధిరలో ఓటేసిన భట్టి విక్రమార్క



హైదరాబాద్,ఫిబ్రవరి11 : మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకుని పలువురు ప్రముఖులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. కొడంగల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు కొనసాగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 116 మున్సిపాలిటీల్లో ఉదయం 7 మిగతా2లో..

## మూడు కార్పోరేషన్లుగా హైదరాబాద్

**జలమండలి పరిధి విస్తరిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు**

**జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఆర్వీ కర్ణన్**



హైదరాబాద్,ఫిబ్రవరి11 : జలమండలి పరిధిని విస్తరిస్తూ తెలంగాణ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. జీహెచ్ఎంసీతో పాటు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(సీఎంసీ), మల్కాజ్‌గిరి మిగతా2లో..

## అమెరికాకు తలొగ్గిన భారత ప్రభుత్వం

- వాణిజ్య ఒప్పందంతో అమెరికాకే లాభం
- ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో అనిల్ అంబానీ, హర్దీప్ పురిల ప్రస్తావ
- బడ్జెట్ చర్చలో రాహుల్ విమర్శలు
- రాహుల్ వ్యాఖ్యలపై గందరగోళం



న్యూఢిల్లీ,ఫిబ్రవరి11 : అమెరికా ప్రభుత్వానికి భారత్ తలొగ్గిందని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇరు దేశాల మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందం అమెరికాకు మేలు కలిగించేలా ఉందే తప్ప.. భారత్‌కు దీనివల్ల ఎలాంటి ప్రయోజనమూ లేదన్నారు. కేంద్ర బడ్జెట్‌పై చర్చ సందర్భంగా రాహుల్ గాంధీ లోక్‌సభలో మాట్లాడారు. తన ప్రసంగంలో వాణిజ్య ఒప్పందంతో పాటు ఏఐ ప్రభావం వంటి అంశాల గురించి ప్రస్తావించారు. ప్రపంచంలో మారుతున్న పరిణామాలకు మిగతా2లో..

## ముగిసిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్

- సాయంత్రం క్యూలో ఉన్న వారికి ఓటింగ్ అవకాశం, • చెదురుమొదురు ఘటనలు మినహా ప్రశాంతం



హైదరాబాద్,ఫిబ్రవరి11 : చెదురుమొదురు ఘటనలు మినహా తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ముగిసింది. సాయంత్రం 5 గంటల లోపు క్యూలో నిలుచున్న వారికి మాత్రమే అధికారులు ఓటు వేసే అవకాశం ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 7 కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు పోలింగ్ పూర్తయింది. రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడా చెదురుమదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఈ నెల 13న ఓట్ల లెక్కింపు ఉంటుందని, 16న కార్పొరేషన్ల మేయర్, డిప్యూటీ మేయర్, మున్సిపాలిటీల చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఉంటుందని అధికారులు మిగతా2లో..

## ఓటు హక్కు వినియోగించుకున్న పిసిసి చీఫ్



నిజామాబాద్,ఫిబ్రవరి11 : పట్టణంలోని సన్ ఫ్లవర్ హైస్కూల్‌లో టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ గారు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన గొప్ప వరం ఓటు అని, ఓటింగ్ శాతం పెరిగినప్పుడే సమాజానికి మేలు చేసే నాణ్యమైన నాయకులు వస్తారని పేర్కొన్నారు. నిజామాబాద్ గడ్డపై కాంగ్రెస్ మిగతా2లో..

## మార్చి 7 వరకు అసెంబ్లీ సమావేశాలు


- 14న బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న మంత్రి కేశవ్
- 15,16. సెలవులు..17, 18వ తేదీల్లో బడ్జెట్‌పై చర్చ
- 24, 25, 26 తేదీల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు క్రీడాపోటీలు
- బిఎసి సమావేశంలో సమావేశాల నిర్వహణపై నిర్ణయం



అమరావతి,ఫిబ్రవరి11 :ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు మార్చి 7 వరకు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. 14 ఆర్థిక మంత్రి బడ్జెట్ సమర్పిస్తారు. అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై బిజినెస్ అడ్వైజరీ కమిటీ కీలక నిర్ణయాలు తీసుకుంది. మిగతా2లో..

## అసెంబ్లీలో సబ్జెక్టుపై అవగాహనతో రావాలి

- ఆవు కథలు చెప్పి తప్పించుకోరాదు
- ప్రతిరోజూ అటెండెన్స్ ఉండాల్సిందే
- ఎమ్మెల్యేలకు సిఎం చంద్రబాబు సూచన



అమరావతి,ఫిబ్రవరి11 : వ్యక్తిగత కక్షల ప్రస్తావనకు అసెంబ్లీని వేదికగా చేసుకోవద్దని కూటమి ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు సూచించారు. సమస్యలను చర్చించి సిద్ధంగా ఉండాలన్నారు. సబ్జెక్ట్‌పై ప్రిపేర్ రావాలని అన్నారు. ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. 20 నెలలుగా కూటమి మిగతా2లో..

## మున్సిపోల్స్‌లో రేవంత్ రెడ్డి అధికార దుర్వినియోగం

- ఎక్స్ వేదికగా కెటిఆర్ తీవ్ర ఆరోపణలు



హైదరాబాద్,ఫిబ్రవరి11 : మున్సిపల్ ఎన్నికల వేళ అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం సాగుతోంది. ఈ క్రమంలో గులాబీ పార్టీ శ్రేణులను ఉద్దేశిస్తూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆసక్తికర ట్వీట్ చేశారు. అలానే అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారంటూ రేవంత్ రెడ్డి పై కేటీఆర్ ఫైర్ అయ్యారు. మిగతా2లో..

## వైకాపా కుట్రలపై అప్రమత్తంగా ఉండాలి


- మతాన్ని రాజకీయంగా వాడుకోవాలనే ఎత్తుగడ
- కూటమి నేతలకు పవన్ కళ్యాణ్ హెచ్చరిక



అమరావతి,ఫిబ్రవరి11 : వైకాపా కుట్రల పట్ల తెదేపా, జనసేన, భాజపా సభ్యులు అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచించారు. అసెంబ్లీ వాయిదా పడిన అనంతరం కమిటీ హాల్‌లో సీఎం చంద్రబాబు అధ్యక్షతన నిర్వహించిన ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశం అయ్యింది. అసెంబ్లీ కమ్యూనిటీ హాల్లో జరిగిన ఈ సమావేశానికి మూడు పార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడారు. వైకాపా విధ్వంస కుట్రలను ఈ సందర్భంగా పవన్ లేవనెత్తారు. మతాన్ని రాజకీయంగా మిగతా2లో..

## స్వర్ణాంధ్ర లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం

- అభివృద్ధి, సంక్షేమం జోడెడ్లుగా ప్రగతి పయనం
- 19 నెలల కాలంలోనే రాష్ట్రాన్ని గాడిలో పెట్టగలిగాం
- 2019 తర్వాత వ్యవస్థాగత పాలనా వైఫల్యాలు
- విద్యుత్, సాగునీటి పారుదల రంగాల్లో తిరోగమనం
- వ్యవస్థల నిర్వీర్యంతో కుంటుపడిన అభివృద్ధి రంగం
- ఉభయ సభలను ఉద్దేశించిన గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగం



అమరావతి,ఫిబ్రవరి11 : రాష్ట్ర విభజన తర్వాత ఏపీ ఎన్నో కీలక మార్పులు, పరిణామాలను చవిచూసిందని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అన్నారు. పరిమిత వనరులు ఉన్నప్పటికీ దీర్ఘకాలిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేసిందని చెప్పారు. 2019లో జరిగిన ప్రభుత్వ మార్పు రాష్ట్ర పురోగతికి విఘాతం కలిగించిందన్నారు. ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా బుధవారం ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించారు. ప్రజా సంక్షేమం అనే కోణంలోనే.. ప్రభుత్వం ప్రతీ నిర్ణయాన్ని తీసుకుంటోందని తెలిపారు. ఏడాదికి రూ.33వేల కోట్లతో సూపర్ సిక్స్ సహా ఇతర డీబీటీ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. 63.12 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ద్వారా ప్రయోజనం చేకూరుతోంద న్నారు. 66 లక్షలకు పైగా విద్యార్థులకు తల్లికి వందనం ద్వారా ఆర్థిక సాయం అందుతోందని గవర్నర్ వెల్లడించారు. 2019 తర్వాత వ్యవస్థాగత పాలనా వైఫల్యాలు తలెత్తాయి. రాష్ట్ర అభివృద్ధి స్తంభించింది. ఆర్థిక ఒత్తిడి తీవ్రమైంది. వ్యవస్థలు విధ్వంసమయ్యాయి. మౌలిక సదుపాయాలు, విద్యుత్, సాగు నీటి పారుదల రంగాలు తీవ్ర తిరోగమనం చవిచూశాయి. గత చేదు అనుభవాలతో విసిగి వేశారిన ప్రజలు.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారు. గత 19 నెలలుగా మా ప్రభుత్వం పునరుద్ధరణ దశ నుంచి ప్రగతి పథం వైపు పయనిస్తోంది. సూపర్-6, ఇతర సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. అభివృద్ధి కార్యకలాపాలను పునఃప్రారంభించడంపై ప్రధానంగా దృష్టి పెట్టాం. విధానాలు, వ్యవస్థలు, వ్యయ ప్రాధాన్యాలలో కీలక సవరణలు చేశాం. 7 శ్వేతపత్రాల విడుదల ద్వారా పారదర్శకతకు పెద్దపీట వేశాం. సంక్షేమాన్ని అభివృద్ధితో సమతుల్యం చేయడానికి పది సూత్రాలు రూపొందించాం. సంపదను సృష్టించే ప్రగతి చక్రాన్ని నిర్మించడమే దీని లక్ష్యం. స్వర్ణాంధ్ర విజన్ ఒక స్పష్టమైన ఆర్థిక మార్గాన్ని నిర్దేశిరచిందని గవర్నర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. స్త్రీశక్తి పథకం ద్వారా మిగతా2లో..

## అసెంబ్లీలో సబ్జెక్టుపై అవగాహనతో రావాలి

నేతల ఐక్యత కొనసాగుతోందని చెప్పారు. కింది స్థాయిలోనూ ఇదే పరిస్థితి ఉండాలన్నారు. జిల్లా స్థాయిలో 3 పార్టీల నేతలు సమావేశాలు పెట్టుకుంటూ ఐక్యత పెంచుకోవాలని సూచించారు. ఎమ్మెల్యేల పనితీరుపై అసెంబ్లీ సమావేశాల సమయంలో మాట్లాడతా. 40 మందిని వ్యక్తిగతంగా పిలిపించుకుని మాట్లాడతా. ఆవు కథలు చెప్పడం మాని సబ్జెక్ట్ ప్రిపేర్ అయి సభకు రావాలి. ఎవరేం మాట్లాడుతున్నారో నేనూ నోట్ చేసుకుంటా అని అన్నారు. అసెంబ్లీ జరుగుతున్నప్పుడు ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రతి ఒక్కరూ ఉండాలి. నేను కూడా రోజూ ఉదయం 11 గంటల నుంచి సెషన్ అయ్యే వరకూ అసెంబ్లీలో ఉంటా. సభలో మాట్లాడేది 5 కోట్ల మంది ప్రజలకు జవాబుదారీ అని గుర్తుపెట్టుకోవాలని చంద్రబాబు అన్నారు. అక్కడ ఏం మాట్లాడినా వారి కోసమేనని గ్రహించాలి. అనుకున్న విషయాన్ని 3 నుంచి 7 నిమిషాల్లో మాట్లాడాలి. కూటమి ప్రభుత్వంతో ప్రజలకు జరుగుతున్న లబ్ధిని ఎప్పటికప్పుడు చెప్పాలి. రూ.లక్ష కోట్లకు పైగా హైవే పనులు, రూ.90వేల కోట్లకు పైగా రైల్వే పనులు జరుగుతున్నాయి. గతేడాది ఇదే త్రైమాసికంలో విశాఖ స్టీల్ఎ÷-లాంట్ రూ.450 కోట్ల నష్టంలో ఉంది. నష్టాలను అధిగమించి రూ.54 కోట్ల లాభాల్లోకి రావడం శుభపరిణామం. కేంద్ర ప్రాయోజికత కార్యక్రమాలను రాష్ట్రం అందిపుచ్చుకోవాలి. అన్ని మతాలను గౌరవించాలి.. భక్తుల సెంటిమెంట్‌ను దెబ్బతీయకూడదు. జగన్‌కు మతాలపై గౌరవం లేనందునే వైకాపా హయాంలో రామతీర్థం సహా అనేక ఆలయాలపై దాడులు జరిగాయి. తిరుమల శ్రీవారి లడ్డూతో పాటు ఎక్కడ వీలైతే అక్కడ కల్తీకి పాల్పడ్డారు‘ అని చంద్రబాబు అన్నారు.

## మున్సిపోల్స్‌లో రేవంత్ రెడ్డి అధికార దుర్వినియోగం

మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్ని అరాచకాలు చేసినా వీరోచితంగా పోరాడిన గులాబీ సైనికులందరికీ పేరుపేరునా హృదయపూర్వక అభినందనలు. ఆదిలాబాద్ నుంచి ఆలంపూర్ వరకూ పురపాలక సమరంలో మీరు కనబరిచిన పోరాట స్ఫూర్తి బీఆర్ఎస్‌కు కొండంత బలాన్నిచ్చింది. పార్టీలో ఆకాశమంత ఆత్మవిశ్వాసాన్ని నింపింది. రెండేళ్ల పాలనలో ఘోరమైన పరిపాలనా వైఫల్యాలను మూటగట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్.. ఓటమి భయంతోనే ఈ ఎన్నికల్లో ఇంతటి దౌర్జన్య కాండకు దిగారు. కాంగ్రెస్ పార్టీకి పంచాయతీ ఎన్నికల్లో మొదలైన పరాభవం, పట్టణాల్లోనూ తప్పదనే ఆందోళనతోనే అడుగడుగునా రేవంత్ రెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు’ అని కేటీఆర్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అక్రమంగా లూటీ చేసిన వేలకోట్ల ప్రజాధనంతో ప్రజాతీర్పునే మార్చాలన్న ఈ కుట్రలను తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు. పోలీసు శాఖను అడ్డంపెట్టుకుని బీఆర్ఎస్ శ్రేణులపై సాగించిన వేధింపుల పర్వానికి, దాడులకు రేవంత్ రెడ్డి భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. ప్రజలకిచ్చిన హామీలను, మొత్తంగా పరిపాలనను గాలికి వదిలేసి రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టిన పాపం రేవంత్ రెడ్డిని ప్రతినిత్యం వెంటాడుతూనే ఉంటుంది’ అంటూ కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## వైకాపా కుట్రలపై అప్రమత్తంగా ఉండాలి

వాడుకోవాలని వైకాపా చూస్తోందన్నారు. సభలో ఎంతసేపు మాట్లాడామనే దానికంటే.. కంటెంట్ ఎంత మాట్లాడామనేదే ముఖ్యమని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. దావోస్‌లో సీఎం, తాను కలిసే ప్రతి సంస్థపై ముందస్తుగా కసరత్తు చేశామని చెప్పారు. 7 నిమిషాల్లో ప్రతి అంశాన్ని సీఎం వివరించి సమావేశాలను ముగించేవారన్నారు. తక్కువ సమయంలో ఎక్కువమంది పారిశ్రామికవేత్తలను సీఎం కలవగలిగారని చెప్పారు. ఆయన స్ఫూర్తితో సభ్యులు కూడా సభలో ఎక్కువ విషయం చెప్పగలగాలన్నారు. వైసీపీ.. హిందూ మతాన్ని రాజకీయంగా వాడుకోవాలని చూస్తోందని పవన్ కల్యాణ్ ఆరోపించారు. దక్షిణ భారతదేశంలో ప్రతి ఒక్కరూ మతాన్ని గౌరవిస్తారని తెలిపారు. అవైసీపీ నేతలు చేసే విధ్వంస కుట్రలను సమావేశంలో డిప్యూటీ సీఎం లేవనెత్తారు. మన ప్రభుత్వంపై జగన్ అండ్ కో చేసే కుట్రలపై మూడు పార్టీల సభ్యులు పూర్తి అప్రమత్తంగా ఉండాలని పవన్ దిశానిర్దేశం చేశారు. ఏపీ అసెంబ్లీలో సభ్యులు ఎంతసేపు మాట్లాడామనే దానికంటే ఏం మాట్లాడమనేది ముఖ్యమని శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. దావోస్ పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు పలువురు పారిశ్రామికవేత్తలను కలిశారని ప్రస్తావించారు. ఆయన కలిసే ప్రతీ సంస్థ గురించి ముందస్తు సమాచారం సేకరించి ముఖ్యమైన అంశాల గురించి మాట్లాడేవారని గుర్తుచేశారు. దావోస్ పర్యటనలో పలువురు పారిశ్రామిక వేత్తలతో జరిగిన భేటీలో ఆ సంస్థకు మన ప్రభుత్వ పరంగా కావాల్సినవి ఏమిటి? మనకు ఉన్న వనరులేమిటనే విషయంపై సూటిగా చెప్పి.. ప్రతి సమావేశాన్ని నిమిషాల వ్యవధిలో చంద్రబాబు ముగించారని ప్రస్తావించారు. దీంతో తక్కువ సమయంలో ఎక్కువమంది పారిశ్రామిక వేత్తలను కలిసేందుకు వీలైందని చెప్పుకొచ్చారు. అసెంబ్లీలో సభ్యులు కూడా ముఖ్యమంత్రి స్ఫూర్తితో.. తక్కువ సమయంలో కీలక అంశాల గురించి ప్రస్తావించాలని మంత్రి పయ్యావుల కేశవ్ మార్గనిర్దేశర చేశారు.

## ముగిసిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్

తెలిపారు. తుది ఓటింగ్ శాతం రాత్రికి వెల్లడి కానుంది. ఎన్నికల బరిలో ఉన్నవారి అదృష్టం ఈనెల 13న తేలబోతుంది. ఈ నెల 13న ఉదయం 8 గంటలకు 136 కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. 16న కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్, మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక ఉంటుంది.:ఉదయం 7 గంటలకే ప్రారంభమైన ఓటింగ్ పక్రియ, సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. అక్కడక్కడా స్వల్ప ఉద్రిక్తతలు మినహా రాష్ట్రవ్యాప్తంగా ఓటర్లు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే సాయంత్రం 5 గంటల సమయానికి క్యూలైన్లలో వేచి ఉన్న ఓటర్లందరికీ అధికారులు ఓటు వేసే అవకాశం కల్పించారు. రద్దీ ఎక్కువగా ఉన్న చోట టోకెన్లు జారీ చేసి ఓటింగ్ నిర్వహిస్తున్నారు. పోలింగ్ ముగిసిన వెంటనే ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్సులను సీల్ చేస్తారు. పోలీసుల భారీ భద్రత నడుమ వీటిని నిర్దేశించిన స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించారు. మధ్యాహ్నం 3 గంటల సమయానికే దాదాపు 62శాతం పైగా పోలింగ్ నమోదైంది. మున్సిపాలిటీల్లో ఓటింగ్ శాతం కార్పొరేషన్ల కంటే మెరుగ్గా ఉన్నట్లు ప్రాథమిక గణాంకాలు చెబుతున్నాయి. ఈ ఎన్నికలను ప్రధాన పార్టీలన్నీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి.

## ఓటు హక్కు వినియోగించుకున్న పిసిసి చీఫ్

విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేస్తూనే, బీజేపీ మతం పేరుతో ప్రజలను రెచ్చగొట్టాలని చూస్తోందని విమర్శించారు. అభివృద్ధికి పట్టం కట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు వేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## మార్చి 7 వరకు అసెంబ్లీ సమావేశాలు

మార్చి 7వ తేదీ వరకు సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించింది. ప్రతిరోజూ ఉదయం గం.9:00 నుంచి మధ్యాహ్నం గం.1:30 వరకు ఈ సమావేశాలు జరగనున్నాయి. ఈనెల 14న బడ్జెట్ సమావేశం నిర్వహించనుంది. 15, 16న సెలవులు కాబట్టి 17, 18వ తేదీల్లో బడ్జెట్‌పై చర్చ, 18న రాష్ట్ర పద్దుపై ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వివరణ ఉంటుంది. 19వ తేదీ నుంచి 8 పనిదినాలు, డిమాండ్ల గ్రాంట్లపై అసెంబ్లీ బీఏసీ చర్చించనుంది ఈ నెల 28న శనివారం నాడు కూడా అసెంబ్లీ కార్యకలాపాలు యథావిధిగా కొనసాగనున్నాయి. మార్చి 1, 2, 3వ తేదీల్లో అసెంబ్లీకి సెలవు దినాలుగా నిర్ణయించింది. మార్చి 6, 7న బడ్జెట్‌పై మరోసారి చర్చించనున్నారు. ఆ తర్వాత అవసరం మేరకు అసెంబ్లీ సమావేశాలను పొడిగించాలా? వద్దా? అనే విషయమై అసెంబ్లీ బీఏసీ నిర్ణయించనుంది. అసెంబ్లీ సమావేశాల్లో రోజూ జీరో అవర్ నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఏపీ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అధ్యక్షతన నిర్వహించిన బీఏసీ సమావేశంలో ఈ నిర్ణయాలు తీసుకున్నారు. 17 రోజులపాటు అసెంబ్లీ కార్యకలాపాలు నిర్వహించనున్నారు. 15 ఆదివారం కాగా.. మహా శివరాత్రి తర్వాత రోజు 16న సెలవు ప్రకటించారు. ఫిబ్రవరి 24, 25, 26 తేదీల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు క్రీడాపోటీలు నిర్వహించనున్నారు. మార్చి 1, 2, 3 తేదీల్లో అసెంబ్లీకి సెలవు ప్రకటించారు. మార్చి 6న అమరావతిలోనే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రోజూ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సమావేశాలు జరగనున్నాయి. ఉదయం 10 గంటలకు ప్రశ్నోత్తరాలు ముగించాలని.. రోజూ జీరో అవర్ నిర్వహించాలని బీఏసీ భేటీలో నిర్ణయించారు. డిమాండ్ ఫర్ గ్రాంట్స్‌పై 8 రోజుల పాటు చర్చ జరగనుంది. ఆరు ఆర్డినెన్స్‌లకు సభ ఆమోదం తెలపనుంది. సమావేశాల సందర్భంగా పలు కీలక చర్చలు, బిల్లుల ఆమోదం జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రభుత్వ విధానాలు, ఆర్థిక ప్రణాళికలపై ప్రతిపక్షం నుంచి తీవ్ర చర్చలు జరిగే అవకాశముందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. బ్జడెట్ సమావేశాల మధ్యలో ఎమ్మెల్యేల కోసం ప్రత్యేక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశారు. ఫిబ్రవరి 24, 25, 26 తేదీల్లో ఎమ్మెల్యేలకు ఆటల పోటీలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా సభ్యుల మధ్య స్నేహపూర్వక వాతావరణం పెంపొందించడమే లక్ష్యంగా ఉన్నట్లు సమాచారం. ఈసారి అసెంబ్లీ సమావేశాలు రాజకీయంగా, పరిపాలనా పరంగా కీలకంగా మారనున్నాయి.

# మున్సిపోల్స్‌పై పీపుల్స్ పల్స్ సర్వే

ఉన్నాయని తెలిపింది.. ఒక్క మున్సిపల్ కార్పొరేషన్‌ను కూడా గెలుచుకునే అవకాశం ఆ పార్టీకి లేదని పీపుల్స్ పల్స్ అంచనా వేసింది. నిజామాబాద్, కరీంనగర్, మహబూబ్ నగర్ కార్పొరేషన్లలో అధికార పీఠాన్ని నిర్ణయించడంలో ఎంఐఎం కీలక పాత్ర పోషించనుందని సర్వే వెల్లడించింది.116 మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ 36శాతం , బీఆర్ఎస్ 29.7శాతం, బీజేపీ 19.3శాతం ఓట్లను సాధించవచ్చని సర్వే పేర్కొంది. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ 1210-1290 వార్డులను, బీఆర్ఎస్ 860-930 వార్డులను, బీజేపీ 250-270 వార్డులను గెలుచుకునే అవకాశం ఉందని సర్వే చెబుతోంది. మొత్తంగా చూస్తే, అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన మొదటి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ తన పట్టును మరింత పటిష్టం చేసుకోగా, బీఆర్ఎస్, బీజేపీలు తమ ఉనికిని కాపాడుకోవడానికి పోరాడుతున్నాయనే విధంగా సర్వే ఫలితాలు వెలువరించింది రామగుండంలో కాంగ్రెస్ 30-34, బీఆర్ఎస్ 16-20, బీజేపీ 3-6, ఇతరులు 4-7 వార్డులు గెలుపొందే అవకాశం ఉంది. మంచిర్యాలలో కాంగ్రెస్ 39-43, బీఆర్ఎస్ 8-12, బీజేపీ 6-9, ఇతరులు 1-2 వార్డులు గెలుపొందే అవకాశం ఉంది. కొత్తగూడెంలో కాంగ్రెస్ 28-34, బీఆర్ఎస్ 7-9, సీపీఐ 14-16, ఇతరులు 2-4 వార్డులు గెలుపొందే అవకాశం ఉంది. మహబూబ్ నగర్ లో కాంగ్రెస్ 26-30, బీఆర్ఎస్ 18-22, బీజేపీ 6-8, ఎంఐఎం 2-4, ఇతరులు 0-1 వార్డులు గెలుపొందే అవకాశం ఉంది. నల్లగొండలో కాంగ్రెస్ 21-26, బీఆర్ఎస్ 8-12, బీజేపీ 6-10, ఎంఐఎం 2-4, ఇతరులు 1-2 వార్డులు గెలుపొందే అవకాశం. నిజామాబాద్ లో కాంగ్రెస్ 10-16, బీఆర్ఎస్ 2-4, బీజేపీ 26-31, ఎంఐఎం 8-12, ఇతరులు 1-2 వార్డులు గెలుపొందే అవకాశం ఉంది. కరీంనగర్ లో కాంగ్రెస్ 14-16, బీఆర్ఎస్ 10-12, బీజేపీ 24-29, ఎంఐఎం 6-9, ఇతరులు 1-3 వార్డులు గెలుపొందే అవకాశం ఉంది. మొత్తంగా 68-76 మున్సిపాలిటీలను అధికార కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోనుంది. 29-36 మున్సిపాలిటీలను ప్రధాన ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్, 3-5 బీజేపీ, 0-1 ఎంఐఎం గెలుచుకునే అవకాశం ఉందని పీపుల్స్ పల్స్ తన సర్వే ఫలితాల్లో పేర్కొంది. 116 మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీకి 36 శాతం, బీఆర్ఎస్ కు 29.7 శాతం, బీజేపీకి 19.3 శాతం, ఏఐఎంఐకు 2 శాతం ఓట్లు వచ్చే అవకాశాలు ఉన్నాయని పీపుల్స్ పల్స్ సర్వే తెలిపింది. కాంగ్రెస్ పార్టీ 1210-1290, బీఆర్ఎస్ 860-930, బీజేపీ 250-270, ఏఐఎంఐఎం 35-44, సీపీఐ 12-17, సీపీఎం 10-14, ఇతరులు 90-110 వార్డులు గెలుపొందే అవకాశం ఉందని పీపుల్స్ పల్స్ వెల్లడించింది. దాదాపు 70 శాతం మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను కాంగ్రెస్ కైవసం చేసుకునే అవకాశం ఉందని సర్వే పేర్కొంది. ముఖ్యంగా మంచిర్యాల, రామగుండం, నల్లగొండ, మహబూబ్ నగర్, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్లలో కాంగ్రెస్ జెండా ఎగరవేయనుందని సర్వే అంచనా వేసింది.

# స్వర్ణాంధ్ర లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం

మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అందుతోందని గవర్నర్ తెలిపారు. అన్నదాత సుఖీభవ ద్వారా రూ.20 వేల చొప్పున 46.86 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరుతోందన్నారు. దీపం 2.0 పథకం ద్వారా 1.08 కోట్ల మంది పేద కుటుంబాలకు ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని పేర్కొన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 15,941 ఉపాధ్యాయ పోస్టుల భర్తీతో పాటు 5,757 మంది కానిస్టేబుళ్ల రిక్రూట్మెంట్ కూడా ప్రభుత్వం పూర్తి చేసిందని వివరించారు. మత్స్యకార సేవలో పథకం ద్వారా 1.2 లక్షల మందికి రూ.20 వేల చొప్పున ఆర్థిక సాయం అందుతోందని తెలిపారు. లక్ష మందికి పైగా హ్యాండ్లూమ్, పవర్‌లూమ్‌లపై ఆధారపడిన చేనేత కుటుంబాలకు 200, 500 యూనిట్ల చొప్పున ఉచిత విద్యుత్ అందిస్తోందని గవర్నర్ చెప్పారు. విభజన సమస్యలతో పాటు వారసత్వంగా వచ్చిన ఆర్థిక నష్టాలతో ప్రభుత్వం పాలన ప్రారంభించిందని అబ్దుల్ నజీర్ చెప్పుకొచ్చారు. విభజన తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం చేసిన అభివృద్ధిని గత పాలకులు ధ్వంసం చేశారన్నారు. వ్యవస్థలను నిర్వీర్యం చేయడంతో అభివృద్ధి ఆగిపోయిందని.. ఆర్థికపరమైన ఇబ్బందులు పెరిగాయని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగేలా గత పాలకులు పాలించారని.. 22ఏ అధికరణను దుర్వినియోగం చేశారన్నారు. మౌలిక వసతులైన విద్యుత్, సాగునీరు, రహదారులు లాంటి రంగాల్లో అభివృద్ధి కుంటుపడిందని గవర్నర్ తెలిపారు. 2024లో రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేసే బాధ్యతను ప్రజలు కూటమికి అప్పజెప్పారని.. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నాయకత్వంలో ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో ప్రభుత్వ పాలన అద్భుతంగా సాగుతోందని వెల్లడించారు. 19 నెలల కాలంలోనే రాష్ట్రాన్ని పునర్నిర్మించి గాడిలో పెట్టిందన్నారు. రాష్ట్రంలో సూపర్ సిక్స్ సహా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు రీస్టార్ట్ అయ్యాయని తెలిపారు. తొలి 9 నెలల కాలంలో దిద్దుబాటు చర్యలు, పాలసీలు, వ్యవస్థల పునరుద్ధరణ వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పారు. ఏడు శ్వేతపత్రాలను విడుదల చేసి పారదర్శకమైన పాలనను కూటమి ప్రభుత్వం చేపడుతోందని వివరించారు. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంతో పాలన సాగిస్తోందన్నారు. పది సూత్రాలను నిర్దేశిరచుకుని.. ప్రజలకు సుపరిపాలన అందించేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అభివృద్ధిని, సంక్షేమాన్ని సమతూకంగా చేసుకుని ప్రభుత్వ పాలన సాగుతోందని అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. జీరో పావర్టీ లక్ష్యంగా ప్రభుత్వం పాలన సాగిస్తోందని గవర్నర్ వెల్లడించారు. ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్మెంట్ సిస్టమ్ ద్వారా ప్రతీ కుటుంబానికి అవసరమైన ప్రయోజనాలను అందిస్తున్నామన్నారు. త్వరలో ఫ్యామిలీ కార్డును అందించేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని తెలిపారు. పీ4 ద్వారా పేద, ధనిక వర్గాల మధ్య తారతమ్యాలను తగ్గించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఎవరూ ఆకలితో ఉండకూడదనే సూత్రంతో 113 నియోజకవర్గాల్లో 205 అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసిందని చెప్పారు. త్వరలో మిగిలిన నియోజకవర్గాల్లోనూ గ్రామీణ అన్నా క్యాంటీన్లను ప్రభుత్వం ఏర్పాటు చేయనుందని గవర్నర్ నజీర్ వెల్లడించారు. అందరికీ ఇల్లు.. అనే లక్ష్యంతో గృహ నిర్మాణ పథకాన్ని ప్రభుత్వం చేపడుతోందన్నారు గవర్నర్. ఎస్సీ వర్గీకరణ ద్వారా అన్ని వర్గాలకూ న్యాయం జరిగేలా చేసిందన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యం కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పుకొచ్చారు. బీసీల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం.. వారికి మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రయత్నిస్తోందన్నారు. ఎంఎస్ఎంఈల ద్వారా బీసీ వర్గాలను బలోపేతం చేసేందుకు కార్యాచరణ చేపట్టిందన్నారు. మైనారిటీలకు భద్రత, వారికి అభివృద్ధిలో భాగస్వామ్యం, విద్య, ఆర్థిక సహకారంతో మేలు చేకూరుస్తోందని తెలిపారు. వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని గవర్నర్ స్పష్టం చేశారు.రాష్ట్రం ఐటీ, క్వాంటమ్ కంప్యూటింగ్ లాంటి రంగాల్లో దూసుకెళ్తోందని గవర్నర్ పేర్కొన్నారు. ప్రముఖ పరిశ్రమల భాగస్వామ్యంతో రాష్ట్రానికి అంతర్జాతీయ గుర్తింపు వస్తోందన్నారు. అంతర్జాతీయ సంస్థలు.. ఏపీని పెట్టుబడులు, నాలెడ్జ్ ఎకానమీకి గమ్యస్థానంగా ఎంచుకున్నాయని తెలిపారు. టెక్నాలజీని అందిపుచ్చుకోవటం ద్వారా యువతకు భవిష్యత్తులో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంచేలా ప్రణాళికతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తోందని గవర్నర్ వివరించారు. ప్రజలకు వైద్య ఖర్చులు తగ్గించేలా.. సంజీవని కార్యక్రమం ద్వారా ప్రజల ఆరోగ్య భద్రతను బలోపేతం చేస్తోందన్నారు. యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా రాష్ట్రంలో ప్రజలందరికీ ఉచిత ఆరోగ్య బీమా కల్పించేందుకు కృషి చేస్తోందని గవర్నర్ తెలిపారు. రాష్ట్రంలోని ప్రతీ వ్యక్తికి రూ.2.5 లక్షల వరకూ సమగ్ర ఆరోగ్య బీమా కల్పించేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని అందుబాటులోకి తెస్తోందన్నారు. 1.43 కోట్ల పేద కుటుంబాలకు రూ.25 లక్షల వరకు నగదురహిత వైద్యం అందుబాటులోకి తీసుకువస్తోందని అన్నారు. క్యాన్సర్ సహా ఇతర ఖరీదైన చికిత్సలకు ఎలాంటి పరిమితి లేకుండా ప్రభుత్వం ఈ బృహత్ పథకాన్ని చేపడుతోందని చెప్పారు గవర్నర్. వృద్ధుల సంఖ్య పెరగడం వివిధ దేశాలకు సవాల్‌గా మారిందని.. దీనిపై సరైన విధానాన్ని రూపొందించాలని సభను కోరుతున్నట్లు గవర్నర్ తెలిపారు.

అక్రమ మద్యం తయారీ నుంచి విముక్తి కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని.. గంజాయి నిర్మూలనలో పురోగతి సాధించిందన్నారు. యువతకు నైపుణ్య శిక్షణ అందించి మెరుగైన ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పనకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని స్పష్టం చేశారు. 'వీబీ జీ రామ్ జీ' పథకం ద్వారా ఉపాధి రోజులను 100 నుంచి 125 రోజులకు పెంచారన్నారు. అభివృద్ధి వ్యూహంలో మహిళలే కేంద్ర బిందువులని.. ఆర్థిక భాగస్వాములు, స్వయం పేరుతో డ్వాక్రా మహిళలు రూపొందించిన ఉత్పత్తులకు బ్రాండింగ్ చేస్తోందన్నారు. ఏడాదికి లక్ష మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా ప్రభుత్వం తీర్చిదిద్దుతోందని.. వచ్చే ఏడాది 5 లక్షల మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా మార్చాలనే లక్ష్యాన్ని నిర్దేశిరచుకుందని తెలిపారు. అంగన్ వాడీలను బలోపేతం చేసి.. గర్భిణులు, పిల్లలకు పౌష్టికాహారాన్ని అందిస్తోందన్నారు. మిషన్ వాత్సల్య, మిషన్ శక్తి ద్వారా మహిళలకు న్యాయ సహకారం కూడా అందిస్తోందని గవర్నర్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు.

# అమెరికాకు తలొగ్గిన భారత ప్రభుత్వం

అనుగుణంగా బడ్జెట్ ఏమాత్రం ప్రతిబింబించలేదన్నారు. ప్రపంచమంతా ఏఐ యుగంలోకి వెళ్తోందని చెబుతున్నారు. దీనివల్ల భారతీయ ఐటీ కంపెనీలు నష్టపోయే ప్రమాదం ఉంది. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ల ఉద్యోగాలకు ప్రమాదం ఉంది. మన దేశానికి ప్రతిభావంతులైన యువతరం పెద్ద ఆస్తి. ఏఐకి ఇంధనమే డేటా.. డేటా లేకుండా ఏఐ ఏమీ చేయలేదు. అమెరికా సూపర్ పవర్‌గా కొనసాగాలంటే భారత్ డేటానే కీలకం. గతంలో అధిక జనాభాను సమస్యగా భావించేవారు.. కానీ జనాభా మనకు అతిపెద్ద ఆస్తి. కానీ మన డేటాను రక్షించుకునేందుకు ఇండియా చర్యలు తీసుకోలేదు. అమెరికా కంపెనీల కోసం ట్యాక్స్ హాలిడే ప్రకటించిందని రాహుల్ గాంధీ అన్నారు.మన దేశం ఏ దేశాల నుంచి చమురు కొనుగోలు చేయాలో అమెరికా చెబుతోంది. వాళ్లు చెప్పినట్లు చేయకపోతే 50 శాతం టారిఫ్‌లు వేస్తామని బెదిరిస్తున్నారు. అమెరికా డిమాండ్లకు తలొగ్గి కీలక వ్యవసాయ ఉత్పత్తులకు భారత్ ద్వారాలు తెరిచింది. గతంలో భారత ఉత్పత్తులపై ఒకప్పుడు కేవలం 3 శాతం పన్ను ఉండేది. ఇప్పుడు అది 18 శాతానికి చేరింది. అమెరికా దిగుమతులను 46 బిలియన్ డాలర్ల నుంచి 100 బిలియన్ డాలర్లకు పెంచేశారు. భారత్‌కు ఈ ఒప్పందం ఎలాంటి భరోసా ఇవ్వడం లేదు. డాలర్‌ను రక్షించుకునేందుకు ఈ ఒప్పందం దోహదపడుతోందని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న ఎప్‌స్టీన్ ఫైల్లో ప్రముఖ పారిశ్రామికవేత్త అనీల్ అంబానీ పేరు వచ్చినా.. ఎందుకు జైలులో పెట్టలేదని లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వ్యాపారవేత్త అనీల్ అంబానీ ఎందుకు జైలులో లేదని నేను అడగాలనుకుంటున్నాను? దీనికి కారణం ఆయన పేరు ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ఉంది. అతన్ని (అనీల్ అంబానీ) ఎప్‌స్టీన్‌కు పరిచయం చేసిన హర్‌దీప్ పూరిని కూడా నేను ఒకటి అడగాలనుకుంటున్నాను. అతన్ని ఎవరు పరిచయం చేశారో నాకు తెలుసు. హర్దీప్ పూరికి అతన్ని ఎవరు పరిచేశారో తెలుసు’ అని అన్నారు.

పరోక్షంగా రాహుల్ మోదీనుద్దేశించి వ్యాఖ్యానించారు. బ్జడెట్‌పై ప్రసంగం సందర్భంగా రాహుల్ గాంధీ ఎప్‌స్టీన్ ÷ల్స్ గురించి ప్రస్తావన తీసుకురాగా.. స్పీకర్ స్థానంలో ఉన్న జగదాంబికా పాల్ అభ్యంతరం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా అదానీ, అనిల్ అంబానీ, హర్దీప్‌సింగ్ పూరీ పేర్లను ప్రస్తావించడంపై రవిశంకర్ ప్రసాద్ పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తారు. దీంతో రాహుల్ గాంధీ వ్యాఖ్యలను రికార్డులను తొలగించాలని స్పీకర్ ఆదేశించారు. బ్జడెట్ గురించి మాత్రమే మాట్లాడాలని స్పీకర్ సూచించారు. పలుమార్లు రాహుల్ గాంధీ మాట్లాడేందుకు ప్రయత్నించగా.. అధికారపక్ష సభ్యుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. అమెరికాకు తలొగ్గి డేటాను, వ్యవసాయాన్ని, ఇంధన రంగాన్ని అమ్మకానికి పెట్టారంటూ రాహుల్ గాంధీ వ్యాఖ్యానించి తన ప్రసంగాన్ని ముగించారు.

# మూడు కార్పొరేషన్లుగా హైదరాబాద్



మున్సిపల్ కార్పొరేషన్(ఎంఎంసీ)గా విభజించింది. ఈ క్రమంలోనే మూడు కార్పొరేషన్లకు కమిషనర్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఆర్వీ కర్ణన్ కొనసాగుతుండగా.. సైబరాబాద్‌కు శ్రీజన, మల్కాజ్‌గిరి వినయ్ కృష్ణారెడ్డిలను రాష్ట్ర సర్కార్ నియమించింది. కాగా.. ఓఆర్ఆర్ పరిధిలో నీటి సరఫరా, సివరేజ్ నిర్వహణను జీహెచ్ఎంసీ నుంచి జలమండలికి బదిలీ చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. నీటి సరఫరా, మురుగు వ్యవస్థలతో పాటు సంబంధిత మౌలిక వసతుల అభివృద్ధిని కూడా జలమండలి చేపట్టనుంది. నీటి సరఫరా, మురుగు వ్యవస్థలతో పాటు సంబంధిత మౌలిక వసతుల అభివృద్ధి కూడా చేపట్టనుంది. మల్కాజ్‌గిరి జలమండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఎస్.పంకజ, హైదరాబాద్ ఈడీగా సామ్రాట్ అశోక్, సైబరాబాద్ ఈడీగా ఎం.సంతోష్, లోక్‌భవన్ జాయింట్ సెక్రటరీగా కె.శశి కిరణాచారిలను రాష్ట్ర సర్కార్ నియమించింది. అలాగే.. కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్ జోన్‌లతో కలిపి సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌గా ఏర్పాటు చేసింది. ఎల్‌బీ నగర్, ఉప్పల్, మల్కాజిగిరి జోన్ ప్రాంతాలతో మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయగా.. సికింద్రాబాద్, ఖైరతాబాద్, గోల్కొండ, చార్మినార్, రాజేంద్రనగర్, శంషాబాద్ జోన్‌లతో జీహెచ్ఎంసీని విభజించింది. ప్రస్తుతం 1450 చదరపు కిలోమీటర్ల మేర మంచినీటి సరఫరాతో పాటు 650 చ.కి.మీ.ల మేర సివరేజ్ నిర్వహణ చేస్తున్న జలమండలి.. ఇక నుంచి 2,053 చ.కి.మీ. మేర మంచినీటి సరఫరాతో పాటూ సివరేజ్ నిర్వహణ చూడనుంది. కొత్తగా అవసరమైన ప్రాంతాల్లో సీవరేజ్ ట్రీట్మెంట్ ఎ÷-లాంట్లు నిర్మించేందుకు జలమండలి చర్యలు తీసుకోనుంది. జీహెచ్ఎంసీని మొత్తం 6 జోన్లు, 30 సర్కిళ్లు, 150 వార్డులుగా ప్రభుత్వం విభజించింది. శంషాబాద్, రాజేంద్రనగర్, చార్మినార్, గోల్కొండ, ఖైరతాబాద్, సికింద్రాబాద్‌లను జోన్లుగా నిర్ణయించింది. ఆయా జోన్ల పరిధిలో సర్కిళ్ల వివరాలు ఇలా ఉన్నాయి. శంషాబాద్ జోన్: ఆదిభట్ల, బడంగ్‌పేట్, జల్‌పల్లి, శంషాబాద్. చార్మినార్ జోన్: సంతోష్ నగర్, యాకత్‌పురా, మలక్‌పేట, చార్మినార్, మూసారాంబాగ్. ఖైరతాబాద్ జోన్: ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, బోరబండ, యూసుఫ్‌గూడ, అమీర్‌పేట. రాజేంద్రనగర్ జోన్: రాజేంద్రనగర్, అత్తాపూర్, బహదూర్‌పుర, ఫలక్‌నుమా, చాంద్రాయణగుట్ట, జంగమ్మెట్, గోల్కొండ జోన్: గోషామహల్, కార్వాన్, గోల్కొండ, మెహిదీపట్నం, మాసాబ్ ట్యాంక్. సికింద్రాబాద్ జోన్: కవాడిగూడ, ముషీరాబాద్, అంబర్‌పేట్, తార్నాక, మెట్టుగూడ

## ఓటేసిన పలువురు ప్రముఖులు

గంటల నుంచే పోలింగ్ ప్రారంభమైంది. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగిం చుకుంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, కొడంగల్ లో ఓటు వేశారు. వికారాబాద్ జిల్లాలోని కొడంగల్ జడ్పీ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ కు వెల్లి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఆయన హైదరాబాద్‌కు తిరిగి బయల్దేరారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మధిరలో ఓటేశారు. నిజామాబాద్ పట్టణంలో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఓటు హక్కు వినియోగించుకున్నారు. కరీంనగర్ పట్టణంలో ఓటేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్.. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనే ఆయుధాన్ని కుటుంబ సభ్యులతో కలిసి వినియోగించుకోవాలని బండి సంజయ్ కోరారు. మంచిర్యాలలోని హైటెక్‌సిటీలో 227వ నంబర్ పోలింగ్ బూత్‌లో మంత్రి వివేక్ వెంకటస్వామి ఓటు వేశారు. కామారెడ్డి పట్టణంలోని 151 పోలింగ్ బూత్ లో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ ఆలీ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపి ధర్మిపురి అర్వింద్ తదితరులు కూడా తమ ఓటు హక్కను వినియోగించుకున్నరు. రాష్ట్రంలోని ఏడు కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు జరుగుతున్న ఈ పోలింగ్ సాయంత్రం 5 గంటలకు ముగిసింది.

# సంపాదకీయం

# స్పీకర్ సమవర్తిగా ఉండాల్సిందే !

ఎ
స్పీకర్ సమర్థతపైనే చట్టసభల్లో సమస్యలపై చర్చ సాగుతుంది. స్పీకర్ నిజాయితీగా, నిష్పక్షపాతంగా ఉంటే చట్టసభల్లో అర్థవంతమైన చర్చకు అవకాశం ఉంటుంది. అసెంబ్లీ అయినా పార్లమెంట్ అయినా ఇదే వర్తిస్తుంది. గతంలో కాంగ్రెస్ హయాలో అయినా, ఎన్‌డిఎ హయాంలో అయినా చర్చలు ఫలవంతంగా సాగేవి. ప్రతిపక్షాలు ఎక్కడ ఏ సమస్యలు లేవనెత్తుతాయా అని ప్రభుత్వాలు ఒళ్లు దగ్గర పెట్టుకుని పనిచేసేవి. నీలం సంజీవరెడ్డి, బలరా÷– జాకఢ్, శివరాజ్ పాటిల్, పిఎ సంగ్మా ఇలా ఎందరో స్పీకర్లు సభాధ్యక్షస్థానానికి వన్నె తెచ్చారు. సమస్యలపై చర్చలకు అవకాశం ఇచ్చారు. ఇక్కడ చర్చలంటే విపక్షం నుంచే అన్నది వేరుగా చెప్పాల్సిన అవసరం లేదు. అయితే గత 12 ఏళ్లుగా అంటే..మోడీ అధికారం చేపట్టిన తరవాత చట్టసభల్లో అర్థవంతమైన చర్చలకు ఆస్కారం లేకుండా పోయింది. అర్థవంతం కాదు కదా అసలు చర్చలకే ఆస్కారం కనిపించడం లేదు. విపక్షం నుంచి ఎవరైనా లేస్తే..స్పీకర్ మైక్ కట్ చేయడం అలవాటు చేసుకున్నారు. అలాంటప్పుడు ప్రజలు ఏమనుకుంటున్నారో ఎలా తెలుస్తుంది. నిజానికి ప్రభుత్వమే చర్చలను ఆహ్వానించాలి. తమ పాలనా విధానాలపై ప్రజల్లో ఎలాంటి ప్రభావం ఉందో అన్నది తెలుసు కోవాలి. అయితే మోడీ ప్రభుత్వం సమస్యలపై చర్చలను కోరుకోవడం లేదు. చర్చ జరిగితే సమాధానం ఇవ్వడం, ఇరుకున పడడం ప్రభుత్వానికి ఇష్టం లేదన్నది సుస్పష్టం. ఇకపోతే ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ ఏదేని సమస్యపై లేచి నిలబడితే మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదు. కనీసం విపక్షనేతకు గౌరవం ఇవ్వాలన్న ఆలోచన కూడా లేకుండా లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా వ్యవహరిస్తున్నారు. సమావేశాలను ప్రత్యక్షం గా వీక్షించే వారికి ఇది స్పష్టంగా కనిపిస్తుంది. ఒకవేళ రాహుల్ విపక్ష నేతగా సరిగా మాట్లాడకపోతే దానికి సమాధానం ఇవ్వడానికి ప్రభుత్వానికి అవకాశం ఉంటుంది. కానీ అసలు మైక్ ఇచ్చీ ఇవ్వనట్లుగా స్పీకర్ వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టాల్సి వచ్చింది. ఇది కూడా మంచిదే. ఎలాగూ బలం ఉంది. స్పీకర పదవికి వచ్చిన ధోకా లేదు. కనీసంఈ సందర్భంగా అయినా పార్లమెంట్‌లో చర్చ సాగితే మంచిదే. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై విపక్ష ఎంపీలు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు మంగళవారంనాడు నోటీసులు ఇచ్చారు. నోటీసును లోక్‌సభ సెక్రటరీకి అందజేశారు. ఇండియా కూటమికి చెందిన 118 మంది ఎంపీలు అవిశ్వాస తీర్మానం నోటీసుపై సంతకాలు చేశారు. సభలో మాట్లాడేందుకు విపక్ష నేతలకు స్పీకర్ అవకాశం ఇవ్వడం లేదంటూ ఈ నోటీసు ఇచ్చారు. కాంగ్రెస్, సమాజ్‌వాదీ, డీఎంకే పార్టీలు దీనికి మద్దతు పలుకగా, తృణమూల్ కాంగ్రెస్ ఇంతవరకూ సంతకం చేయలేదు. ఈ పక్రియను సమీక్షించనున్నట్టు టీఎంసీ నేత అభిషేక్ బెనర్జీ తెలిపారు. అవిశ్వాస తీర్మానంపై రాహుల్ గాంధీ సంతకం చేయలేదని కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయి. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో స్పీకర్ తొలగింపు పిటిషన్‌పై ప్రతిపక్ష నేత సంతకం చేయడం సరైంది కాదని, రాహుల్ గాంధీ సంతకం చేయకపోవడానికి అదే కారణమని పేర్కొన్నాయి. కాగా, అవిశ్వాస తీర్మానం పరంగా లోక్‌సభలో బలాబలాలను చూసినప్పుడు లోక్‌సభలో అధికార పార్టీకి స్పష్టమైన మెజారిటీ ఉంది. 293 మందితో మెజారిటీ సభ్యుల బలం వారికి ఉండగా, విపక్షాలకు 214 మంది సభ్యుల బలం ఉంది. బలాల సంఖ్య ఎలా ఉన్నా విషయం మాత్రం ప్రజలకు కూడా తెలుస్తుంది. పార్లమెంట్ సమావేశాలు ఎన్ని రోజులు జరిగినా మొక్కుబడిగా మమ అనిపిస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై చర్చ సాగడం లేదు. దేశంలో అవినీతి, అక్రమాలు, నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి అనేక సమస్యలు ఉన్నాయి. రాష్ట్రపతి ప్రసంగం, బడ్జెట్ సమావేశాల్లో ఈ అంశాలను చర్చకు అవకాశం ఉంటుంది. కానీ విపక్షాలకు అలాంటి అవకాశం రావడం లేదు. కేవలం ప్రధాని పడికట్టు పదాలతో ఇచ్చే ఉపన్యాసమే ప్రధాన వార్తగా చలామణి అవుతుంది. వికసిత భారత్, ఆత్మనిర్భర భారత్ వంటి పడికట్టు పదాలు తప్ప దేశం పురోగతికి సంబంధించి న అంశాలపై చర్చలకు ఆస్కారం కలగడం లేదు. మాజీ ఆర్మీచీఫ్ నరవాణె అముద్రిత పుస్తకంలోంచి కొన్ని పదాలను ఉటంకిస్తూ రాహుల్ మాట్లాడాలనుకున్న అవకాశం దక్కలేదు. ఒకవేళ అముద్రిత పుస్తకం ప్రస్తావన వద్దని చెప్పడం వేరు. కానీ అసలు మాట్లాడనీయక పోవడం సరికాదు. వాజ్‌పేయ్, పివి నరసింహారావు, రాజీవ్ గాంధీ, మన్మోహన్ సింగ్ ప్రధానులుగా ఉన్న సమయాల్లోనూ పార్లమెంటులో అర్థవంతమైన చర్చలు సాగేవి. కానీ ప్రస్తుతం చర్చలకు ఆస్కారం లేకపోవడంతో విపక్ష ఎంపిలు పోడియం వద్ద ఆందోళన చేయడం, సభనుంచి బయటకు రావడం రివాజుగా మారింది. ఇకపోతే లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఈ విషయంలో ఎందుకనో విపక్షం వైపు చూడడం మానేశారు. విపక్ష సభ్యుల ప్రస్తావనలకు స్పందించడం లేదు. ఇది ఆయన ఆత్మ పరిశీలన చేసుకోవాలి. అంతేకాదు...తన వైఖరిని మార్చుకుని ప్రజలకోసం పార్లమెంట్ అన్నది గుర్తించాలి. ఇకపోతే అవిశ్వాస తీర్మానంపై చర్చ పూర్తయ్యేంత వరకూ సభకు దూరంగా ఉండాలని ఓంబిర్లా నిర్ణయం తీసుకున్నారు. స్పీకర్‌ను తొలగించాలంటూ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు లోక్‌సభ సెక్రటరీకి కాంగ్రెస్ నోటీసు ఇచ్చిన నేపథ్యంలో ఓం బిర్లా ఈ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో రాహుల్ గాంధీకి స్పీకర్ అవకాశం ఇవ్వలేదని, నిలదీసిన 8 మంది ఎంపీలపై సస్పెన్స్ వేటువేశారని విపక్షాలు తప్పుపడు తున్నాయి. విపక్షానికి చెందిన మహిళా ఎంపీలు దాడికి ప్రయత్నిస్తారనే సమాచారంతో ప్రధాని ప్రసంగం లేదని సభాపతి స్థానం నుంచి ఓం బిర్లా ప్రకటించడం, మహిళా ఎంపీలపై తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసిన బీజేపీ ఎంపీపై స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడాన్ని విపక్షాలు విమర్శిస్తున్నాయి.

# నిజాం లొంగుబాటులో కె.ఎం. మున్షీ అసమాన ప్రతిభ



నిజాం కబంధ హస్తాల నుండి హైదరబాదు సంస్థానం విముక్తి పొందడానికి ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయి పటేల్ ఉక్కు సంకల్పం గురించి తెలియని తెలంగాణ వారుండరు. తెలంగాణ విమోచన లేదా విలీన ప్రక్రియ వెనక మరో మేధావి, కార్యసాధకుని అకుంఠిత కృషిగురించి చాలా మందికి తెలియదు. ఆయనే కె.ఎం.మున్షీ. బ్రిటీష్ పాలకులు స్వాతంత్ర్యం ఇచ్చిన సమయంలో.. మూడు సంస్థానాలు ఇండియాలో కలవలేదు. అవి కాశ్మీర్, జునాఘడ్, హైదరాబాద్ (నైజాం). ఆ పరిస్థితుల్లో ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్... ప్రత్యేక శ్రద్ధపెట్టి... జునాఘడ్ సంస్థానాన్ని భారత్‌లో కలిసేలా చేశారు. నైజాం నవాబ్ మాత్రం విలీనానికి ఒప్పుకోలేదు. అప్పట్లో రాజాకార్ల పేరుతో ప్రత్యేక సైన్యాన్ని తయారుచేసిన ఖాసిం రజ్వీ... మారణకాండకు తెగబడ్డారు. ఈ క్రమంలోనే "ఆపరేషన్ పోలో," పేరుతో నాటి భారత హోం మంత్రి, ఉక్కు మనిషి సర్దార్ పటేల్ నేతృత్వంలో " పోలీసు చర్య" చేపట్టడం జరిగింది. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, కె. ఎం. మున్షీకి హైదరాబాద్ రాచరిక రాష్ట్రంలో ట్రేడ్ ఏజెంట్ (ఏజెంట్–జనరల్) పదవి ఇవ్వ బడింది. మున్షీ జనవరి 5, 1948న హైదరాబాద్‌కు రావడంతో హైదరాబాద్ స్టేట్ రిసెప్షన్ మరియు బోలారమ్‌లోని ఇండియన్ ఆర్మీ యూనిట్ల గౌరవ గార్డుతో ఘనంగా జరిగింది. ఈ సమయంలో నిజాం తన రాష్ట్రాన్ని ఇండియన్ యూనియన్ నుండి స్వతంత్రంగా ఉంచడానికి ప్రయత్ని స్తున్నాడు, సహాయం కోసం కొత్తగా సృష్టించబడిన పాకిస్తాన్ కు రహస్య సంకేతాలను కూడా పంపాడు. ఇటువంటి కుట్రలు భారత యూని యన్‌కు ఎదురయ్యే అనివార్యమైన ప్రమాదాన్ని తెలుసుకున్న డాక్టర్ మున్షీ, నిజాం చేస్తున్న చర్యల గురించి సర్దార్ పటేల్‌కు తెలియ జేసేవారు.భారత గూఢచార దళంఅంత పటిష్టంగాలేక. నిజాం సైనిక దళాలను గురించి సరైన అంచనా వేయలేక పోయారు. ఈ పనిని ఏజెంట్ "జనరల్ కే.ఎం. మున్షీ" సుగమం చేశారు. వారు, హైదరా బాద్ సైన్యంలోని ఒక అధికారిని లోబరచుకొన్నారు. అతని ద్వారా హైదరాబాద్ సైన్యపు వివరాలను స్పష్టంగానూ ? ఖచ్చితంగానూ తెలిశాయి. ఈ సమాచారం భారత సైన్యానికి ఎంతో ఉపకరించింది. అంతే కాదు "జే.ఎన్. చౌదరి"కి హైదరాబాద్ సునాయాసంగా జయిం చగలం అన్న సంపూర్ణ విశ్వాసం ఏర్పడింది. కె.ఎం. మున్షీ స్వాతంత్ర్య సమరయోధుడు, రాజకీయవేత్త మరియు భారతీయ విద్యాభవన్ స్థాపకుడు ప్రజాదరణ పొందిన నవలా రచయిత.కన్నయలాల్ మాణిక్ లాల్ మున్షీ (డిసెంబరు 30, 1887 – ఫిబ్రవరి 8, 1971) డిసెంబ రు 30, 1887న ఇప్పటి గుజరాత్ రాష్ట్రంలోని బారుచ్‌లో జన్మించారు. బారుచ్, వడోదరలలో అభ్యసించి జాతీయో ద్యమంలో ప్రవేశించారు. 1937లో బొంబాయి రాష్ట్ర మంత్రిగా పదవి నిర్వహించారు. అంబేద్కర్ అధ్యక్షతన భారత రాజ్యాంగాన్ని రూపొందించిన కమిటీలో సభ్యుని గా మున్షీ డా. అంబేద్కర్‌తో కలిసి 'ప్రాథమిక హక్కుల' సూత్రాన్ని వ్యక్తీకరించిన ముసాయిదాను సంయుక్తంగా రాయడం ద్వారా తన ముద్రను వేశారు. సంస్థానాల విలీనీకరణ సమయంలో మొండికేసిన హైదరాబాదు నిజాంపై చర్యలు తీసుకోవడానికి భారతప్రభుత్వ దూతగా వచ్చిన మున్షీ సమస్యను చక్కగా పరిష్కరించి ప్రసిద్ధి చెందారు. భారత రాజ్యాంగ రచనలో కూడా భాగస్వాము లైనారు. ఆ తర్వాత జవహార్‌లాల్ నెహ్రూ మంత్రివర్గం లో ఆహార,వ్యవసాయ శాఖ మంత్రిగా, ఉత్తరప్రదేశ్ గవర్నరుగా పని చేశారు. చివరి దశలో కాంగ్రెస్ పార్టీ నుంచి బయటకు వచ్చి రాజగోపాల చారితో కల్సి స్వతంత్రపార్టీని స్థాపించారు. సాహితీవేత్తగా రాణిస్తూ భారతీయ విద్యాభవన్‌ను ప్రారంభించారు. 1948 ఫిబ్రవరిలో నిజాం ప్రభుత్వాన్ని హస్తగతం చేసు కోవడానికి ప్రణాళికకు "పోలో" అని నామకరణం చేశారు. హైదరాబాద్ "పోలో" అనే ఒక క్రీడకు ప్రసిద్ధి. అందువల్ల దానికి "పోలో" ఆటలా సైనిక చర్య జరుపుతామని ఆ పేరు పెట్టారు. 1948 జూలై నెల చివరికంతా "ఆపరేషన్ పోలో" ఏర్పాట్లు? ప్రణాళిక సర్వమూ సిద్ధమ య్యాయి. 22వేల సైన్యానికి 22 రోజులకు సరిపడా ఆహార పదార్థాలు సిద్ధమయ్యాయి. మేజర్ "జనరల్ జయంత్ నాథ్ చౌదరి" ఈ సైనిక చర్య నిర్వహణ కోసం ప్రత్యేకంగా నియమితులయ్యారు. పోలీసు చర్య ఐదు రోజుల్లో ముగిసింది. భారత సైన్యం 10 మంది సైనికులను కోల్పోయింది.1373 మంది రజాకార్లు హతమయ్యారు. మరో 1911 మంది బందీలుగా పట్టుబడ్డారు. హైదరాబాదు సైన్యంలో 807 మంది చనిపోగా, 1647 మంది పట్టు బడ్డారు. తాను ఓటమి అంచుల్లో ఉన్నట్లు గమనించి నిజాం నవాబు దిక్కుతోచని స్థితిలో లేక్‌వ్యూ అతిథి గృహంలో బంధించిన భారత ఏజెంట్ మున్షీని కలిసి లొంగిపోతున్నట్లు ప్రకటించాడు. దీనితో ఆపరేషన్ పోలో విజయవంతమైంది. సెప్టెంబర్ 13న జె.ఎన్.చౌదరి నాయకత్వాన ప్రారంభమైన దాడి సెప్టెంబర్ 17న నిజాం నవాబు లొంగిపోవడంతో పూర్తయింది. ఖాసిం రజ్వీ అరెస్టయ్యారు. సెప్టెంబర్ 23న భద్రతా సమితిలో తన ఫిర్యాదును నిజాము ఉపసంహరించు కున్నాడు. హైదరాబాదు భారతదేశంలో విలీనం అయినట్లుగా ప్రకటించాడు. వెర్ని వసూలత్, స్నేహసంభ్రమ, భగ్న పాదుక, తపస్విని ఈ నవలలను మన దేశ భాషలకే కాక ఇతర దేశ భాషల్లోకి అనువదిం చారు. కాంగ్రెస్ పార్టీలో సర్దార్ వల్లభాయ్ పటేల్ , మహాత్మగాంధీ, జవహర్ లాల్ నెహ్రూ లాంటి ప్రముఖుల అభిమానాన్ని చూరగొన్నారు. 1971ఫిబ్రవరి 8న మరణించారు

## వెన్నుపోటుదారులపై మంత్రి శ్రీధర్ బాబుకు ఫిర్యాదు



కమాన్ పూర్ ఫిబ్రవరి 11: ఇటీవలే సర్పంచ్ ఎన్నికల్లో తమను వెన్నుపోటు పొడిచారని గుండారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పిడుగు శంకర్, మరియు మాజీ సర్పంచ్ రాష్ట్ర ఐటీ పరిశ్రమ ల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ పార్టీ అని చెప్పుకుంటూనే మరొక పార్టీకిమద్దతుపలికి పరోక్షంగా తమ ఓటమికి నాయకులయ్యారని శంకర్ మంత్రి ముందు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగేఈ వెన్నుపోటు దారులతోనేతాను ఓడిపోయానని అటు వంటి వారిని కాంగ్రెస్ పార్టీలో ఉంచకూడదని మంత్రి దృష్టికి తీసుకువె ళ్లారు. మీరు గ్రామాల్లోకి వచ్చినప్పుడు ముందు వరుసలో ఉంటారు ఎన్నికల సమయంలో వెన్నుపోటు పొడవడం ఖాయంగా మారిందని శ్రీధర్ బాబుకు తెలపడంతో వారిపై తాను చర్య తీసుకుంటానని దీనిపై విచారణ జరుపుతానని మంత్రి శంకర్ కు తెలియజేశారు.

## కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే గంగుల



కరీంనగర్ ఫిబ్రవరి 11 మాజీ మంత్రి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ 52వ డివిజన్‌లోని ట్రినిటీ బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ లో వారు తన కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల మాట్లాడుతూ ప్రజాస్వా మ్యంలో ఓటు హక్కు ప్రతి పౌరుడి పవిత్రమైన బాధ్యత అని అన్నారు. ప్రజల అభివృద్ధి, రాష్ట్ర భవిష్యత్తు మన చేతుల్లోనే ఉ ంటుందని, అందుకే ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం తీసుకునే నిర్ణయాల్లో ఓటు కీలక పాత్ర పోషిస్తుందని వారు పేర్కొన్నారు.

# ఏపీలో ఉపాధి పోరు



విజయవాడ, : ఒకరిది ఉనికి కోసం పోరాటం. మరొకరిది ఆధిపత్యం కోసం ఆరాటం. పేదల కోసం తాము ఎంతో ఆలోచించి తెచ్చిన పథకం రూపురేఖలు మార్చారని కాంగ్రెస్..అప్పటి కంటే ఇంకా గొప్పగా తీర్చిదిద్దామని బీజేపీ ఎవరి వాదన వారిది. ఈ నేపథ్యంలో ఏపీలో ఇంట్రెస్టింగ్‌గా పొలిటికల్ సీన్ కనిపిస్తోంది. ఆఫ్టర్ ఏ లాంగ్ నవ్యాంధ్ర సెంట్రిక్‌గా..జాతీయ పార్టీలైనా..కాంగ్రెస్, బీజేపీ ఎత్తుకు పైఎత్తు పాలిటిక్స్‌కు తెరలేపాయి.విభజన తర్వాత ఏపీలో డిపాజిట్లు కూడా దక్కించుకోలేని పరిస్థితిల్లో..వెంటిలేటర్ మీద కొనసాగుతోన్న హస్తం పార్టీ..అదును చూసి కమలం పార్టీని కార్నర్ చేసే స్కెచ్ వేస్తోంది. సరిగ్గా ఇదే టైమ్‌లో ఉపాధి హామీ పథకంలో మార్పులు తెస్తూ మోదీ సర్కార్ తీసుకున్న నిర్ణయం కాంగ్రెస్‌కు అతిపెద్ద అస్త్రంగా మారింది. ఓవైపు పార్లమెంట్‌లో..దేశవ్యాప్తంగా ఎన్డీయే సర్కార్ తీరుకు నిరసనగా విమర్శల దాడి చేస్తూనే ఉంది హస్తం పార్టీ.సేమ్‌టైమ్ గతంలో ఏపీ వేదికగా పురుడు పోసుకున్న ఉ పాధి స్కీమ్‌లో..ఇప్పుడు కేంద్రం తెచ్చిన మార్పులను వ్యతిరేకిస్తూ.. రాయలసీమ సెంట్రిక్‌గా అతిపెద్ద ప్రొటెస్ట్‌కు వ్యూహాలు రచిస్తోంది. దీంతో కాంగ్రెస్ స్కెచ్‌కు చెక్ పెట్టేందుకు..ఏపీలోనే హస్తం పార్టీ దూకుడుకు బ్రేకులు వేసేందుకు కమలం పార్టీ వేస్తున్న ప్లాన్స్..పొలిటికల్ హీట్‌ను పెంచుతున్నాయి.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యూపీఏ సర్కార్–1 హయాంలో అప్పటి కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చింది. 2006 ఫిబ్రవరి నెలలో ఏపీలోని అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గంలోని బండ్లపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. అయితే లేటెస్ట్‌గా ఉపాధి హామీ పథకం పేరును జీ రాం జీ స్కీమ్‌గా పేరు మార్చింది కేంద్రఅంతేకాదు ఉపాధి హామీ రూపురేఖలనే మార్చేసింది. మోదీ సర్కార్ నిర్ణయానికి వ్యతిరేకంగా..ఇప్పటికే దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టింది కాంగ్రెస్ పార్టీ. ఏపీ సెంట్రిక్‌గా ప్రారంభమైన పథకంపై..అదే చోట కేంద్రం తీరుకు నిరసనగా..అతిపెద్ద ప్రొటెస్ట్‌కు ప్లాన్ చేస్తోంది. ఫిబ్రవరి 2న అనంతపురం జిల్లా బండ్లపల్లిలో షర్మిల దీక్ష చేయబోతున్నారు.ఈ సభకు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే అటెండ్ వస్తారని అంటున్నారు. ఏఐసీసీ అగ్రనేతలు కనుక ఈ దీక్షకు వస్తే.. దేశవ్యాప్త చర్చకు దారితీయడం ఖాయం. దీంతో కాంగ్రెస్‌కు ధీటుగా బీజేపీ పెద్ద స్కెచ్చే వేసిందట. ఏపీలో కాంగ్రెస్ విమర్శలను చెక్ పెట్టాలని..జీ రాం జీ స్కీమ్‌లో తెచ్చిన మార్పులతో మేలెంత అన్నది వివరించేందుకు రెడీ అయిందిఈ మధ్యే అటల్ బిహారీ వాజ్ పేయ్ శతజయంతి ఉత్సవాల పేరుతో ప్రజల్లోకి వెళ్లారు ఏపీ బీజేపీ ప్రెసిడెంట్ పీవీఎన్ మాధవ్. ఇప్పుడు ఆయనకు ఇంకో టాస్క్ అప్పగించిందట బీజేపీ అధినాయకత్వం. జీ రాం జీ చట్టంపై..అంటే ఉపాధి హామీ పథకంలో తీసుకొచ్చిన మార్పులతో ఎంత మేలు జరగబోతోందో వివరించేందుకు పీవీఎన్ మాధవ్ యాత్ర చేపట్టబోతున్నారట.ఏపీలోని అన్ని జిల్లాలలో సభలు, సమావేశాలు పెడుతూ కొత్త చట్టం ద్వారా ప్రజలకు ఎంత ఉపయోగం జరగనుంది..గతానికి కంటే ఎక్కువగా కలిగే ప్రయోజనం ఏమిటనేది వివరించాలని చూస్తున్నారట. గతంలో ఉన్న 100 పని దినాలను 125 రోజులకు పెంచడంతో పాటు..పేదలను దృష్టిలో పెట్టుకుని పలు నిర్ణయాలను తీసుకున్నట్లు ఎక్స్‌ప్లెయిన్ చేస్తారట.కేంద్రం జాతీయ ఉపాధి హామీ పథకానికి గండి కొడుతోందని కాంగ్రెస్ చేస్తున్న ప్రచారానికి ఇక్కడే స్ట్రాంగ్ కౌంటర్ ఇవ్వాలనేది కమలనాథుల వ్యూహంటున్నారు. అందుకే పీవీఎన్ మాధవ్‌తో యాత్రకు శ్రీకారం చుడుతున్నారని..ఈ యాత్రకు కేంద్రమంత్రులు, జాతీయ నేతలను కూడా తరలివచ్చి..కాంగ్రెస్ అలిగేషన్స్‌పై కౌంటర్ ఇవ్వడంతో పాటు..కమలం పార్టీకి ఇంకింత మైలేజ్ తెచ్చే ప్లాన్ చేస్తున్నారట. ఇలా ఉపాధి హామీ పథకంపై..ఏపీ సెంట్రిక్‌గా కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ పొలిటికల్ ఫైట్ ఇంట్రెస్టింగ్‌గా మారేలా కనిపిస్తోంది.

## అభివృద్ధి, పురోగతి కోసం ఓటు హక్కు వినియోగించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

గోదావరిఖని: రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో అభివృద్ధి మరియు పురోగతి కోసం రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "మన ప్రాంత భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంది. ప్రతి ఒక్కరూ తప్పకుండా తమ ఓటు హక్కును వినియోగించుకొని బలమైన ప్రజాస్వామ్యం, అభివృద్ధి దిశగా అడుగు వేయాలి" అని పిలుపునిచ్చారు.

## కౌంటింగ్ సిబ్బంది శిక్షణ తరగతులకు తప్పనిసరిగా హాజరు కావాలి: జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి. ఫిబ్రవరి 11, జయశంకర్ భూపాలపల్లి మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు నియమితులైన కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు. కౌంటింగ్ విధులకు నియమించబడిన సిబ్బందిని వారి సంబంధిత అధికారులు రెండు రోజులపాటు విధుల నుండి విడుదల చేయాలని ఆదేశించారు.

కౌంటింగ్ శిక్షణ తరగతి 12.02.2026 తేదీన ఉదయం 10:30 గంటలకు అంబేద్కర్ స్టేడియంలోని మినీ ఫంక్షన్ హాల్, భూపాలపల్లిలో నిర్వహించబడుతుందని తెలిపారు. నియమితులైన సిబ్బంది అందరూ సమయానికి హాజరై శిక్షణలో పాల్గొనాలని సూచించారు. అలాగే, కౌంటింగ్ విధులు 13 02.2026 తేదీన ఉదయం 7:00 గంటలకు అదే ప్రాంగణంలో ప్రారంభమవుతాయని, అందరూ తప్పనిసరిగా హాజరై తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా నిర్వహించడంలో ప్రతి ఒక్కరి సహకారం అత్యంత ముఖ్యమని ఆయన పేర్కొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాలలో ఆకస్మిక తనిఖీ




ఖమ్మం, ఫిబ్రవరి 11 (విజన్ ఆంధ్ర)సమాచార హక్కు చట్టం అమలు తీరును పరిశీలించేందుకు రాష్ట్ర కమిషనర్ పి వి శ్రీనివాస్ రావు ఖమ్మం ప్రభుత్వ కార్యాలయాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు....ఎన్ ఎస్ పి క్యాంపు లో ఉన్న సర్కిల్ త్రీ ఇరిగేషన్ కార్యాలయం పాత బస్సు స్టాండ్ సమీపం లోని ఖమ్మం ఆర్ డి ఓ కార్యాలయాలలో తనిఖీలు నిర్వహించి ఆర్ టి ఐ రికార్డు లను పరిశీలించారు..ఇరిగేషన్ కార్యాలయాలయంలో ==× చట్టం ప్రకారం 4(1) బి కింద పదిహేడు అంశాలతో కూడిన సిటిజెన్ చార్ట్ ఏర్పాటు చేయకపోవడం పై కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేసారు..ఆర్ టి ఐ చట్టం ప్రకారం క్రింద రికార్డు లను సరిగ్గా నిర్వహించకపోవడం పై కూడా ఆసంతృప్తి వ్యక్తం చేసారు ఆర్ డి ఓ కార్యాలయం లో ఆర్ టి ఓ రికార్డులను పరిశీలించారు అక్కడ కూడా పరిశీలించి నిర్వహణ తీరును అభినందించారు..అయితే 4(1) బి ప్రకారం పదిహేడు అంశాల తో కూడిన సిటిజెన్ చార్ట్ ఏర్పాటు చేయకపోవడం పై అసంతృప్తి వ్యక్తం చేసారు

# లక్ష్యాన్ని సాధించిన అఖిల నాగ రమ్య



ఖమ్మం, ఫిబ్రవరి 11(విజన్ ఆంధ్ర)ఖమ్మం నగరానికి చెందిన అర్వపల్లి అఖిల నాగ రమ్య గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజ్‌లో సిఎంఏ (కాస్ట్ అండ్ మేనేజ్మెంట్ అకౌంటెంట్) కోర్సును పూర్తి స్థాయిలో విజయవంతంగా ఉత్తీర్ణతతో సాధించారు. నిరంతర శ్రమ, క్రమశిక్షణతో కూడిన చదువు ఆమెను ఈ ఉన్నత విజయానికి చేర్చిందని ఉపాధ్యాయులు ప్రశంసించారు.అఖిల నాగ రమ్య 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు మామిళ్ళ గూడెం లోని మాంటిస్సోరి హైస్కూల్ లో విద్యనభ్యసించి, టెన్త్‌లో 9.5 జి.పి.ఎ సాధించారు. సాహితి జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్‌లలో కాలేజ్ టాపర్‌గా నిలిచి తన ప్రతిభను చాటుకున్నారు.ఆమె తల్లిదండ్రులు అర్వపల్లి నాగేష్, శ్రీలక్ష్మి స్థానికంగా చిన్న కిరాణా వ్యాపారం నిర్వహిస్తూ కుమార్తె చదువుకు అన్ని విధాలుగా వారి సంపూర్ణ సహకారం అందించారు. చెల్లెలు యువ నాగశ్రీ విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, స్థానికులు, అలాగే ఆమె చిన్ననాటి స్నేహితురాలు షేక్ తబస్సుమ్ అఖిల నాగ రమ్యకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# వెబ్ కాస్టింగ్ సెంటర్ ను పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్



విజన్ ఆంధ్ర రాజన్న సిరిసిల్ల (ఆర్ సి), ఫిబ్రవరి - 11మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ ను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సెంటర్ ద్వారా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ బుధవారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ కొనసాగుతుండగా, ఐడీఓసీలోని సెంటర్ ద్వారా పరిశీలించారు. సెంటర్ లోని సిబ్బందికి సూచనలు చేశారు. పరిశీలనలోఈడీఎం శ్రీనివాస్, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, శ్రావణ్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# చిన్నారిని చితక బాదిన అంగన్వాడీ టీచర్

## పోలీసులకు ఫిర్యాదు చేసిన తల్లిదండ్రులు

## వెంకటాపూర్ లో ఘటన



విజన్ ఆంధ్ర రాజన్న సిరిసిల్ల (ఆర్ సి) ఫిబ్రవరి 11:-రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామంలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన కొంపెల్లి విజయ్ కొడుకు విధ్వంత్ అంగన్వాడి పాఠశాలలో ఓ టీచర్ చిన్నారిని చితక బాదడంతో కన్నుకు గాయమైంది.. దీంతో కుటుంబ సభ్యులు ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. తమ కొడుకు ని అకారణంగా ఇష్టం వచ్చినట్లు కొట్టిన అంగన్వాడీ టీచర్ పై చర్యలు తీసుకోవాలని చిన్నారి తల్లిదండ్రులు కోరుతున్నారు...

# పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్



ఖమ్మం ఫిబ్రవరి 11( విజన్ ఆంధ్ర భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగర కేంద్రంలో త్రివేణి పాఠశాలలో పదవ తరగతి టాలెంట్ టెస్ట్ పేపర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ప్రముఖ కిమ్స్ హాస్పిటల్ వైద్యురాలు యార్లగడ్డ రజిత పేపర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డాక్టర్ రజిత మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు విద్యార్థులకు పరీక్షల పైన ఉన్నటువంటి భయాన్ని పోగొట్టే దానికోసం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నారని తెలియజేశారు. అదేవిధంగా నేటి అధునాతన కాలంలో విద్యార్థులు వారి మేధో శక్తిని పోటీ ప్రపంచానికి అనుగుణంగా పెంపొందించుకోవాలని విజ్ఞానవంతులుగా మేధావులుగా తయారవ్వాలని తెలిపారు. ఉద్యమాలతో పాటు విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ లు పెట్టడం విద్యార్థులకు ఉపయోగమని అన్నారు. జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ విద్యార్థుల హక్కుల కోసం వారి సమస్యలపై పోరాడమే కాకుండా గత 40 సంవత్సరాలుగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్షల పైన ఉన్న భయాన్ని పోగొట్టేందుకు ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నామని అదే రీతిలో ఈరోజు పట్టణ మండల స్థాయి టాలెంట్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించామని తెలిపారు. ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా టాలెంట్ టెస్ట్ నిర్వహించడం అభినందనీయమని విద్యార్థులకు ఈ టెస్ట్ ద్వారా ఎంతో ఉపయోగం కలుగుతుందని తెలిపారు. ఈ పేపర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు సంగీత జిల్లా సహాయ కార్యదర్శి సాత్విక జిల్లా కమిటీ సభ్యురాలు సింధు జిల్లా కమిటీ సభ్యులు శ్రీనాథ్ నాయకులు లోకేష్, రమణ,లోహిత్ కుమార్, సాయి,గోపి, హారిక, అశోజక్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ఆడబిడ్డలకు అండగా ప్రభుత్వం: ఎమ్మెల్యే నాయిని

## రూ. 1.59 కోట్ల విలువైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ..

## హనుమకొండ, కాజీపేట మండలాల లబ్ధిదారులకు చేయూత..



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11 ( విజన్ ఆంధ్ర ) : పేద కుటుంబాల్లో ఆడబిడ్డల పెళ్లిళ్లు భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా కొండంత అండగా నిలుస్తోందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హనుమకొండ గోకుల్ నగర్ లోని అంబేద్కర్ భవన్‌లో బుధవారం హనుమకొండ మరియు కాజీపేట మండలాలకు సంబంధించిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మొత్తం 159 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 1,59,18,444 విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఆడబిడ్డల వివాహాల కోసం తల్లిదండ్రులు అప్పుల పాలు కాకూడదన్నదే ప్రభుత్వ ప్రధాన ఆశయమని పేర్కొన్నారు. గతంలో పెళ్లిళ్లు చేయాలంటే పేదలు పడే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ఈ పథకం ద్వారా లబ్ధిదారుల ఖాతాల్లోకి నేరుగా ఆర్థిక సాయం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి అర్హుడికి రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం లబ్ధిదారులతో ముచ్చటించిన ఎమ్మెల్యే, ప్రభుత్వం అందిస్తున్న ఈ సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు, మండల స్థాయి అధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం కట్ట మైసమ్మ దర్శనం

## మేడ్చల్ జిల్లా మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

## మాజీ కార్పొరేటర్ బొమ్మక్ కళ్యాణ్ కుమార్



మేడ్చల్,ఫిబ్రవరి 11(విజన్ ఆంధ్ర) : మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా పరిధిలోని మూడుచింతలపల్లి, ఎల్లంపేట, అలియాబాద్ మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం మాజీ కార్పొరేటర్ బొమ్మక్ కళ్యాణ్ కుమార్ ఆధ్వర్యంలో శామీర్‌పేట్‌లోని కట్ట మైసమ్మ ఆలయం ను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కాంగ్రెస్ నాయకులతో కలిసి మూడుచింతలపల్లి మున్సిపాలిటీ అనంతారం గ్రామంలో పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటర్లను కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఓటు వేయాలని కోరారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ నాయకత్వంలో బోడుప్పల్ నగర మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,బోడుప్పల్ నగర అధ్యక్షుడు పోగుల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో మూడుచింతలపల్లి, ఎల్లంపేట, అలియాబాద్ మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీకి ప్రజల పూర్తి మద్దతు ఉందని, ఈసారి కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాల అమలు లక్ష్యంగా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు.స్థానికంగా పార్టీ కార్యకర్తలు ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, అన్ని వార్డులలో విజయం సాధిస్తామని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోబోడుప్పల్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి విశ్వం గుప్తా,యూత్‌కాంగ్రెస్ నాయకులు అరవింద్, రాహుల్, సాయి చంద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 11 (విజన్ ఆంధ్ర)ప్రపంచంలోనే మేటి నగరాలతో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి ప్రణాళికలు 2047 కల్లా త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీ సాధించడమే లక్ష్యం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ప్రజాస్వామ్య పండుగ లో విజ్ఞులైన తెలంగాణ ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించి కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం మధిర పట్టణంలోని తొమ్మిదవ వార్డులో తన ఓటు హక్కు వినియోగించుకున్న అనంతరం మీడియాతో మాట్లాడారు. ప్రపంచీకరణ తరువాత గ్రామాలు పట్టణాలుగా రూపాంతరం చెందుతున్నాయి ఈ పరిణామాలను దృష్టిలో పెట్టుకొని ప్రజా ప్రభుత్వం పట్టణాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికాబద్ధంగా ముందుకు పోతుందని తెలిపారు. 2047 కల్లా 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా రాష్ట్రాన్ని తీర్చిదిదెందుకు ఎబతీవ ప్యూర్, రేర్ కోర్ అర్బన్, ఫెరి అర్బన్, రూరల్ అగ్రికల్చర్ ఎకానమీ విభాగాలుగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు పోతున్నామని తెలిపారు. మిశ్రమలు విద్య వైద్యం మౌలిక వసతుల మేలు కలయిక ఈ ప్రణాళికలో ఉంటుందని తెలిపారు. ఎయిర్ ఇండెక్స్ సూచిక 250 దాటుతుంది ఢిల్లీ కలకత్తా వంటి నగరాల్లో నివసించడమే కష్టం అవుతుంది ఈ నేపథ్యాన్ని దృష్టిలో పెట్టుకొని గాలి నాణ్యతను పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు. రిజిస్ట్రేషన్లలో ఆదాయం కోల్పోతున్నప్పటికీ బ్యాటరీ వివాహనాలను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. పట్టణాల్లో మురుగునీటిని శుభ్రం చేసేందుకు పెద్ద సంఖ్యలో ఎస్టిపిలను నిర్మాణం చేస్తున్నామన్నారు. చెరువుల ను ఆక్రమణదారుల నుంచి విముక్తి కల్పించి పార్కులు, చెరువులను టూరిజం ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. ఉత్పత్తికి ప్రధానమైన విద్యుత్తు సరఫరాలో రెప్పపాటు అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేస్తున్నామని, పేద కుటుంబాలకు ఆసరాగా ఉండేందుకు ?200 యూనిట్ల వరకు విద్యుత్తు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. మా ప్రభుత్వం వచ్చాక 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని, గ్రామీణ ప్రాంతాల యువత పోటీ పరీక్షల కోసం హైదరాబాద్ వెళ్లకుండా నియోజకవర్గ కేంద్రాల్లోని ఆన్లైన్లో ఉచితంగా శిక్షణ పొందేందుకు అంబేద్కర్ నాలెడ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కేంద్రాల్లో దేశంలోని ప్రముఖ లెక్చరర్ల ద్వారా శిక్షణ ఇప్పిస్తామని అన్నారు. స్కిల్స్ ఉంటేనే ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు లభిస్తాయి అందుకే నియోజకవర్గ కేంద్రాల్లో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు నెలకొల్పామని తెలిపారు. పేద బిడ్డలకు ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ లో విద్యను అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని ఒక్కో పాఠశాలను 25 ఎకరాల్లో 200 కోట్లతో అన్ని నియోజకవర్గాల్లో నిర్మిస్తున్నామని అన్నారు . నిన్ను లేని పేదలకు 5 లక్షల రూపాయలతో ఇంద్ర మా ఇల్లు నిర్మిస్తున్నామని తెలిపారు.

# ఓటు హక్కును వినియోగించుకున్న జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11 (విజన్ఆంధ్ర)కామారెడ్డి మున్సిపాలిటీ లోని వార్డు నెంబర్ 18 లిమ్రా గార్డెన్ సమీపం లో గల ప్రైమరీ స్కూల్, , పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం జూం.అశీ.55 పోలింగ్ కేంద్రములో బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైనదని పేర్కొన్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ పోలింగ్ కేంద్రాలకు చేరుకొని నిర్భయంగా ఓటు వేయాలని స్థానికసుపరిపాలనలో భాగస్వాములు కావాలని అన్నారు. ఉదయం 7:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవకాశం ఉందన్నారు. అన్ని పోలీస్ కేంద్రాల వద్ద ఓటర్లకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. దివ్యాంగులు, వృద్ధుల సౌకర్యార్థం ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద ర్యాంప్స్ నిర్మించడమే కాక వీల్ చైర్స్ ను అందుబాటులో ఉంచామన్నారు. ఎన్నికల సంఘం గుర్తించిన 17 గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి పోలింగ్ కేంద్రాలకు తీసుకువెళ్లి ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు

# క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ

## జిల్లా ఎస్పీ స్నేహమేహ్రా



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11 (విజన్ ఆంధ్ర) : జిల్లాలో జరుగుతున్న మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా వికారాబాద్ పట్టణంలోని క్రిటికల్ పోలింగ్ కేంద్రాలైన కొత్తగడి, అల్లంపల్లి ప్రాంతాల్లోని పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో భద్రతా ఏర్పాటు పోలీస్ బందోబస్తును ఎస్పీ సమీక్షించారు. ఓటింగ్ ప్రశాంతంగా పూర్తి అయ్యేవరకు అప్రమత్తంగా ఉండాలని,సంబంధిత పోలీస్ అధికారులకు సూచనలు జారీ చేశారు. జిల్లాలో ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ పూర్తి అయ్యేవరకు ఎన్నికల కోడ్ ఉంటుంది అని, కావున ప్రతి ఒక్కరు ఎంసీసీ నిబంధనలు పాటించాలని ఎస్పీ ఇట్టి సందర్భంగా తెలియజేయడం జరిగింది.

# వ్యాపారవేత్త విక్రమ్ సింహ తాల్కకు "అత్యుత్తమ పెర్ఫార్మర్" అవార్డు



బోడుప్పల్,ఫిబ్రవరి11(విజన్ ఆంధ్ర) : బోడుప్పల్ సర్కిల్ కు చెందిన వ్యాపారవేత్త విక్రమ్ సింహ తాల్క ప్రతిష్టాత్మక "ట్రైన్ ద ట్రైనర్స్" వర్క్‌షాప్‌లో అత్యుత్తమ పెర్ఫార్మర్‌గా నిలిచి అవార్డును అందుకున్నారు. గంప నాగేశ్వరరావు స్థాపించిన ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ 261వ బ్యాచ్ ట్రైనింగ్‌ను హైదరాబాద్‌లోని కత్రియా హోటల్‌లో రెండు రోజులపాటు ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం నేషనల్ వైస్ ప్రెసిడెంట్ సుధీర్ బంధం రావూరి ఆధ్వర్యంలో జరిగింది.వర్క్‌షాప్‌లో భాగంగా పాల్గొనేవారికి పబ్లిక్ స్పీకింగ్ స్కిల్స్, లైఫ్ స్కిల్స్, టెక్నికల్ స్కిల్స్, పర్సనాలిటీ డెవలప్మెంట్ స్కిల్స్‌పై ప్రత్యేక శిక్షణ అందించారు. వివిధ అంశాల్లో ప్రతిభ కనబరిచిన విక్రమ్ సింహ తాల్కకు "అత్యుత్తమ పెర్ఫార్మర్" అవార్డుతో పాటు సర్టిఫికెట్‌ను ఐసిఐ అడ్వైజర్ హెడ్ ,ప్రొఫెసర్ విశ్వనాథం చేతుల మీదుగా ప్రదానం చేశారు.ఈ సందర్భంగా స్థానిక వ్యాపార వర్గాలు, మిత్రులు విక్రమ్ సింహ తాల్కకు అభినందనలు తెలియజేశారు.ఈ మేరకు విక్రమ్ సింహ తాల్క మాట్లాడుతూ తన విజయంలో సహకరించిన ఇన్‌చార్జి త్రినాథ్ దాసరి, అరవింద పెన్మెచ్చ, మెంటర్ వడ్లమూరి సిరి, కోమెంటర్ ప్రవీణ్ కుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నేషనల్ వైస్ ప్రెసిడెంట్ సుధీర్ బంధం రావూరి,ఇంపాక్ట్ వ్యవస్థాపకుడు గంప నాగేశ్వరరావుకు ధన్యవాదాలు తెలిపారు.గత 28 సంవత్సరాలుగా ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఉచితంగా అనేక వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజ సేవలో ముందంజలో ఉందని ఆయన పేర్కొన్నారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా శిక్షణా సేవలు అందిస్తూ సమాజానికి తన వంతు సేవ చేయనున్నట్లు ప్రకటించారు.

# భూపతి చంద్ర స్మారక కథానికల పోటీ-26 విజేతల ప్రకటన

## -19న తెలంగాణ సారస్వత పరిషత్తులో పురస్కారాల ప్రదానోత్సవ సభ

హైదరాబాద్, ఫిబ్రవరి 11 (విజన్ ఆంధ్ర) : 'భూపతి చంద్ర' స్మారక కథానికల పోటీ-26 పురస్కారాల ప్రదానోత్సవ సభ ఈనెల 19వతేది గురువారం సాయంత్రం 5 గంటలకు ఆబిడ్స్ బొగ్గులకుంటలోని తెలంగాణ తెలంగాణ సారస్వత పరిషత్తు డాక్టర్ దేవులపల్లి రామానుజరావు కళా మందిరంలో నిర్వహిస్తున్నట్లు భూపతి చంద్ర మెమోరీయల్ ట్రస్ట్ అధ్యక్షులు ఎమ్.ఎల్.కాంతారావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రథమ బహుమతి సుంకోజి దేవేంద్రాచారి(అంతర్ధానం), ద్వితీయ బహుమతి పొత్తూరి సీతారామరాజు(పులి నెత్తుటి ముగ్గు), తృతీయ బహుమతి పుప్పాల కృష్ణమూర్తి(కన్నీట వసంతం), ప్రోత్సాహక బహుమతులు డాక్టర్ ఎం.సుగుణ రావు(ఒక కొడుకు తీర్పు), చొక్కర తాతారావు(ఇచ్చోటనే కద), మొయిద శ్రీనివాసరావు(అంబటి తట్ట), ఉయ్యూరు అనసూయ(రెండో కోణం), మధుసూదన రావు(కర్టెన్), కథానికలకు అందించనున్నట్లు చెప్పారు.

# సమ్మెను జయప్రదం చేయండి




ఖమ్మం ఫిబ్రవరి 11 (విజన్ ఆంధ్ర) టి యు సి ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి జి రామయ్య కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ను కార్మిక వర్గానికి మరణశాసనం లాంటిదిఅని తక్షణమే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ఫిబ్రవరి 12న జరుగు సార్వత్రిక సమ్మెలో కార్మికుల అధిక సంఖ్యలో అధిక సంఖ్యలో పాల్గొని ఈరోజు ఖమ్మం సర్కిల్ నుండి ఖానపూరం స్టేజి వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది అనంతరం జి రామయ్య మాట్లాడు తూ కాంటాక్ట్ వర్కర్స్ పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయాలని వారికి 26వేల రూపాయలు ఇవ్వాలని ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు వర్కర్స్ కార్మికులను రెగ్యులేషన్ చేయాలని ఎనిమిది గంటల పని దినాన్ని కొనసాగించాలని కార్మికులకు భద్రత సౌకర్యం కల్పించాలని డిమాండ్స్ తో ఫిబ్రవరి 12 దేశవ్యాప్తంగా జరుగు సార్వత్రిక సమ్మెను సంఘటిత అ సంఘటిత మరియు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరు కూడా అధిక సంఖ్యలో పాల్గొని తమ నిరసన వ్యక్తం చేయాలని వారు పిలుపు ఇచ్చారు

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి విజన్ ఆంధ్ర ప్రతినిధి :రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ బాధ్యతగా వినియోగించుకోవాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పేర్కొన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని మర్రికుంట పోలింగ్ కేంద్రం 9వ వార్డులో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 7 గంటలకు పోలింగ్ కేంద్రానికి చేరుకున్న జిల్లా కలెక్టర్ సామాన్యులలో తాను ఓటర్ల తో వరుసలో నిలబడి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా, బాధ్యతాయుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకొని సమర్థుడైన ప్రజా ప్రతినిధిగా ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు

# 108 అంబులెన్స్‌లోనే సుఖ ప్రసవం

## అరుదైన సంఘటనలో తల్లి, శిశువు సురక్షితం



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి :వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలో అరుదైన సంఘటన చోటుచేసుకుంది. మండల పరిధిలోని యాపర్ల గ్రామానికి చెందిన భూమిక అనే గర్భిణి మహిళ బుధవారం తెల్లవారుజామున అకస్మాత్తుగా తీవ్రమైన పురిటి నొప్పులతో బాధపడింది. పరిస్థితి ఆందోళనకరంగా మారడంతో కుటుంబ సభ్యులు వెంటనే అత్యవసర సేవలైన 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే వీపనగండ్ల ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో విధులు నిర్వహిస్తున్న 108 అంబులెన్స్ టెక్నీషియన్ రాము, పైలెట్ మైనుద్దీన్ తక్షణమే యాపర్ల గ్రామానికి చేరుకున్నారు. గర్భిణిని అంబులెన్స్‌లోకి ఎక్కించి వనపర్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా, పెబ్బేర్--కంచిరావుపల్లి గ్రామాల మధ్య మార్గమధ్యంలోనే ప్రసవ వేదనలు మరింతగా పెరిగాయి.పరిస్థితిని గమనించిన 108 సిబ్బంది అప్రమత్తమై, ఎలాంటి ఆలస్యం చేయకుండా అంబులెన్స్‌లోనే అవసరమైన వైద్య సహాయాన్ని అందించారు. అత్యవసర పరిస్థితుల్లోనూ అత్యంత నైపుణ్యంతో వ్యవహరించిన టెక్నీషియన్ రాము, పైలెట్ మైనుద్దీన్ సహకారంతో భూమిక అంబులెన్స్‌లోనే సుఖ ప్రసవం చేసి పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది.ప్రసవం అనంతరం తల్లి, శిశువును పూర్తిగా సురక్షితంగా వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ప్రస్తుతం తల్లి, బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఇది భూమికకు నాలుగవ కాన్పు కాగా, సమయానికి 108 సేవలు అందుబాటులోకి రావడం వల్ల ప్రాణాపాయ పరిస్థితి తప్పినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.అత్యవసర సమయంలో అద్భుత సేవలందించిన 108 సిబ్బంది రాము, మైనుద్దీన్‌లకు భూమిక భర్త శివానంద్ సహా కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. 108 అత్యవసర సేవల వేగవంతమైన స్పందన మరోసారి ప్రాణాలను కాపాడిందని స్థానికులు ప్రశంసించారు.

# వెంకన్న స్వామి హుండీ ఆదాయం రూ 5,88,058



మల్కాజిగిరి, ఫిబ్రవరి 11, (విజన్ ఆంధ్ర): ఆనంద్ బాగ్ లోని శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామి వారికి భక్తులు హుండీలో సమర్పించిన కానుకలను బుధవారం ఎండోమెంట్ పర్యవేక్షణ అధికారి మోహన్ రెడ్డి సమక్షంలో లెక్కించారు. 49 రోజులకు గాను రూ 5,88,058( ఐదు లక్షల ఎనభై ఎనిమిది వేల యాభై ఎనిమిది) ఆదాయం వచ్చినట్టు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎ బి రవీంద్ర రెడ్డి తెలిపారు. హుండీ లెక్కింపులో ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వేంకట రమణాచార్యులు, అర్చకులు తులసి వెంకట రమణాచార్యులు, ఆలయ జూనియర్ అసిస్టెంట్ సంద్ర సుధాకర్, అభివృద్ధి కమిటీ సభ్యులు సానాధి శంకర్, హేమంత్ కుమార్, రత్నాకర్ రావ్, అనిత, రవీందర్ రెడ్డి, గణేష్, మాజీ చైర్మన్ రాందాస్ సంతోష్, భక్తులు రత్నమాల ,రత్న కుమారి, ప్రసన్న, లక్ష్మణ్,సుబ్బారావు, టి మధుసూదన్ రావు, ఫణికుమారి, కె వి ఎస్ ప్రసాద్, లక్ష్మీ, రవికుమార్, నాగరాజ్, పద్మజ, వెంకటే శ్వర్లు, అశోక్, సందీప్ గౌడ్, సంజయ్ కుమార్, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్స్ బకాయిలను విడుదల చేయాలి

## యలమద్ది వెంకటేశ్వర్లు



ఖమ్మం ఫిబ్రవరి 11 ( విజన్ ఆంధ్ర )రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులుగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన పెన్షనర్స్ బకాయిలను వెంటనే విడుదల చేసి ఆ కుటుంబాలని ఆదుకోవాలని వై వి కోరారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శ్రీరామ్ హిల్స్ లో నివాసముంటున్న పెన్షనర్స్ కు సభ్యత్వం ను అందజేయనై నది. ఈ సందర్భంగా 2024 తర్వాత ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులను ఇంటిదగ్గర కలిసినప్పుడు ఆర్థికంగా వారు పడుతున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా తెలియజేసి, భావోద్వేగానికి లోనవుతున్నట్లు వైవి తెలియజేశారు. ఏ ప్రాంతానికి వెళ్ళినా పెన్షనర్లు పిఆర్పిఏ లో పెద్ద సంఖ్యలో సభ్యత్వం తీసుకుంటున్నట్లు జిల్లా కన్వీనర్ వైవి తెలిపారు.ఉద్యోగ విరమణ పొంది రెండు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ వారికి రావలసిన బకాయలను ఇవ్వకపోవడం వల్ల, పెన్షనర్లు ఆర్థిక ఇబ్బందులతో తీవ్రంగా మనోవేదన చెందుతున్నారని తెలిపారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ చూపి బకాయిలను వెంటనే అందజేయాలని లేనిచో ప్రత్యేక కార్యచరణ ప్రకటించనున్నట్లు వై వి తెలిపారు.


# నూతన ఓటర్లకు స్వాగతం పలుకుతూ దివ్యాంగులను వయోవృద్ధుల ఓటర్లను సన్మానించిన జిల్లా కలెక్టర్

## పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11 (విజన్ ఆంధ్ర):మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఓటర్లకు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ హనుమంతరావు అన్నారు.బుధవారం 6 మున్సిపాలిటీ లలో జరుగుతున్న ఎన్నికల పోలింగ్ ప్రక్రియ లో బాగంగా జిల్లా కలెక్టర్ పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో, చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లింగారెడ్డిగూడెం లో, భువనగిరి బీచ్ మహల్ లోని జిల్లా పరిషత్ హై స్కూల్లో, యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని కొత్త గుండ్లపల్లి లో, ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని గ్రీన్ మోడల్ పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మున్సిపాలిటీలలో ఏర్పాటుచేసిన గ్రీన్ మోడల్ పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు విశేష ఉత్సాహంతో పాల్గొని ఓటు హక్కు వినియోగించుకున్నారు. కేంద్రాల్లో పచ్చని మొక్కలు, పూల అలంకరణ, కొబ్బరి తోరణాలు, ప్లాస్టిక్ రహిత సామాగ్రి, పర్యావరణహిత అలంకరణతో ఓటర్లకు మైమరిపించే అనుభూతిని కల్పించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించడం జరుగుతుందన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు కల్పిస్తున్న సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు, పోలింగ్ సిబ్బంది విధుల నిర్వహణ తీరును పర్యవేక్షించారు. శాంతియుతంగా, పారదర్శకంగా మరియు ఎన్నికల నియమావళి ప్రకారం కొనసాగుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, నీడ, ర్యాంపులు, వీల్‌చైర్‌లు వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్, సీసీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ జరుగుతోందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ సిబ్బంది సమయపాలనతో విధులు నిర్వహించాలని, ఎన్నికల నియమాలను కచ్చితంగా పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.జిల్లా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్ పాలసీపై ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు




సిద్దిపేట జిల్లా (విజన్ ఆంధ్ర) ప్రతినిధి ఫిబ్రవరి 11తెలంగాణ మీడియా అక్రిడిటేషన్ పాలసీపై వివరణ ఇవ్వాలంటూ ప్రభుత్వానికి మంగళవారం హైకోర్టు నోటీసులు జారీ చేసింది. అక్రిడిటేషన్ కమిటీ, నిబంధనలు, అర్హతలకు సంబంధించి ప్రభుత్వ జీవోను సవాలు చేస్తూ హైటెక్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.దీనిపై ప్రధానన్యాయమూర్తి జస్టిస్ అపరే శ్‌కుమార్ సింగ్, జస్టిస్‌జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. డిజిటల్, కేబుల్ ఛానళ్లకు అక్రిడిటేషన్‌ల జారీకి నిర్ణయించిన అర్హతలు రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నాయన్నారు. ప్రస్తుతం అక్రిడిటేషన్‌ల జారీ ప్రక్రియ మొదలైందని, జీవో అమలును నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని కోరగా.. ఏ ప్రాతిపదికనమార్గదర్శకాలు జారీచేసిందోతెలుసుకోకుండా స్టే ఇవ్వలేమని ధర్మాసనం పేర్కొంది. 3 వారాల్లో కౌంటర్లు దాఖలు చేయాలని సీఎస్, సాధారణ పరిపాలనశాఖ ముఖ్య కార్యదర్శి, సమాచారశాఖ కమిషనర్, మీడియా అకాడమీ ఛైర్మన్‌లకు ఆదేశాలు జారీ చేస్తూ విచారణను మార్చి 12కు వాయిదా వేసింది.


# ఓటు హక్కును వినియోగించుకున్న

## జిల్లా కలెక్టర్ బియం.సంతోష్



గద్వాల ఫిబ్రవరి 11(విజన్ ఆంధ్ర)గద్వాల మున్సిపాలిటీలోని వార్డు నెంబర్ 03 పిజెపి కాలనీ, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని పోలింగ్ కేంద్రములో బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైనదని పేర్కొన్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ పోలింగ్ కేంద్రాలకు చేరుకొని నిర్భయంగా ఓటు వేయాలని స్థానికసుపరిపాలనలో భాగస్వాములు కావాలని అన్నారు. ఉదయం 7:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవకాశం ఉందన్నారు. అన్ని పోలీస్ కేంద్రాల వద్ద ఓటర్లకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. దివ్యాంగులు, వృద్ధుల సౌకర్యార్థం ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద ర్యాంప్స్ నిర్మించడమే కాక వీల్ చైర్స్ ను అందుబాటులో ఉంచామన్నారు. ఎన్నికల సంఘం గుర్తించిన 17 గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి పోలింగ్ స్టేషన్ లో అక్కడి అధికారులకు చూయించి ఓటర్లు తమ ఓటు వేసేందుకు అవకాశం కల్పించడం జరిగిందని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.

# జన్నారం గ్రామంలో ఘనంగా ఎల్లమ్మ తల్లి బో నాలు




జన్నారం, ఫిబ్రవరి 11 (విజన్ ఆంధ్ర) : జన్నారం గ్రామంలో గౌడ కులస్తులు ఎల్లమ్మ తల్లి బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. గౌడ కులస్తు ల ఆరాధ్య దైవమైన రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల పండగను కులస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. మంగళవారం రోజున మహిళలు ఇంటి కి ఒక బోనాన్ని తీసుకొని వెళ్లి ఎల్లమ్మ తల్లికి సమ ర్పించి పూజలు చేశారు.ఈ పండగ బుధవారం రో జుతో చివరి రోజు కావడంతో ఆలయం వద్ద బైండ్ల కులస్తుల చేత పట్నాలు వేయించి మేకపిల్ల గావు పట్టించారు. 13 మంది గీత కార్మికులు ఒకే తాటి చెట్టు ఎక్కి కల్లు కుండాను ఒకరి నుండి ఒకరు కిం దికి దించి ఎల్లమ్మ తల్లికి సమర్పించారు. ఐదు రోజుల పాటు జరిగిన ఈ బోనాల పండుగలో గౌడ కులస్తులే కాకుండా అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎ త్తున పాల్గొని పూజలు చేశారు.

# మోడల్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్,ఎస్పీ రాజేష్ చంద్ర



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11 మోడల్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ,2 వ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా బుధవారం ఎల్లారెడ్డి మున్సిపాలిటీ లో తహసిల్దార్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు .ఈ సందర్భంగా జిల్లాలోని ఎల్లారెడ్డి మున్సిపాలిటీ లో మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందనీ, ఓటర్లు అందరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, జిల్లాలో పోలింగ్ 100 శాతం నమోదు కావాలని ఆకాంక్షించారు.

# ప్రశాంత వాతావరణంలో మున్సిపల్ పోలింగ్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11 (విజన్ఆంధ్ర) కామారెడ్డి జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, బిచ్కుంద నాలుగు మున్సిపాలిటీలలో జరుగుతున్న పోలింగ్ కేంద్రాలను, కౌంటింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర లు సందర్శించి, పరిశీలించారు.జిల్లాలో ఉదయం నుంచే ప్రారంభమైన మున్సిపల్ ఎన్నికల పోలింగ్కామారెడ్డి జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, బిచ్కుంద మున్సిపాలిటీల పరిధిలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ బుధవారం ఉదయం 7 గంటలకు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమైంది ,పోలింగ్ ప్రారంభమైనప్పటి నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకుని తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ,జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు.మహిళలు, వృద్ధులు, యువత ఉత్సాహంగా పోలింగ్ లో పాల్గొంటున్నారని వారు పేర్కొన్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీరు, ర్యాంపులు, వీల్‌చైర్లు తదితర మౌలిక సదుపాయాలు కల్పించామని , పోలింగ్ సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహిస్తూ, పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ,పారదర్శకంగా కొనసాగుతోందని, పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 5 . 00 గంటల వరకు కొనసాగిందని, అర్హులైన ప్రతి ఓటరు తమ సమీప పోలింగ్ కేంద్రానికి చేరుకుని ఓటు హక్కును వినియోగించుకున్నారు. పిలుపునిచ్చారు.బాన్సువాడ లో 19 వార్డులు, 39 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రశాంత వాతావరణం లో పోలింగ్ ప్రక్రియ సజావుగా ప్రశాంతంగా కొనసాగుతున్నదని తెలిపారు.సమస్యాత్మక కేంద్రాలలో గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా ఎల్లారెడ్డి, బాన్సువాడ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూములను, కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ లలో వార్డులు, పోలింగ్ బూతుల వారీగా నిర్దేశిత క్రమ సంఖ్యలో బ్యాలెట్ బాక్స్ లను అమర్చాలని అధికారులకు సూచించారు. కౌంటింగ్ కేంద్రాలలో అవసరమైన టేబుల్స్ ఏర్పాటు చేయాలని, ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా లెక్కింపు ప్రక్రియను జాగ్రత్తగా చేపట్టాలని ఆదేశించారు.

## ఓటు హక్కు వినియోగించుకున్నా షబ్బీర్ అలీ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11 (విజన్ఆంధ్ర) రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కామారెడ్డి పట్టణంలోని మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో బూత్ నెంబర్ 151 లో ఓటు హక్కు వినియోగించుకున్నారు.

# మండలంలో పంచాయతీలలో ఉపాధి హామీ పనిముట్లు పంపకం





జూలూరుపాడు ఫిబ్రవరి 12 విజన్ ఆంధ్ర జూలూరుపాడు మండలం వేరువేరు గ్రామపంచాయతీలో జాతీయఉపాధిహామీ పథకం కింద పనిచేసే కూలీలకు పనిముట్లు పంచిన పాలు పంచాయతీల సర్పంచులు ఉప సర్పంచులు. రోజు సాయిరాం తండా గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద పనిచేసే ఉపాధి కూలీలకు సర్పంచ్ బానోత్ సుమలత చేతుల మీదుగా పనిచేయుటకు పారలు గడ్డపారలు బొచ్చులు లాంటి పనిముట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు నెంబర్లు ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మి గ్రామ ప్రజలు పాల్గొన్నారు. నల్లబండబోడు గ్రామపంచాయతీలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలు పనిచేసేందుకు అవసరమైన పలుగు, పారలు పనిముట్లను అందజేస్తున్న గ్రామపంచాయతీ సర్పంచ్ గడిగ సింధు, ఉప సర్పంచ్ కల్తి ప్రసాద్, వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల ఓటింగ్ సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ హైమావతి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి11 ఫిబ్రవరి చేర్యాల మున్సిపాలిటీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల – పెద్దమ్మగడ్డ, పాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ జూనియర్ కళాశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(కో ఎడ్యుకేషన్)లోని పోలింగ్ స్టేషన్ లలో ఓటింగ్ సరళిని లిజిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూజిల్లాలో దుబ్బాక, గజ్వేల్, చేర్యాల, హుస్నాబాద్ మున్సిపాలిటీలలో 72 వార్డులలో 176 పోలింగ్ కేంద్రం లలో ఓటింగ్ సరళి సజావుగా జరుగుతుందని తెలిపారు.ఈ రోజు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఓటర్లు తమకు కేటాయించిన పోలింగ్ బూత్ లకు వచ్చి వారి ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు.అక్కడక్కడ వైద్య శిబిరం, బిఎల్ఓ స్లిప్ పంపిణీ పోలింగ్ కేంద్రం లోపల ఉండడం చూసి ఆగ్రహం వ్యక్తం చేసి వెంటనే కేంద్రం బయటకు మార్చాలని అధికారులనుఆదేశించారు.పోలింగ్ సిబ్బందికి మధ్యాహ్న భోజనం, సాయంత్రం స్నాక్స్ అందజేయడంలో లోటు పాట్లు జరగకుండా నిన్నటి రోజు అక్కడక్కడ జరిగిన భోజనలోపాలుజరగకుండాచూసుకోవాలని మున్సిపల్, రెవెన్యూ అధికారులనుఆదేశించారు.పోలింగ్ కేంద్రంలో 100 మీటర్ల వరకు వాహనాలను అనుమతి లేదని వృద్ధులను వికలాంగులను వీల్ చైర్ ద్వారా లోపలికి తీసుకురావాలని, ఫోన్ ఎవ్వరిని అనుమతి లేదని పోలింగ్ స్టేషన్ కి 100 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమలు చేస్తూ గట్టి బందోబస్తు నిర్వహించాలని పోలిస్ అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట ఏసిపి వెంకట్రావు, మున్సిపల్ కమిషనర్ నాగేందర్, తహసిల్దార్ దిలీప్ కుమార్, తదితరులు ఉన్నారు.

## పోలింగ్ బూతులలో ఓటింగ్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ మనుచౌదరి



మల్కాజిగిరి ,ఫిబ్రవరి 11, (విజన్ ఆంధ్ర): బుధవారం జరిగిన మున్సిపల్ ఎన్నికలు సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మనుచౌదరి పోలింగ్ బూతులలో నిర్వహిస్తున్న ఓటింగ్ ప్రక్రియను పరిశీలించారు.సాధారణ ఎన్నికల పరిశీలకులు నిర్మల కాంతి వెస్లీ తో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఆలియాబాదులోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో, మూడుచింతలపల్లి లోని జగ్గన్ గూడ లో గల జిల్లా పరిషత్ హై స్కూల్ లో, ఎల్లంపేట్ మున్సిపాలిటిలోని రాజబొల్లారంలో గల ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ లలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూతులలో నిర్వహిస్తున్న ఓటింగ్ ప్రక్రియను పరిశీలించారు. బూతులలో పోలింగ్ విధానాన్ని పరిశీలించి ఇప్పటివరకు ఎంత మంది ఓటు వేసారని ప్రిసైడింగ్ ఆఫీసర్ ను అడిగి తెలుసు కున్నారు. పోలింగ్ బూతులలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసారా అని అడిగారు. వీల్ ఛైర్, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగాజరిగేలా చూడాలని కలెక్టర్, సంబంధిత అధికారులకు సూచించారు. ఓటు వేయడానికి వీల్ ఛైర్ లో వచ్చిన వృద్దురాలితో మీ పేరు ఏమిటి, ఎంత వయసు అని కలెక్టర్ అడుగగా, తన పేరు కిష్టమ్మ, తన వయసు 65 సంవత్సరాలని ఓటు వేయడానికి వచ్చానని ఆమె తెలిపారు.

## ములుగు లో ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికలు

### స్ట్రాంగ్ రూమ్ భద్రతను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రామ్నాథ్ కేకన్



ములుగు ఫిబ్రవరి 11;విజన్ ఆంధ్ర ప్రతినిధిములుగు జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ కేకన్ సుధీర్ రామనాథ్ విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు.ఎస్పీ స్వయంగా ములుగు పట్టణంలోని అన్ని పోలింగ్ కేంద్రాలను భౌతికంగా సందర్శించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ప్రతి కేంద్రాల్లో అదనపు బందోబస్తు ఏర్పాటు చేసి, ఓటర్లు భయభ్రాంతులకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నారు.ఓటింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూమ్‌కు తరలించడానికి రూట్ మొబైల్ పార్టీలు , ఆర్మ్డ్ ఎస్కార్ట్ బలగాలను ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన భద్రత కల్పించారు. స్ట్రాంగ్ రూమ్ ప్రాంగణంలో ముఖ్య ప్రాంతాల్లో సాయుధ గార్డులు, రూఫ్‌టాప్ ఆర్మ్డ్ పార్టీలు నియమించి 24 గంటల ఓట్ల లెక్కింపు వరకు పహారా ఏర్పాటు చేశారు.

### నిర్మల్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతోందని, మధ్యాహ్నం ఒంటి గంట వరకు జిల్లాలో సగటున 42 శాతం పోలింగ్ నమోదైనట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు




నిర్మల్, ఫిబ్రవరి 11,(విజన్ ఆంధ్రా); బుధవారం భైంసాలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటర్లతో మాట్లాడి కేంద్రాల్లో కల్పించిన సౌకర్యాలపై ఆరా తీశారు. ఓటు వేయడానికి వచ్చిన వారిని అభినందించారు. పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని నిర్మల్, భైంసా, ఖానాపూర్ మున్సిపాలిటీల్లో పోలింగ్ ఉత్సాహంగా కొనసాగుతోందని తెలిపారు. భైంసా మున్సిపాలిటీలో మధ్యాహ్నం ఒంటి గంట వరకు 43 శాతం పోలింగ్ నమోదైనట్లు వెల్లడించారు. భైంసాలో ఏర్పాటు చేసిన గ్రీన్ పోలింగ్ స్టేషన్‌ను కలెక్టర్ ప్రశంసించారు. పర్యావరణ హితంగా, ఆకర్షణీయంగా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్ల సౌకర్యార్థం హెల్ప్‌డెస్క్‌లు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఓటర్ల జాబితాలో పేర్లు వెతికే విషయంలో ఇబ్బందులు ఎదురైతే హెల్ప్‌డెస్క్ సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోలేదని స్పష్టం చేశారు. సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కొనసాగనున్నందున అర్హత కలిగిన ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య పండుగలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.
ఈ తనిఖీలలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ





వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : వనపర్తి జిల్లా పరిధిలోని ఐదు మున్సిపాలిటీలలో బుధవారం ఎన్నికలు జరుగుతుండడంతో, ఆత్మకూరు, అమరచింత మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్న పోలింగ్ కేంద్రాలను వనపర్తి జిల్లా ఎస్పీ సునీత రెడ్డి సందర్శించి పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించడంతో పాటు, ఎన్నికలను సజావుగా జరిగేందుకు పోలీస్ బందోబస్తు ఏర్పాట్లపై ఎస్పీ క్షేత్ర స్థాయిలో పరిశీలించడంతో సంబంధిత పోలింగ్ స్టేషన్ ఇంచార్జ్ అయిన పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు.ఎస్పీ వెంట వనపర్తి డిసిఆర్బి డిఎస్పి, బాలాజీ, ఆత్మకూరు సీఐ, శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, సిసిఎస్ సీఐ, అశోక్ కుమార్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఆత్మకూరు ఎస్సై, జయన్న, అమరచింత ఎస్సై, స్వాతి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# గజ్వేల్ లో జరుగుతున్న మునిసిపల్ ఎలక్షన్ ఓటింగ్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి11 ఫిబ్రవరి గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ లో మహతి విద్యనికేతన్ హై స్కూల్, బి ఎం ఆర్ డిగ్రీ కళాశాల,లి మైనారిటీ వెల్ఫేర్ కంప్యూటర్ సెంటర్ మరియు సెట్విన్ శిక్షణ సంస్థ, ప్రాథమిక పాఠశాల హరిజనవాడ లోనీ పోలింగ్ స్టేషన్ లలో ఓటింగ్ నరళిని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలోపరిశీలించారుఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ.జిల్లాలో దుబ్బాక, గజ్వేల్, చేర్యాల, హుస్నాబాద్మున్సిపాలిటీలలో 72 వార్డులలో 176 పోలింగ్ కేంద్రం లలో ఓటింగ్ సరళి ప్రశాంత వాతావరణం సజావుగా సాగుతుందని తెలిపారు.సాయంత్రం 5 లోపల పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు మాత్రమే ఓటు హక్కు వినియోగించుకునే అనుమతి కల్పించాలని 5 దాటకగేట్లుమూసివేయాలని తెలిపారు.ఓటింగ్ సరళి ముగిసిన తర్వాత స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమావళి ప్రకారం ప్రతిదీ చెక్ చేసుకుని బ్యాలెట్ బాక్స్ లాక్ వేసి సీల్ వేసి రూట్ ఆఫీసర్ ద్వారా పోలీస్ ఎస్కార్ట్ ద్వారానే రిసెప్షన్ సెంటర్ కి వెళ్ళాలని తెలిపారు.రిసెప్షన్ సెంటర్ లో అన్ని అరేంజ్మెంట్ లు చూసుకుని బ్యాలెట్ బాక్స్ లను స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరచాలని తెలిపారు. పోలింగ్ సిబ్బంది అందరికీ రాత్రి భోజనసదుపాయాల్లో ఎలాంటి లోటు రాకుండ చూసుకోవాలని అలాగే వారు వారి స్వగృహాలకు వెళ్లడానికి ఆయా రూట్ ల వారిగా బస్సు సౌకర్యం అందించాలనిఅధికారులనుఆదేశించారు.కలెక్టర్ వెంట ఆర్డీవో చంద్రకళ, మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్, తహసిల్దార్ శ్రావణ్, పోలీస్ తదితరులు ఉన్నారు.

# రూ.168 కోట్లతోనేరేడ్‌మెట్ డివిజన్ అభివృద్ధి చేశా

### డివిజన్ సమగ్రాభివృద్ధికి ఎల్లవేళలా సహకారం: కార్పొరేటర్ కొతపల్లి మీనా ఉపేందర్ రెడ్డి

మల్కాజిగిరి, ఫిబ్రవరి 11, (విజన్ ఆంధ): నేరేడ్‌మెట్ 136వ డివిజన్ అభివృద్ధికి ఎంతో కృషి చేశానని కార్పొరేటర్ కొతపల్లి మీనా ఉపేందర్ రెడ్డి అన్నారు. ఐదు సంవత్సరాల పదవీకాలం పూర్తయిన సందర్భంగా బుధవారం ఆమె ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఐదేళ్లలో తను చేసిన అభివృద్ధి కార్యక్రమాలను చెప్పారు. తన పదవీ కాలంలో నేరేడ్‌మెట్, యాప్రాల్ ప్రాంతాల అభివృద్ధి చరిత్రలో ఒక స్వర్ణయుగంగా నిలిచిపోతుందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో రూ.168 కోట్ల అభివృద్ధి పనులు పూర్తి చేశానన్నారు. ముఖ్యంగా రోడ్లు, డ్రైనేజీలు, థీమ్ పార్కులు, కమ్యూనిటీ హాల్స్, శ్మశానవాటికలు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాలకు రూ.108 కోట్ల ఖర్చు పెట్టానన్నారు. అలాగే రూ.53 కోట్లతో బాక్స్ డ్రెయిన్స్ నిర్మాణ పనులు చేపట్టానని చెప్పారు. యాప్రాల్‌లో నాగిరెడ్డి చెరువు నుండి కాప్రా చెరువు వరకు రూ.43 కోట్లు, ఎంప్లాయిస్ కాలనీ -- రూ.6 కోట్లు, అందాల్ హోమ్స్ -- రూ.2 కోట్లు, బ్యాంక్ కాలనీ -- రూ.3 కోట్లు,ఆర్‌కేపురం చెరువు సుందరీకరణకు రూ.6 కోట్లు, నేరేడ్‌మెట్ ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌కు రూ.1 కోటి, భద్రత కోసం రూ.30 లక్షలతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. అలాగే, ఎంపీ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో డివిజన్ పరిధి లో దాదాపు రూ 4.16 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టానని చెప్పారు. ముఖ్యంగా అమ్మగూడ శ్మశానవాటిక అభివృద్ధి, పలు కాలనీలలో కొత్త బోర్‌వెల్స్, సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు



చేపట్టడం జరిగిందన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు పరిమితం చేశానని, ఆ తర్వాత ప్రతి కాలనీ మనదే, ప్రతి ప్రజా సమస్య మనదే అని బాధ్యతతో పని చేశానని చెప్పారు. పార్టీ భేదాలు లేకుండా ప్రతి కాలనీకి సమానంగా అభివృద్ధి చేశానన్నారు. డివిజన్‌లోని సగానికి పైగా కాలనీల్లో 100% మౌలిక వసతులు కల్పించానని, మొత్తం మీద 60--70% పనులు పూర్తయ్యాయన్నా రు. మిగిలిన పనులు కూడా త్వరలో పూర్తి చేస్తానని చెప్పారు. ఇంకా రూ.15--20 కోట్ల కొత్త ప్రతిపాదనలను జీహెచ్‌ఎంసీ కమిషనర్ కర్ణన్, జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ లకు అందజేశానని చెప్పారు. అభివృద్ధి ఆగదు నిరంతరం ఇది కొనసాగుతుందని, ఈ 5 సంవత్సరాలు నాకు అండగా నిలిచిన ప్రతి కాలనీ అధ్య క్షుడు, సభ్యుడు, అధికార యంత్రాంగానికి, మీడియా మిత్రులకు, ప్రజలందరికీ ఆమె హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# 10 గుంటల స్థలం కోసం అత్తను కడతేర్చిన కర్కోటక అల్లుడు అల్లుడు చేతిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్న మామ

### అన్న ఆస్తికోసం తమ్ముడు తపన.

### క్షణకావేశానికి మూడు కుటుంబాలు బలి

జూలూరుపాడు ఫిబ్రవరి 12 ( విజన్ ఆంధ్ర)జూలూరుపాడు మండలం బేతాళ పాడు గ్రామ లో టాఖ్య తండాలో ఒక హృదయ విధారకమైన ఘటన చోటు చేసుకుంది. ధరావత్ రామదాసు కౌసల్య దంపతుల కుమార్తె లక్ష్మి ని మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం సీతంపేట గ్రామం మంగ్లీ తండా లో గల బానోతు రాములు కొడుకు బానోతు రాజేష్ కు వివాహమైంది అన్యోన్యంగా ఉంటున్న ఆ దంపతులకు ఇద్దరు పిల్లలు పాప బాబు కొద్దిరోజుల క్రితం నిందితుడు రాజేష్ అన్న రమేష్ కు రెండవ భార్యగా బేతాళ పాడు టాక్య తండా కు చెందిన ఒక మహిళను రాజేష్ అత్త మామ సంబంధం కుదిరించారు. రెండో భారీగా వెళ్తున్న మహిళకు కనీస భరోసా నిమిత్తం రాజేష్ తండ్రి పేరు న ఉన్న ఆస్తిని 10 గుంతల స్థలం రాసి ఇవ్వాలని కోరగా దానికి నిరాకరించిన రాజేష్ తన అత్తమామలను ఆ సంబంధం వద్దు అని మందలించాడు. ఇరు వర్గాలకు ఇష్టమైన సంబంధం వద్దని చెప్పలేక ధరావత్ రామదాసు కౌసల్య 10 గుంటల అగ్రిమెంట్ భరోసా మీద ఎట్టికేలకు ఫిబ్రవరి 8 న పెళ్లి చేశారు. ఇది మనసులో ఉంచుకున్న రాజేష్ అత్తమామలను చంపాలని నిర్ణయం తీసుకున్నాడు. పెళ్లి సందడి లో ఉన్న అత్తమామలను మూడవరోజు రాత్రికి ఎలాగైనా చంపాలని నిర్ణయం తీసుకొని అత్తమామలను నమ్మించి బాగా మద్యం తాగించాడు. మద్యం మత్తులో ఉన్న అత్తమామలకు నిద్ర పట్టిన



విషయం తెలుసుకున్న నిందితుడు రాజేష్ విద్యుత్ షాకు ఇచ్చి అత్త కౌసల్యను చంపేశాడు మామకు కరెంట్ షాక్ ఇవ్వగా అపస్మారక స్థితిలోకి వెళ్లాడు ఇంతలో అతను అన్న రమేష్ భార్య రాజేష్ భార్య నిద్రలో నుంచి తేరుకొని కేకలు వేయగా వారిని ఇంట్లో ఉన్న చాకుతో దాడి చేసి నిందితుడు అన్న భార్య లక్ష్మి చిన్నపాటి గాయాలతో బయటపడ గా అన్న రమేష్ రెండు వ భార్యకు ముక్కుపై గాయాలయ్యాయి. అప్రమత్తమైన చుట్టుప్రక్కల జనాల్ని చూసి నిందితుడు బయటకు వెళ్లిపోయాడు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా అపస్మారక స్థితిలో ఉన్న ధరావత్ రామదాసు ను ఆసుపత్రికి పంపి గార్ల పోలీస్ స్టేషన్ లో కేసు ఫైల్ చేసి ధరావత్ కౌసల్య శవాన్ని మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పంచనామా చేసి ధరావత్ కౌసల్య స్వగ్రామం భద్రాద్రి జిల్లా జూలూరుపాడు మండలం బేతాళ పాడు గ్రామ నికి ప్రభుత్వ వాహనంలో తరలించారు. ఇంతటి జాతకానికి పాల్పడ్డ నిందితుడిని చట్టపరమైన కఠిన గారా శిక్ష విధించి ధరావత్ రామదాసు కుటుంబానికి న్యాయం చేయవలసిందిగా బేతాళపాడు ప్రజలు కోరారు.

# మూడు కార్పోరేషన్లుగా హైదరాబాద్

### జలమండ పరిధి విస్తరిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులుజీహెచ్‌ఎంసీ కమిషనర్‌గా ఆర్వీ కర్ణన్


హైదరాబాద్, : జలమండలి పరిధిని విస్తరిస్తూ తెలంగాణ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. జీహెచ్‌ఎంసీతో పాటు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(సీఎంసీ), మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్(ఎంఎంసీ)గా విభజించింది. ఈ క్రమంలోనే మూడు కార్పొరేషన్లకు కమిషనర్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జీహెచ్‌ఎంసీ కమిషనర్‌గా ఆర్వీ కర్ణన్ కొనసాగుతుండగా.. సైబరాబాద్‌కు శ్రీజన, మల్కాజ్‌గిరి వినయ్ కృష్ణారెడ్డిలను రాష్ట్ర సర్కార్ నియమించింది. కాగా.. ఓఆర్ఆర్ పరిధిలో నీటి సరఫరా, సివరేజ్ నిర్వహణను జీహెచ్‌ఎంసీ నుంచి జలమండలికి బదిలీ చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. నీటి సరఫరా, మురుగు వ్యవస్థలతో పాటు సంబంధిత మౌలిక వసతుల అభివృద్ధిని కూడా జలమండలి చేపట్టనుంది. నీటి సరఫరా, మురుగు వ్యవస్థలతో పాటు సంబంధిత మౌలిక వసతుల అభివృద్ధి కూడా చేపట్టనుంది. మల్కాజ్‌గిరి జలమండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఎస్.పంకజ, హైదరాబాద్ ఈడీగా సామ్రాట్ అశోక్, సైబరాబాద్ ఈడీగా ఎం.సంతోష్, లోక్‌భవన్ జాయింట్ సెక్రటరీగా కె.శశి కిరణాచారిలను రాష్ట్ర సర్కార్ నియమించింది. అలాగే.. కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్ జోన్‌లతో కలిపి సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌గా ఏర్పాటు చేసింది. ఎల్బీ నగర్, ఉప్పల్, మల్కాజిగిరి జోన్ ప్రాంతాలతో మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయగా.. సికింద్రాబాద్, ఖైరతాబాద్, గోల్కొండ, చార్మినార్, రాజేంద్రనగర్, శంషాబాద్ జోన్‌లతో జీహెచ్‌ఎంసీని విభజించింది. ప్రస్తుతం 1450 చదరపు కిలోమీటర్ల మేర మంచినీటి సరఫరాతో పాటు 650 చ.కి.మీ.ల మేర సివరేజ్ నిర్వహణ చేస్తున్న జలమండలి.. ఇక నుంచి 2,053 చ.కి.మీ. మేర మంచినీటి సరఫరాతో పాటూ సివరేజ్ నిర్వహణ చూడనుంది. కొత్తగా అవసరమైన ప్రాంతాల్లో సీవరేజ్ ట్రీట్మెంట్ ఎ÷-లాంట్లు నిర్మించేందుకు జలమండలి చర్యలు తీసుకోనుంది. జీహెచ్‌ఎంసీని మొత్తం 6 జోన్లు, 30 సర్కిళ్లు, 150 వార్డులుగా ప్రభుత్వం విభజించింది.

## దుబ్బాక మున్సిపల్ ఓటింగ్ జరుగుతున్న కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి 11 ఫిబ్రవరి సిద్దిపేట జిల్లా కేంద్రంలో గలదుబ్బాకమున్సిపాలిటీలోనీ టిటిడి కళ్యాణ మండపం దగ్గర మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల మరియు జూనియర్ కళాశాలలోనీ పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.ఓటింగ్ సరళి ముగిసిన తర్వాత స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమావళి ప్రకారం ప్రతిదీ చెక్ చేసుకుని బ్యాలెట్ బాక్స్ లాక్ వేసి సీల్ వేసి ఏ ఒక్క మెటీరియల్ కూడా మర్చిపోకూడదుసూచించారు. జోనల్ రూట్ ఆఫీసర్ ద్వారా మీకు కేటాయించిన వాహనం పోలీస్ ఎస్కార్ట్ ద్వారానే రిసెప్షన్ సెంటర్ కివెళ్ళాలని తెలిపారు.రిసెప్షన్ సెంటర్ లో అన్ని అరేంజ్మెంట్ లు చూసుకుని బ్యాలెట్ బాక్స్ లను స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరచాలని తెలిపారు. పోలింగ్ సిబ్బంది అందరికీ రాత్రి భోజనసదుపాయాల్లో ఎలాంటి లోటు రాకుండ చూసుకోవాలని అలాగే వారు వారి స్వగృహాలకు వెళ్లడానికి ఆయా రూట్ ల వారిగా బస్సు సౌకర్యం కల్పించాలని మున్సిపల్ కమిషనర్నుఆదేశించారు.కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు తదితరులు ఉన్నారు.

# ఓటమి భయంతో బీజేపీ కార్యకర్తలపై దాడి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11 (విజన్ఆంధ్ర)కామారెడ్డి జిల్లా కేంద్రంలోని 9 వార్డులో వి ఆర్ కె కళాశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ స్టేషన్ వద్ద బిజెపి, కాంగ్రెస్ నాయకుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. దొంగ ఓటు వేయటానికి వచ్చిన వారిని అడ్డుకున్నందుకు బీజేపీ కార్యకర్తలపై, కాంగ్రెస్ నాయకులు ప్రత్యక్ష దాడి చేయటం జరిగిందని. ముగ్గురు బీజేపీ కార్యకర్తలకు తీవ్ర గాయాలయ్యాయిఅని ఓడిపోతామన్న భయంతోనే దాడి చేసినట్లు బిజెపి అభ్యర్థి నరేందర్ రెడ్డి విమర్శించారు. పోలీసులు చేరుకొని ఘర్షణ నివారించి ప్రశాంత వాతావరణం లో పోలింగ్ నిర్వహించారు.

# ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికలు


సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11 సిద్దిపేట జిల్లా కేంద్రంలో గల దుబ్బాక మున్సిపల్ చేర్యాల మున్సిపాలిటీ తో పాటుగా గజ్వేల్ మున్సిపాలిటీ యొక్క ఎన్నికలు ప్రచారంలో కొంత కొన్ని ఊహించని సంఘటనలు జరిగిన కొన్ని ఘర్షణలు జరిగిన మొత్తానికి ఇటు పోలీస్ యంత్రాంగం అటు ఎలక్షన్ కమిషన్ ప్రశాంతంగా మూయడంతో ఊపిరి పీల్చుకున్నారు అని చెప్పుకోవచ్చు. గజ్వేల్ సంఘటన ఇటు కాంగ్రెస్ అటు తెలంగాణ గులాబీ మధ్యన తారతమ్యాలు ఆకాశం చేరడంతో ఏం జరుగుతుందో అన్న ఊహాగానాలు ఓటర్లలో ఒకరకమైనభయభ్రాంతులను కలిగినప్పటికీ ప్రశాంతంగా జిల్లాలో ఎన్నికలు ముగిసిన మొత్తం మీద 95% వరకు ఓట్లు పోలైన సరణి చూస్తే ఓటర్లు అందరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారుచెప్పుకోవచ్చు విచ్చలవిడిగా మద్యం డబ్బులు పంపిణీ మధ్యన కొనసాగిన ఎలక్షన్లు ఫలితాలు ఎటువైపు ఉంటాయో వేచి చూడాల్సిందే

# కూలీలకు ఉపాధి హామీ పై ఆశ యువతకు క్రీడలపై ఆశయం

### అనంతరం సర్పంచ్ కొర్సా రమేష్

### ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



జూలూరుపాడు ఫిబ్రవరి 12 (విజన్ ఆంధ్ర) జూలూరుపాడు మండల పరిధిలో అనంతరం గ్రామ సర్పంచ్ బ్రతకలేని ఒక ఆశ ఇలా బ్రతకాలి అన్న దానికి ఒక ఆశయం అన్నట్లు ఒక ప్రక్క రోజువారి కూలీల పంటలు సరిగ్గా లేకపోవడంతో వ్యవసాయ కూలీలకు పనులు లేకపోవడంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామ ప్రజలకు కనీస అవసరాలకు ఉపయోగపడతాయి అని ఉపాధి హామీ పై మరోపక్క ఎంతోమంది యువతి యువకులు చదివిన చదువులకు ఉద్యోగాలు దొరకక క్రీడలపై ఆసక్తికరమైన ఆలోచనలు ఉన్నారు దాన్ని దృష్టిలో ఉంచుకొని అనంతరం సర్పంచ్ రమేష్ క్రీడలపై శ్రద్ధ చూపిన సర్పంచ్ రమేష్ ఉపాధి హామీ కూలీలకు ఉపయోగపడు పనిముట్లను అందజేశారు . క్రీడలు పై ఆసక్తి ఉన్న యువత గ్రామస్థాయి నుండి మండల జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయి క్రీడలలో అనంతరం యువత ముందుకు వెళ్లాలని సదుద్దేశంతో అనంతరం గ్రామ క్రీడా ప్రాంగణాన్ని శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుంజ రవికుమార్ పంచాయతీ కార్యదర్శి శైలజ ఫీల్డ్ అసిస్టెంట్ నాగమణి ఉపాధి హామీ కూలీలు అనంతరం యువత యువకులు పాల్గొన్నారు.

# కామారెడ్డి 9వ వార్డులో దొంగ ఓట్ల కలకలం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11 (విజన్ ఆంధ్ర)కామారెడ్డి పట్టణంలో దొంగ ఓట్లు కలకలం సృష్టించాయి. పట్టణంలోని 8వ వార్డులో ఓ వ్యక్తి దొంగ ఓటు వేయడానికి వచ్చాడని అతన్ని పట్టుకుని బయటకు పంపించారు. 9వ వార్డులో దొంగ ఓట్లు వేస్తున్నారన్న సమాచారంతో బీజేపీ నాయకుల నిఘా పెట్టారు. దేవునిపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి దేవునిపల్లిలో ఓటు వినియోగించుకుని 9వ వార్డులో ఓటు వేయడానికి రావడంతో బీజేపీ అభ్యర్థి నరేందర్ రెడ్డి అతడిని పట్టుకున్నాడు. దాంతో కాంగ్రెస్, బీజేపీ నాయకుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ క్రమంలో ఇరువర్గాల దాడిలో పలువురికి గాయాలయ్యాయి. బీజేపీ కార్యకర్త తలకు బలమైన గాయం కావడంతో రక్తస్రావం అయింది. దాంతో ఇరువర్గాలు ఒకరిపై ఒకరు దాడి చేసుకోవడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఏఎస్పీ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో కామారెడ్డి పట్టణ, రూరల్ సీఐలు నరహరి, రామన్ చేరుకుని ఇరువర్గాలను చెదరగొట్టారు. గాయపడిన బీజేపీ కార్యకర్తను జీజీహెచ్?కు తరలించి చికిత్స అందించారు. ఈ సందర్భంగా బీజేపీ అభ్యర్థి మాట్లాడుతూ.. 9వ వార్డులో తిమ్మక్ పల్లి, కోటాల్ పల్లి, దేవునిపల్లి గ్రామాల నుంచి సుమారు 150 మందిని ఓటరు స్టులో చేర్చారని, వారందరితో దొంగ ఓట్లు వేయించడానికి ప్రయత్నించారని ఆరోపించారు.

## మాజీ కౌన్సిలర్ చుక్క రాజు తండ్రి మృతి

### బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి :వనపర్తి పట్టణం ఒకటవ వార్డుకు చెందిన మాజీ కౌన్సిలర్, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ తరపున కౌన్సిలర్ గా పోటీలో ఉన్న చుక్కరాజు తండ్రి చుక్క సత్యం బుధవారం ఉదయం 6 గంటల ప్రాంతంలో ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి వెంటనే ఆ బాధ్యత కుటుంబాన్ని పరామర్శించారు. చుక్క సత్యం మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఉదయం వరకు బాగానే ఉన్నారని ఎన్నికల్లో నిలబడ్డ తన కొడుకును రాజును ఈరోజు పోలింగ్ ఉండడంతో ఆశీర్వదించి పంపారని, అనంతరం గుండెల్లో ఏదో దడగా ఉందని చెప్పడంతో కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించిన ఫలితం దక్కలేదని వారు వాపోయారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చుక్క సత్యం మృతి అందరికీ ఆవేదన కలిగించే విషయమేనని అయినా విధిరాతను ఎవరు తప్పించుకోలేరని రాజు కుటుంబానికి తాను అండగా ఉన్నానని ఇకపై ఉ ంటానని ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వారికి ఆదిత్య, మైనార్టీ నాయకులు రహీం, రఫీ, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి కృష్ణ, లక్కాకుల సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయి చరణ్ రెడ్డి, దేవన నాయుడ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రశాంతంగా కొనసాగిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 11,(విజన్ ఆంధ్ర)2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా జిల్లాలోని 1 మున్సిపల్ కార్పొరేషన్, 4 మున్సిపాలిటీలలో నిర్వహించిన పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ ద్వారా మున్సిపాలిటీలలో కొనసాగుతున్న ఓటింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు. అనంతరం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని రామకృష్ణాపూర్ ప్రాంతంలో గల అల్ఫోన్సా ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు చేపట్టడం జరిగిందని, ఈ క్రమంలో అర్హులైన ఓటర్లు నిర్ణీత సమయంలోగా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా బూత్ స్థాయి ఏజెంట్లు కృషి చేయాలని సూచించారు. సాయంత్రం 5 గంటల లోపు పోలింగ్ కేంద్రం గేటు మూసివేసి, లోపల ఉన్నవారికి ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవకాశం కల్పించాలని తెలిపారు. జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో 60 డివిజన్లకు గాను 265 పోలింగ్ కేంద్రాలు, బెల్లంపల్లి మున్సిపాలిటీలో 34 వార్డులకు గాను 68 పోలింగ్ కేంద్రాలు, చెన్నూర్ మున్సిపాలిటీలో 18 వార్డులకు గాను 36 పోలింగ్ కేంద్రాలు, క్యాతనపల్లి మున్సిపాలిటీలో 22 వార్డులకు 45 పోలింగ్ కేంద్రాలు, లక్షెట్టిపేట మున్సిపాలిటీలో 15 వార్డులకు గాను 30 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల విధులు కేటాయించబడిన సర్వీస్ ఓటర్లు తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు జోనల్, నోడల్ అధికారులు, పి.ఓ.లు, ఎ.పి.ఓ.లు, ఓ.పి.ఓ.లు, వీడియో, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందాలు, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ, మీడియా సెల్, ఇతర ఎన్నికల సంబంధిత సిబ్బందిని నియమించి, అధికారులు, సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించి, ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో 800 మంది ఓటర్లకు మించకుండా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడంతో ప్రజలకు అవసరమైన త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. పోలింగ్ రోజు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భద్రతా చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతం

**సజావుగా మున్సిపల్ ఎన్నికలు**
**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**
**పోలింగ్ కేంద్రాల సందర్శన**
**ఓటు హక్కు వినియోగించుకున్న కలెక్టర్**
**వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ పర్యవేక్షణ**
**కౌంటింగ్ కేంద్రం ఏర్పాట్ల పరిశీలన**



కరీంనగర్ జిల్లా ప్రతినిధి 11 (విజన్ ఆంధ్ర)రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు-2026 లో భాగంగా కరీంనగర్ జిల్లాలోని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్, హుజూరాబాద్, జమ్మికుంట, చొప్పదండి, మున్సిపాలిటీలకు బుధవారం నిర్వహించిన పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. కరీంనగర్ మున్సిపల్ కార్యాలయంలోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా ఎన్నికల సరళని పర్యవేక్షించారు. వెబ్ కాస్టింగ్ ద్వారా కలెక్టరేట్ నుండి ఎన్నికల తీరును పరిశీలిస్తూ అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కౌంటింగ్ ప్రక్రియ కోసం ఎస్.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన కౌంటింగ్ సెంటర్ ను పరిశీలించారు. బుధవారం కరీంనగర్ లోని రోడ్లు భవనాల శాఖ ఎస్ ఈ కార్యాలయం, జ్యోతినగర్ లోని ఎస్సార్ ఉన్నత పాఠశాల పోలింగ్ స్టేషన్లను కలెక్టర్ సందర్శించారు. సెయింట్ ఆల్ఫోన్స్ హై స్కూల్లో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ స్టేషన్ ను పరిశీలించారు. ఈ కేంద్రంలో ఓటు వేసేందుకు వచ్చిన వారికి మొక్కలు అందజేశారు. పోలింగ్ నిర్వహణను, ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. పోలింగ్ స్టేషన్ ఆవరణలో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను పరిశీలించారు. ఓటరు జాబితాలో ఓటర్ల క్రమ సంఖ్య సరిచూసుకొని ఓటింగ్ ప్రక్రియను నిర్వహించాలని ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. డివిజన్ పరిధిలో ఓటర్ల సంఖ్య, అప్పటి వరకు నమోదైన పోలింగ్ శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ శాతం ఎప్పటికప్పుడు నిర్దేశిత ఫార్మాట్లో నమోదు చేయాలనీ, ఆన్లైన్లో నివేదికలు సమర్పించాలని రిటర్నింగ్ అధికారిని ఆదేశించారు. సాయంత్రం 5 గంటల్లోపు పోలింగ్ కేంద్రం ఆవరణలో ఓటు వేసేందుకు క్యూలో ఉన్న వారందరికీ ఓటు సద్వినియోగం చేసుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు.**ఓటు హక్కు వినియోగించుకున్న కలెక్టర్**రోడ్లు భవనాల శాఖ ఎస్ ఈ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ లొకేషన్ లో ఉన్న పలు పోలింగ్ స్టేషన్లను సందర్శించి ఎన్నికల ప్రక్రియను పరిశీలించారు.

**వెబ్ కాస్టింగ్ ద్వారా ఎన్నికల సరళి పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ సరళిని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించారు. జిల్లాలోని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్, చొప్పదండి, జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపాలిటీలకు పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో అన్ని పోలింగ్ స్టేషన్లలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ స్క్రీన్ ల ద్వారా జిల్లా ఎన్నికల అధికారి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించారు. రిటర్నింగ్ అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల ప్రక్రియను పరిశీలించారు. గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల ఆవరణలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలు ద్వారా అక్కడి పరిస్థితిని సమీక్షించారు.**కౌంటింగ్ కేంద్రం పరిశీలన.**మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సజావుగా ముగియడంతో ఈనెల 13న జరిగే కౌంటింగ్ ప్రక్రియ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి పరిశీలించారు. ఎస్.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన కౌంటింగ్ హాల్ పరిశీలించి పలు సూచనలు చేశారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనల ప్రకారం కౌంటింగ్ ప్రక్రియను నిర్వహించాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు ఓట్ల లెక్కింపు వివరాలను నిర్దిష్ట ఫార్మాట్లో నమోదు చేయాలని అన్నారు. కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు.

# మున్సిపల్ ఎన్నికలపై ప్రత్యేక పోలీస్ నిఘా

**ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికలు - ఎస్పి రాజేష్ చంద్ర**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11 (విజన్ఆంధ్ర)మున్సిపల్ ఎలక్షన్ సరళి, పోలీసు బందోబస్తు ఏర్పాట్లను ఎస్పీ రాజేష్ చంద్ర పరిశీలించారు.జిల్లాలో అడపదడప ఘటన మినహా జిల్లాలో పోలింగ్ ప్రశాంతంగా జరిగిందన్నారు.ఎన్నికలు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ అధికారులు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.పోలింగ్ కేంద్రాలు కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించారు మున్సిపల్ ఎన్నికల సందర్భంగా, కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, బిచ్కుంద,పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సరళిని అక్కడ భద్రతా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. ఆయన కామారెడ్డి పట్టణంలోని డ్రైవర్స్ కాలనీ, హరిజనవాడ, గొల్లవాడ, జెడ్పిహెచ్ఎస్ బాలుర హై స్కూల్, ఎంపీపీ ఎస్ ఆర్బీ నగర్, జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్--దేవున్పల్లి, ఎంపీపీ ఎస్ ఎన్జీవో కాలనీ, లింగాపూర్ జడ్.పి.హెచ్.ఎస్, పంచముఖి హనుమాన్ ఎం యు పి ఎస్ కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. కామారెడ్డి జిల్లా కలెక్టర్తో కలిసి ఎల్లారెడ్డి బాన్సువాడ పోలింగ్ కేంద్రాలు కౌంటింగ్ సెంటర్లను పరిశీలించారు.ప్రతి పోలింగ్ కేంద్రంలో పోలీసుల పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల పరిధిలో 163 బి ఎల్ ఎస్ ఎస్ (144 సెక్షన్) అమలులో ఉంది, ఐదుగురికి పైగా గుంపులుగా చేరడం పూర్తిగా నిషేధించబడింది. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ప్రత్యేక పోలీస్ నిఘా కొనసాగుతుంది ప్రతి సిబ్బంది ఓటర్లతో మర్యాదపూర్వకంగా మాట్లాడుతూ సమర్థంగా వ్యవహరించాలి అని సూచించారు.ఎస్పీ చట్ట ఉల్లంఘనలకు, బెదిరింపులు, ప్రలోభాలు గందరగోళం సృష్టించే ప్రయత్నాలకు ఎలాంటి తావు లేదని, అవసరమైతే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని స్పష్టంగా చేశారు. ఎస్పీ ఓటర్లను భయభ్రాంతుల్లేని, స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించడానికి ప్రోత్సహిస్తూ, పోలీస్ శాఖ పూర్తి స్థాయి భద్రతను కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు పోలీస్ శాఖకు సహకారం అందిస్తూ, ప్రజాస్వామ్య పండుగను ప్రశాంతంగా, గౌరవప్రదంగా ముగించేందుకు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి అడ్మిన్ కె నర్సింహారెడ్డి కామారెడ్డి ఎ ఎస్ పి బి చైతన్య రెడ్డి, కామారెడ్డి పట్టణ సీఐ నరహరి, రూరల్ సీఐ రామన్, ఎల్లారెడ్డి డిఎస్పీ వైఎస్ శ్రీనివాసరావు, ఎస్హెచ్ఓ మహేష్, బాన్సువాడ ఎస్హెచ్ఓ శ్రీధర్, సిఐలు ఎస్ఐలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికలు

**జిల్లా ఎన్నికల అథారిటీ,**
**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**
**పోలీసు బందోబస్తు నడుమ పోలైన**
**ఓట్లను స్ట్రాంగ్ రూములకు తరలింపు**



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి :వనపర్తి జిల్లాలోని వనపర్తి, పెబ్బేరు, కొత్తకోట, ఆత్మకూరు, అమరచింత 5 మున్సిపాలిటీలకు బుధవారం పోలింగ్ ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. వనపర్తి, పెబ్బేరు, కొత్తకోట, ఆత్మకూరు, అమరచింత 5 మున్సిపాలిటీల్లో మొత్తం కలిపిహా88,738హాఓట్లు పోల్ కాగా, 75.56% వోటింగ్ పర్సంటేజీ నమోదయిందని కలెక్టర్ తెలిపారు. కాగా, మున్సిపాలిటీ వారీగా చూసుకుంటే వనపర్తిలో 45,904 ఓట్లు పోల్ కాగాహా71.51%, కొత్తకోటలో 14,319, ఓట్లు పోల్ కాగా 78.71% పెబ్బేరు లో 11,912 ఓట్లు పోల్ కాగాహా83.11%, ఆత్మకూరు లో 8958 ఓట్లు పోల్ కాగాహా7736% , అమరచింత 7645 ఓట్లు పోల్ కాగాహాహా83.58% నమోదైనట్లు తెలిపారు. బుధవారంహాఉదయం 7 గంటల నుండి ప్రారంభమయి సాయంత్రం 5.00 గంట వరకు జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల పోలింగ్ తీరును కలెక్టరేట్లోని సమావేశం మందిరం నుండి వెబ్ కాస్టింగ్ ద్వారా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, సాధారణ ఎన్నికల పరిశీలకులు లక్ష్మి బాయి, వ్యయ పరిశీలకులు శ్రీనివాస్ తో కలిసి పర్యవేక్షించారు.హాఅంతకుముందు కలెక్టర్ పోలింగ్ ప్రారంభమైన వెంటనే వనపర్తి మున్సిపాలిటీలోని తొమ్మిదవ వార్డు మర్రికుంట పరిధిలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రానికి చేరుకొని వరుసలో నిలబడి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా, కలెక్టర్ వనపర్తి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన 23, 15 వ వార్డు, హరిజనవాడ జిల్లా పరిషత్ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన 19, 21వ వార్డు లోని పోలింగ్ కేంద్రాలని సందర్శించి సరళిని పరిశీలించారు. హామర్రికుంట మోడల్ పోలింగ్ కేంద్రం వద్దహాహామీడియాతో మాట్లాడిన కలెక్టర్ ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలనిహాతెలియజేశారు. పోలింగ్ నేపథ్యంలో పోలీస్ శాఖ ద్వారా కట్టుదిట్టమైన శాంతిభద్రతలు అమలు చేసినట్టు తెలిపారు. పోలైన ఓట్లను పకడ్బందీ పోలీసు బందోబస్తు నడుమ స్ట్రాంగ్ రూములకు తరలిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. హావివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# "కార్మిక, పెన్షనర్ల వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

## ఈ నెల 12 వ తేదీ జరగనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి



మల్కాజిగిరి, ఫిబ్రవరి 11, (విజన్ ఆంధ్ర): ఈ నెల 12 వ తేదీ దేశవ్యాప్తంగా అనేక కార్మిక, కర్షక, ఉద్యోగ, పెన్షన్ సంఘాల నాయకత్వంలో జరగబోయే సార్వత్రికసమ్మెను విజయవంతం చేయాలనివివిధ కార్మిక, ప్రజాసంఘాల నాయకులు పిలుపు నిచ్చారు. బుధవారం నేరేడుమెట్ లోని అంబేద్కర్ భవన్ లో సి. ఐ. టీ. యు., ఏ. ఐ. టి. యు. సి., టి. ఎన్. టి. యు. సి., హెచ్. ఎం. ఎస్., బి. ఎస్. పీ., "టాప్రా" (తెలంగాణ అల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్) తదితర కార్మిక, ఉ ద్యోగ, పెన్షనర్ సంఘాల ఐక్య వేదిక నాయకులు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కార్మిక, పెన్షనర్ల వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలనే డిమాండ్ తో 12 వ తేదీ సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు.రేపు ఉదయం 10 గం. లకు ఆనంద్ బాగ్ చౌరాస్తా నుంచి ప్రారంభమై మల్కాజిగిరి చౌరాస్తా వరకు ర్యాలీ, అనంతరం సమావేశం ఉంటుందని వారు తెలిపారు. కార్మికులను బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోడ్స్ ను కేంద్ర ప్రభుత్వం చట్టంగా మార్చిందని, ఇది కార్మికుల మౌలిక హక్కులకు ప్రమాదకరమని అన్నారు.టాప్రా మల్కాజిగిరి ఏరియా కమిటీ ప్రధాన కార్యదర్శి, ఐక్య వేదిక కన్వీనర్ జి. ఆర్. విజయ్ కుమార్ మాట్లు తూ కేంద్ర ప్రభుత్వం కార్మిక, కర్షక, ఉద్యోగ, పెన్షనర్ల వ్యతిరేక చట్టాలను చేస్తూ, ఆయా రంగాల పౌరులను భయభ్రాంతులకు గురిచేస్తున్నదన్నారు. కార్మికులకు సంబంధించి 29 రకాల చట్టాలను మార్చి నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చిందన్నారు. దీనివల్ల కార్మికుల తమ మౌలిక హక్కులైన పని గంటలలో, పని ప్రదేశాలలో లభించే సౌకర్యాలలో, రక్షణలో, సంక్షేమం లో ఇబ్బందులకు గురౌతారని, వారి భవిష్యత్తు ఆగమ్యగోచరంగా తయార వుతుందని విమర్శించారు. ఇప్పటికే అనేక లక్షలమంది ఈ. పీ. ఎస్. పెన్షనర్లు నెలకు కేవలం వెయ్యి రూపాయల కనీస పెన్షన్ తో దుర్భరంగా జీవితం గడుపుతున్నారని, వారు కరువుభత్యంతో కూడిన కనీస పెన్షన్ రూ. 9000 ఇవ్వాలని అనేక సంవత్సరాలుగా పోరాటాలు చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం పెదవి విప్పడం లేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు రాబోయే 8 వ వేతన సవరణ కోసం ప్రభుత్వం వెలువ రించిన మార్గదర్శక సూత్రా లలో ఉ ద్యోగ వ్యతిరేక సూచనలు ఉన్నాయన్నారు. గత సంవత్సరం మార్చి నెలలో "వ్యాలిడేషన్ ఆఫ్ పెన్షన్" యాక్ట్ చేసిందని దీనితో రాబోయే వేతన సవరణలో పెన్షనర్ల మధ్య చీలిక తెచ్చే ప్రయత్నం చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వ దూకుడు అడ్డుకోవడానికి ఈ సమ్మెకుపిలుపునిచ్చాయని, అందరూ ఐకమత్యంతో సమ్మెను జయప్రదం చేయాలని ఐక్య వేదిక సమావేశంలో తీర్మానించా మన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఈ ర్యాలీలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో నాగరాజు (సీపీఐ), ఒగ్గు చంద్రశేఖర్ (టీడీపీ), నవీన్ గౌడ్ (కాంగ్రెస్), గౌతమ్ (బిఎస్పీ), ప్రభాకర్ గౌడ్(గౌడ సంఘం), గుంటి లక్ష్మణ్ (సీపీమ్), శ్రీనివాస్ (డి. వై. ఎఫ్. ఐ.), యాదగిరి (బీ. సీ. డబ్ల్యూ), జగదీష్ (మచ్చ శాఖ) నాగరాజు(జీహెచ్చెఎంసీ) తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఉత్పత్తిదారుల సంస్థలో సభ్యత్వం పొందిన పెద్దిరెడ్డి రాజిరెడ్డి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11 (విజన్ఆంధ్ర)కామారెడ్డి జిల్లా దోమకొండ సొసైటీ పరిధిలో రైతు ఉత్పత్తిదారుల సంస్థలో పెద్దిరెడ్డి రాజిరెడ్డి సభ్యత్వం తీసుకున్నారు. వీరితోపాటు నాగుల దశరథం, పనాస తులసి దాస్, మర్రి రాజు, గ బోడపుంటి వెంకటస్వామి, నల్లపు శ్రీనివాస్, కుర్రి కిష్టయ్య,పుర్ర బాపురెడ్డి, నేతుల శ్రీనివాస్ యాదవ్, పన్యాల సుధాకర్ రెడ్డి, ఏర్వ సత్యనారాయణ, శివగారి బాల్ రెడ్డి, పెద్దిరెడ్డి రాజిరెడ్డి, కుమ్మరి సేనాపతి, ఆకుల నాగరాజు, మెంబర్షిప్ తీసుకున్నట్టు సీఈఓ బారెడ్డి తెలిపారు.

## ఎలక్షన్ సరళి, పోలీసు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన

**-- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**
**...జిల్లాలో ప్రశాంతంగా కొనసాగుతున్న మున్సిపల్ ఎన్నికలు.**
**...ఎన్నికలు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ అధికారులు, సిబ్బందికి ఆదేశాలు**



నారాయణపేట మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11 విజన్ ఆంధ్ర నారాయణపేట జిల్లా పరిధిలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలు నారాయణపేట, మక్తల్, కోస్గి , మద్దూర్ నాల్గు మున్సిపాలిటీలలో ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు. బుధవారం రోజు మక్తల్ లోని జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్లో, గార్ల పల్లి లో మరియు నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, న్యూ గర్ల్స్ హై స్కూల్లో నీ పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల సరళి, పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్త్ ను జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ స్వయంగా పరిశీలించారు.ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అంతరాయం లేకుండా శాంతియుత వాతావరణం మున్సిపల్ ఎన్నికలు కొనసాగేలా చూడాలని అలాగే పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. మున్సిపల్ ఎన్నికలు సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ స్టేషన్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ఓటు వేయడానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, క్యూ లైన్ లో ఉండేలా చూడాలని ఆయన తెలిపారు.ఎన్నికలు పూర్తయ్యే వరకు పోలీస్ విభాగం హై అలర్ట్లో కొనసాగాలని, శాంతి--భద్రతలను కాపాడడంలో ప్రతి పోలీసు సిబ్బంది బాధ్యతగా ఉండాలని తెలిపారు ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయని ఎస్పీ తెలిపారు.ఎస్పీ తో పాటు డీఎస్పీ మహేష్, సీఐ లు శివశంకర్, రవి బాబు, రామ్ లాల్, ఎస్ఐ లు నరేష్, వెంకటేశ్వర్లు, భాగ్య లక్ష్మి రెడ్డి, బిజూ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల తీరుపై జగ్గారెడ్డి ఆగ్రహం

సంగారెడ్డి, : పట్టణంలోని 34వ వార్డు పోలింగ్ కేంద్రం వద్ద తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. పోలింగ్ కేంద్రం వద్ద విధుల్లో ఉన్న సీఐ.. 34 వార్డు కాంగ్రెస్ అభ్యర్థి గల్ల పట్టుకున్నారని ఆరోపిస్తూ సీనియర్ నేత జగ్గారెడ్డి పోలింగ్ కేంద్రం వద్దకు చేరుకున్నారు. పోలింగ్ ఆపేస్తామంటూ బూత్‌లోకి దూసుకెళ్లే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో పోలీసులు, జగ్గారెడ్డికి మధ్య వాగ్వాదం, తోపులాట జరిగింది. బీఆర్ఎస్ అభ్యర్థి రిగ్గింగ్‌కు సీఐ సహకరిస్తున్నారని జగ్గారెడ్డి మండిపడ్డారు. సీఐని సస్పెండ్ చేయకపోతే ఎన్నికలు బహిష్కరిస్తామని హెచ్చరించారు.

# 3 మున్సిపాలిటీల్లో ప్రశాంతంగా ముగిసిన 2వ సాధారణ మునిసిపల్ ఎన్నికల పోలింగ్

## జిల్లాలో పోలింగ్ శాతం 77.64 శాతం నమోదు,

## ,నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): ఫిబ్రవరి 11, మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నిర్వహించిన పోలింగ్ ప్రక్రియ శాంతియుతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బాదావత్ సంతోష్ తెలిపారు. జిల్లాలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ప్రశాంతంగా, ఉదయం 7 గంటలకే పోలింగ్ ప్రారంభమై సాయంత్రం 5 గంటల వరకు ప్రశాంతంగా కొనసాగిందన్నారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలింగ్ సజావుగా సాగినట్లు ఆయన స్పష్టం చేశారు.కలెక్టరేట్ నుండి కూడా ఆయా పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ ద్వారా ఓటింగ్ తీరును, స్థానిక పరిస్థితులను ఎన్నికల పరిశీలకురాలు రాజ్యలక్ష్మి అదనపు కలెక్టర్ దేవ సహాయం లతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ప్పటికప్పుడు పర్యవేక్షించారు.జిల్లాలోని నాగర్ కర్నూల్, కొల్లాపూర్, కల్వకుర్తి మున్సిపాలిటీల్లో పరిధిలోనూ ఓటింగ్ నిర్వహణ కోసం అధికార యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. మూడు మున్సిపాలిటీల 65 వార్డులకు జరిగిన ఎన్నికలకు 131 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, భారీగా ఓటర్లు తరలివచ్చి తమ ఓటు హక్కునువినియోగించుకున్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా అధికారులు ఎక్కడికక్కడ ఓటింగ్ ఆవశ్యకతను వివరిస్తూ వివిధ మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, ఫొటోలతో కూడిన ఓటరు స్లిప్పులను పంపిణీ చేయడం, బీ.ఎల్.ఓలతో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేసి ఓటర్లకు వారి ఓటు ఏ పోలింగ్ కేంద్రం పరిధిలో ఉంది అనేవిషయాన్నితెలియజేసేలా చర్యలు తీసుకోవడంతో ఓటర్లు తరలివచ్చి తమ ఓటు హక్కునువినియోగించుకున్నారు. ఓటరు ఐ.డీ కార్డు లేని పక్షంలో ఎన్నికల సంఘం ధృవీకరించిన 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక దానిని చూపించి ఓటు వేయవచ్చని విస్తృత ప్రచారం చేయడం సత్ఫలితాలు ఇచ్చిందని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు



అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు.కొన్ని పోలింగ్ కేంద్రాల్లో నిర్ణీత సమయం అయినా సాయంత్రం 5 గంటకు పోలింగ్ ముగిసినప్పటికీ, అప్పటికే లైన్లో ఉన్న ఓటర్లకు ఓటుహక్కువినియోగించుకునే అవకాశం కల్పించినట్లు చెప్పారు. ఇందుకోసం గేట్లు మూసి, క్యూలైన్‌లో ఉన్న ప్రతి ఓటరు ఓటు వేసే వరకు పోలింగ్ కొనసాగించామని వివరించారు.పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఓటింగ్ ప్రక్రియ సజావుగా కొనసాగిందని, ప్రశాంత వాతావరణంలో ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని అన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు పోలీసు బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేయించామని, వెబ్ క్యాస్టింగ్ జరిపించామని, మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ తీరును నిశితంగా పరిశీలన చేశారని అన్నారు. నిర్ణీత సమయం లోపు క్యూ లైన్లలో నిలుచున్న వారికి కూడా ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ఓటు వేసే అవకాశం కల్పించామని అన్నారు. ఈ నెల 13న ఉదయం 8.00 గంటల నుండి కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఓట్ల లెక్కింపును చేపట్టి ఫలితాలను వెల్లడించేలా విస్తృత చర్యలు చేపట్టామన్నారు. కౌంటింగ్ సందర్భంగా ఏ చిన్న తప్పిదానికిసైతంతావులేకుండా జాగ్రత్తగా ఓట్ల లెక్కింపు జరపాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.పోలింగ్ ప్రక్రియ మొత్తం శాంతియుతంగా ముగిసేలా జిల్లాయంత్రాంగంముందస్తుగా సమన్వయంతో చర్యలు చేపట్టిందని కలెక్టర్ తెలిపారు. అలాగే ఓట్ల లెక్కింపు సమయంలో ఎలాంటి గొడవలు, అపోహలు తలెత్తకుండా పోలీసు, రెవెన్యూ అధికారులతో కలిసి తగిన భద్రతాచర్యలుతీసుకున్నామని పేర్కొన్నారు. జిల్లాలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ శాతం 77.64, శాతం నమోదు.3 మున్సిపాలిటీల్లో 40028 పురుషులకు గాను 31046 మంది పురుషులు ఓటు హక్కునువినియోగించుకున్నారు,40728 మంది మహిళా ఓటర్లకు గాను 31657 మంది మహిళలు ఓటు హక్కును వినియోగించుకోగా, మొత్తం 80757 మంది ఓటర్లకు గాను, 62703మంది ఓటర్లు ఓటుహక్కునువినియోగించుకున్నారు.మున్సిపాలిటీల వారిగా ఓటర్లు.. నమోదు అయిన పోలింగ్ శాతం. నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ లో పురుషులు 17460 మంది ఓటర్లకు గాను12906 మంది పురుషులు ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోగా, 17918 మహిళా ఓటర్లకు గాను 13265 మంది మహిళలు తమ ఓటు హక్కునువినియోగించుకున్నారు. మొత్తం ఓటర్లు 35378, మంది ఉండగా, 26171, మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 73.98, శాతం నమోదు అయింది.కల్వకుర్తిమున్సిపాలిటీ లో పురుషులు 12975 మంది ఓటర్లకు గాను10444 మంది పురుషులు ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోగా, 13048 మంది మహిళా ఓటర్లకు గాను10538 మంది మహిళలు తమ ఓటు హక్కునువినియోగించుకున్నారు. మొత్తం ఓటర్లు 26023, మంది ఉండగా, 21027, మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 80.80, శాతం నమోదు అయింది.కొల్లాపూర్ మున్సిపాలిటీ లో పురుషులు 9593 మంది ఓటర్లకు గాను7696 మంది పురుషులు ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోగా, 9763 మహిళా ఓటర్లకు గాను 7809 మంది మహిళలు తమ ఓటు హక్కునువినియోగించుకున్నారు. మొత్తం ఓటర్లు 19356, మంది ఓటర్లు ఉండగా, 15505, మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 80.10, శాతం నమోదు అయింది. నాగర్ కర్నూలు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు .ఓటింగ్సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి భద్రతా ఏర్పాట్లు చేశారు. పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను సీల్ చేసి, పోలీసు బందోబస్తు మధ్యన స్ట్రాంగ్ రూమ్ లకు తరలించారు.

## పోలింగ్ కేంద్రాలను క్షుణ్ణంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ విజయేంద్ర భోయి



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 11 విజన్ ఆంధ్ర

మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మహబూబ్ కార్పొరేషన్,దేవరకద్ర మున్సిపాలిటీ పరిధిలో పలు పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ విజయేందిర బోయి బుధవారం సందర్శించారు..మహబూబ్ నగర్ నగరపాలక సంస్థ పరిధిలోడివిజన్ నెంబర్ 19 , ప్రాథమిక పాఠశాల తిమ్మసానిపల్లి,డివిజన్ నెంబర్ 7 లో యూనివర్సల్ స్కూల్, శ్రీరామ కృష్ణ కాలనీ, డివిజన్ నెంబర్ 6 ప్రాథమిక పాఠశాల, ఏనుగొండ , డివిజన్ నెంబర్ 22 ప్రతిభా జూనియర్ కాలేజీ, పద్మావతి కాలనీ. డివిజన్ నెంబర్ 46, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, న్యూ టౌన్ ( మహిళా మోడల్ పోలింగ్ స్టేషన్), డివిజన్ నెంబర్ 60 ప్రభుత్వ బేసిక్ ప్రాక్టీసింగ్ హై స్కూల్. లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను,దేవరకద్ర మున్సిపాలిటీ లోవార్డ్ నెంబర్ 11 లో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో,వార్డ్ నెంబర్ 07 మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, వార్డ్ నెంబర్ 01, 02లో ప్రాథమిక పాఠశాల చౌదర్ పల్లి.లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు

## ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి




మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సతీమణి యెన్నం ప్రసన్న కలిసి నగరంలోని పద్మావతి కాలనీలో ఉన్న ప్రతిభా జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ నెం. 96లో ఈ రోజు ఉదయం 10:40 గంటలకు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌గా అభివృద్ధి చెందిన తరువాత జరుగుతున్న మొట్టమొదటి ఎన్నికలు కావున, మనకు ఏ నాయకుడి వలన అభివృద్ధి పనులు జరుగుతాయో గమనించి, ప్రతి ఒక్కరూ తమకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేయాలని సూచించారు. ఎన్నికలు ఈ రోజు వరకు మాత్రమే ఉంటాయని, రేపటి నుండి అందరం అన్నదమ్ముల్లా, ఒకే కుటుంబ సభ్యుల్లా కలిసి మెలిసి ఉండాలని అన్నారు. రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల సమయంలో ఎటువంటి ఉద్రిక్తతలు, ఘర్షణలకు చోటు ఇవ్వకుండా ప్రశాంత వాతావరణంలో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైనదని పేర్కొంటూ, ప్రజాస్వామ్యాన్ని బలపర్చే ఈ పవిత్రమైన హక్కును ప్రతి ఓటరు బాధ్యతగా భావించి తమ ఓటును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ పోలింగ్ కేంద్రాలకు వచ్చి నిర్భయంగా, స్వేచ్ఛగా తమ ఓటును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహా రెడ్డి, 22వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి ప్రవీణ, నాయకులు రఘురామిరెడ్డి, రామేశ్వర్ రెడ్డి, రమేష్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికలు

## -- పాలమూరు జిల్లాలో 69.5% పోలింగ్

## -- బ్యాలెట్ బాక్సులు అభ్యర్థుల భవితవ్యం

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 11 విజన్ ఆంధ్ర మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికలు బుధవారం ప్రశాంతంగా ముగిశాయి. మహబూబ్నగర్ జిల్లాలో 69.5% పోలింగ్ జరిగింది. పోలింగ్ మించిన తర్వాత అధికారులు బ్యాలెట్ పేపర్లను బాక్సుల్లో భద్రపరిచి స్ట్రాంగ్ రూములకు తరలించారు. ఓటర్ల భవితవ్యం భద్రంగా బ్యాలెట్ బాక్స్ లో నిక్షిప్తమై ఉంది.ఓటర్లు ఉదయం నుంచి ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బార్లు తీరి ఓటు హక్కు వినియోగించుకున్నారు. మధ్యాహ్నం వరకు పోలింగ్ కేంద్రాల వద్ద మందకోడిగా పోలింగ్ సరలి సాగింది. మధ్యాహ్నం 12 గంటల తర్వాత అన్ని పోలింగ్ కేంద్రాల వద్దకు ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఆసక్తి కనబరిచారు. వృద్ధులు వికలాంగులకు ప్రత్యేక విల్చెర్లను అధికారులు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చిన వృద్ధులను ఓటు వేసేందుకు వీల్ చైర్ లతో ఉన్న సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లి ఓటు హక్కు కల్పించారు. మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకున్న యువకులు సంతోషం వ్యక్తం చేశారు. భూత్పూర్ మున్సిపాలిటీలో 84.58% దేవరకద్రలో 85.51% పోలింగ్ జరిగినట్లు అధికారులు వెల్లడించారు. భూత్పూర్ లో పురుషులు 5 017, స్త్రీలు



5187, మొత్తం 10204,దేవరకద్రలో పురుషులు 4253 స్త్రీలు 4358 మొత్తం 8611 పోల్కాగా మహబూబ్నగర్లో పురుషులు 74 వేల 339 మంది స్త్రీలు 76, 234 మంది ఓటు హక్కు వినియోగించుకోగా మొత్తం 1,50 580 ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఎన్నికల తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థులు గెలుపు ధీమాపై ధీమాతో ఉన్నారు. అధికారులు పోలైన బ్యాలెట్ పేపర్లను సీల్ వేసి స్ట్రాంగ్ రూములకు తరలించారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద పోలీసులు గట్టి భద్రత ఏర్పాట్లు చేశారు. 13వ తేదీన ఓట్లను లెక్కించనున్నారు. అప్పటివరకు ఓటర్ల భవితవ్యం బ్యాలెట్ బాక్స్ లో భద్రమై ఉన్నది. మున్సిపాలిటీల పరిధిలోని ముఖ్య నాయకులు పోలింగ్ కేంద్రాలకు సాధారణ ప్రజలతో కలిసి క్యూలైన్లో నిలబడి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఎమ్మెల్యేలు ,ఎంపీ, మాజీ మంత్రి ఓటు హక్కు వినియోగించుకున్నారు.

# మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు

## టి పిసిసి కార్యదర్శి వినోద్ కుమార్




మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 11 విజన్ ఆంధ్ర

మహబూబ్నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఘనవిజయం సాధిస్తారని టిపిసిసి కార్యదర్శి, న్యాయవాది యస్ వినోద్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు.ఈ ఎన్నికల్లో నిస్వార్థంగా ప్ర చార సేవలను అందించారు. కార్పొరేషన్ పరిధిలో మొత్తం 60 వార్డు వార్డులో కాంగ్రెస్ అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. ఎన్నికల బరిలో అనేకమంది హేమాహేమీలు పోటీలో ఉన్నప్పటికిని వినోద్ కుమార్ మాత్రం ఏ వార్డు నుంచి కూడా పోటీ చేయకుండానే కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తే చాలని కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్లు అడుగుతున్నారు. మారేపల్లి సురేందర్ రెడ్డి, లక్ష్మణ్ యాదవ్, సిరాజ్ ఖాదిరి, ఎంపీ వెంకటేష్, గోపాల్ యాదవ్ వంటి ప్రముఖులు పోటీలో ఉన్నారు. వీరితో కలిసి పనిచేసిన వినోద్ కుమార్ మాత్రం ఎలాంటి ఆశించకుండానే కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తే మహబూబ్నగర్ కార్పొరేషన్ మరింత అభివృద్ధి చెందుతుందని అందుకోసం కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే ఎన్ఎం శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో కార్పొరేషన్ పై జెండా ఎగరవేయడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# భూపాలపల్లిలో లక్ష రూపాయాలు సీజ్


జయశంకర్ భూపాలపల్లి,ఫిబ్రవరి11 :మున్సిపల్ ఎన్నికల వేళ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పోలింగ్ కేంద్రం సమీపంలో రూ.లక్ష రూపాయలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 22వ వార్డులోని పోలింగ్ కేంద్రం సమీపంలోని ఒక బండ కింద డబ్బులు దాచి, ఓటర్లకు పంచుతున్నారని కాంగ్రెస్ నాయకులు ఆందోళన చేశారు. ఈ క్రమంలో కాంగ్రెస్ నాయకుల చేతిలో ఉన్న డబ్బును పోలీసులు సీజ్ చేశారు. బీఆర్ఎస్ నాయకులు ఈ డబ్బులను పంచుతున్నారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. బీఆర్ఎస్ అభ్యర్థి బుర్రా సదానందాన్ని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కాగా, కాంగ్రెస్ ఆరోపణలను బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. పట్టుబడిన సొమ్ముతో తమకెలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. కావాలనే రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. నగామలో మున్సిపల్ ఎన్నికలో నిర్వహణలో ప్రభుత్వం విఫలమైందని ఓటర్లు ఆరోపిస్తున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద సరైన ఏర్పాట్లు చేయలేదని వాపోతున్నారు. వృద్ధుల కోసం వీల్ చైర్ కూడా ఏర్పాటు చేయకపోవడంతో వారిని చేతులపైనే మోసుకెళ్లాల్సి వస్తుంది.

# మొదట మున్సిపాలిటీ, తరువాత పంచాయతీ ఎన్నికలు..



విజయవాడ, : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషన్ మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు కసరత్తు చేస్తోంది. మార్చి 9వ తేదీన మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన అధికారిక నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు తెలిపింది. ఇప్పటికే రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పదవీకాలం ముగియ వస్తుండటంతో, సకాలంలో ఎన్నికలు నిర్వహించేందుకు ఎలక్షన్ కమిషన్ సిద్ధమవుతోంది. కొత్త ఓటర్ల జాబితా తయారు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నీ నోటిఫికేషన్లు జారీ చేశారు.ఏపీలో మున్సిపాలిటీ, కార్పొరేషన్ల పదవీకాలం వచ్చే నెల 17తో ముగియనుంది. మరోవైపు గ్రామ పంచాయతీలో పదవీకాలం ఏప్రిల్ 2న ముగియనుంది. ?మున్సిపల్ పోరుకు సంబంధించి ఎన్నికల సంఘం ఇప్పటికే జిల్లాల వారీగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసింది. 2026 జనవరి 1వ తేదీని ప్రామాణికంగా తీసుకుని కొత్త ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని ఎస్ఈసీ ఆదేశించింది. మార్చి 9న ఫోటోలతో కూడిన తుది ఓటర్ల జాబితాను ప్రచురించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.ఏపీలో మొత్తం 123 పట్టణ స్థానిక సంస్థలు (మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు) ఉన్నాయి. వీటిలో మెజారిటీ స్థానాలకు ఈ విడతలో ఎన్నికలు జరగనున్నాయి. 13,351 పంచాయతీలలో ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాట్లు మొదలు కానున్నాయి. ఇప్పటికే వార్డుల పునర్విభజన, రిజర్వేషన్ల ప్రక్రియపై అధికారులు చర్యలు చేపడుతున్నారు. మున్సిపల్ ఎన్నికల ఓటర్ జాబితాకు నోటిఫికేషన్ రావడమంటే ఎన్నికల నగరాలో తొలి ఘట్టం అని తెలిసిందే. స్థానిక సంస్థల నోటిఫికేషన్ తేదీపై స్పష్టత రావడంతో ప్రధాన రాజకీయ పార్టీలైన టీడీపీ, జనసేన, బీజేపీ, వైసీపీ రాజకీయ సమీకరణాలు మొదలుపెడతాయి.

# ప్రజాసేవే పరమార్థమైన మహా దాత!



చింతలపాటి సీతా రామచంద్ర వరప్రసాద మూర్తిరాజు ప్రముఖ గాంధేయవాది. స్వాతంత్ర్య సమరయోధులు. వందలాది ఎకరాలు దానం చేసిన దాత...సర్వోదయ ఉద్యమానికి చేయూత...ఆరు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నిక...ఆక్వా పరిశ్రమకు ఆద్యుడు.. విద్యాదాత, అభినవ భోజుడు, గాంధేయవాది, సర్వోదయ నాయకుడు. పశ్చిమ గోదావరి జిల్లా రాజకీయ ప్రముఖుడు. ఆయన కొల్లేరు రాజుగా గుర్తింపు పొందారు.చిన్ననాటనే రాజకీయాల్లో ప్రవేశించి ఆరుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నిక య్యారు. 1952 నుంచి 1982 వరకు తాడేపల్లిగూడెం, ఉంగుటూరు, పెంటపాడు నియో జకవర్గాల నుంచి పోటీ చేసి గెలు పొందారు. పీవీ నరసింహారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మార్కెటింగు, గిడ్డంగులు, దేవాదాయ శాఖ మంత్రిగా పని చేశారు. ప్రోటెం స్పీకరుగా కూడా పనిచేశారు.మూర్తిరాజు తణుకు తాలూకా సత్యవాడలో 1919వ సంవత్సరం డిసెంబరు 16వ తేదీన . బాపిరాజు, సూరాయమ్మ దంపతులకు జన్మిం చారు. మగపిల్లలు పుట్టలేదని శ్రీరాముడిని వేడుకుంటూ భద్రా చలం శ్రీరాముని దర్శించారు.. భక్తి ప్రపత్తుల ఫలితంగా పుట్టినందున ఈయనకు సీతారామచంద్ర వర ప్రసాద మూర్తిరాజు అని నామ కరణం చేశారు. మూర్తిరాజుగారి బాల్యం కొంతమేర సత్యవాడలోనే గడిచింది. తరువాత నారాయణ పురంలో ఉండేవారు. ఇంటికి సమీపంలో గోదావరి ఏలూరు కాలువ పక్కనే పాకలు వేయించి, వాటిలో వివేకా నంద మాధ్యమిక పాఠశాలను బాపిరాజు తమ స్వంత యాజమాన్యంలో నిర్వహించేవారు. మూర్తిరాజు ఆ పాఠశాలలోనే మాధ్యమిక విద్య పూర్తిచేసారు. ఎనిమిదవ తరగతి వరకు అక్కడే చదివారు. మిడిల్ స్కూల్లో పిల్లలు ఎవరూ చేరలేదు. ఊరూరు తిరిగి,పాఠశాలను నిలబెట్టడానికి బాపిరాజు చాలా శ్రమించారు. ప్రభుత్వ అనుమతిని కూడా తెప్పించారు. తన పక్క గ్రామమైన పెదనింద్ర కొలనులో పార్లమెంటు నమూనాలో గాంధీభవనం నిర్మించి ప్రజల స్మృతి పథం నుంచి మహాత్ముని చెరిగి పోకుండా చేశారు. సర్వోదయ ఉద్యమానికి ఊపిరులూదారు. 1955లో వినోభాబావే భూదానో ద్యమంలో భాగంగా జిల్లాకు వచ్చినప్పుడు 100 ఎకరాల భూమిని దానం చేశారు. 1961లో ఉంగుటూరు మండలం నాచు గుంటలో అఖిల భారత సర్వోదయ సమ్మేళనం నిర్వహించారు. విద్యా రంగంపై తిరుగులేని ముద్ర: విద్యా రంగంలో మూర్తిరాజు తనదైన ముద్ర వేశారు. భీమవరం, ఏలూరు నగరాలకే పరిమితమైన విద్యను గ్రామీణ ప్రాంతాలకు తీసుకొచ్చిన ఘనత ఆయనదే. తాను ఎస్ఎస్ ఎల్సీ వరకు చదివినా చదువు విలువ గుర్తించి ప్రతి ఒక్కరూ విద్యావంతులను చేయాలనే తపన పడేవారు. బాపిరాజు ధర్మసంస్థ ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థలు ఏర్పాటు చేశారు. వాటన్నింటికి దేశ నాయకుల పేర్లు పెట్టారు. కుటుంబంలో మహిళ చదువుకుంటే ఆ ఇల్లంతా విద్యావంతులవుతారనేది ఆయన దృఢ విశ్వాసం. అందుకోసం ఆయన జీవితాంతం కృషి చేశారు. కళల్ని సాహిత్యాన్ని ప్రేమించే మూర్తిరాజు కళాకారులకు ఎందరికో ఉపాధి చూపించారు. భూరి విరాళాలిచ్చి అభినవ భోజుడిగా పేరుపొందారు.. నేడు సినీరంగంలో ప్రముఖ హాస్య నటునిగా కొనసాగుతున్న ఎంఎస్ నారాయణ, పురాణ వ్యాఖ్యాత మైలవరపు శ్రీనివాసరావు ఆయన నెలకొల్పిన పాఠశాలల విద్యార్థులే. ప్రముఖ రచయిత, నటులు పరుచూరి గోపాలకృష్ణ ఆయన స్థాపించిన కళాశాలలో అధ్యాప కులుగా పనిచేశారు. మాజీ మంత్రులు దండు శివరామరాజు, మరో మాజీ మంత్రి కంతేటి సత్యనారాయణ రాజులు ఆయన శిష్యులే. శ్వాసకోశ, గుండె సంబంధ వ్యాధులతో 2012 నవంబర్ 12న ఈ లోకాన్ని వదిలి వెళ్లారు. ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచారు.అందునిమిత్తం 40ఎకరాల భూమిని హామీ ఇవ్వ వలసి వచ్చింది. స్కూల్ లో లక్ష్మీపతి ప్రధానోపాధ్యాయులుగా, నరసింహాచార్యుల మంచి టీచర్లుగా ఉండేవారు. పాఠాలతోపాటు అనేక విషయాలు చెప్పేవారు. గాంధీ గురించి, ఆయన సిద్ధంతాల గురించి హృదయానికి హత్తుకునేలా చెప్పేవారు. వాన్త వానికి వారివల్ల దేశభక్తి అంటే ఏమిటో,ప్రజాసేవఅంటే ఏమిటొ మూర్తిరా జుకి తెలిసింది.మూర్తిరాజు తన జీవితమంతా ప్రజాసేవకే అంకితం చేశారు. చిన్నతనంలోనే మహాత్మాగాంధీ ప్రభావం ఆయనపై పడి, చివరి వరకు నిజమైన గాంధేయవాదిగానే ఉన్నారు. మహాత్మాగాంధీ దేశ పర్యటనలో భాగంగా 1929లో జిల్లాకు వచ్చినప్పుడు చేబ్రోలు రైల్వేస్టేషనులో ఆయనను చూశారు. అప్పటి నుంచి గాంధీ మార్గంలోనే నడిచారు. గాంధేయ వాదిగా ముద్ర వేసుకొని సత్యం, అహింస, స్వదేశీ విధానాలను తాను ఆచరించడమే కాకుండా జిల్లా వ్యాప్తంగా వాటికి విశేష ప్రచారం కల్పించారు. మాంసా హారానికి దూరంగా ఉన్నారు. చిన్నతనం నుంచే ఖద్దరు వస్త్రాలను ధరించడం మొదలు పెట్టారు. అనేక మంది రాజకీయనాయకుల సభలకు హాజరయ్యేవారు. బాబూ రాజేంద్రప్రసాద్, జయప్రకాశ్ నారాయణ తణుకు వచ్చినపుడు, టౌన్ హాల్ లో బహిరంగ సభలు జరిగాయి. వారి ఉపన్యాసాలు మూర్తిరాజుని ఎంతగానో ఆకట్టుకోగా స్నేగితులలో కలిసి విద్యార్థి కాంగ్రెస్ ను ఏర్పాటు చేసారు. ఆయనను అధ్యక్షుడుగా ఉండమన్నారు. కార్యదర్శికి బాధ్యత ఎక్కువ కాబట్టి కార్యదర్శి పదవిని ఎంచుకున్నారు. ముళ్ళ పూడి హరిశ్చంద్రప్రసాద్ ను అధ్యక్షుడుగా చేశారు. విద్యార్థి కాంగ్రెస్ లోని వారంతా ఒకే తరగతిలోని విద్యార్థులు.కొవ్వలి గోపాలరావు, పుసులూరి కోదండ రామయ్య (ప్లీడరు), పొతాప్రగడ శ్రీరామారావు (ప్లీడదు), ముదిగంటి జగ్గన్నా శాస్త్రి మొదలైన నాయకులు తణుకు లోని కోమల విలాస్ దగ్గర గాంధీ బొమ్మ వద్ద సభలు జరిపేవారు. మూర్తిరాజు, స్నేహితులు కలసి సమావేశాలు ఏర్పాట్లు చేసేవారు. మూర్తిరాజు తణుకులో 1934 నుండి 1939 వరకు విద్యాభ్యాసం చేసారు. 1939 మార్చి నెలలో స్కూలు ఫైనల్ పరీక్ష జరగగా, అందులో ఫెయిలయ్యారు.

## టీటీడీసీలో వెబ్‌కాస్టింగ్ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 11, (విజన్ ఆంధ్ర) మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో స్థానిక టీటీడీసీ కేంద్రంలో ఏర్పాటు చేసిన వెబ్‌కాస్టింగ్ వ్యవస్థను జిల్లా కలెక్టర్ రాజర్షి షా పరిశీలించారు. పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో సాగేందుకు వెబ్‌కాస్టింగ్ కీలకమని ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ట్రైనింగ్ కలెక్టర్ సలోని చాబ్రాతో కలిసి కేంద్రంలో ఉన్న సాంకేతిక సదుపాయాలు, మానిటరింగ్ విధానాన్ని సమీక్షించారు. వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ కేంద్రాల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని, ఎలాంటి అంతరాయాలు లేకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## బస్తీ దవాఖాన ఏర్పాటు కోసం ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్‌కు వినతి

### ప్రజల ఆరోగ్య భద్రతే ప్రాధాన్యం త్వరలో చర్యలు తీసుకుంటామని హామీ

పేట్ బషీరాబాద్, ఫిబ్రవరి 11 (విజన్ ఆంధ్ర): 132--జీడిమెట్ల డివిజన్ పరిధిలోని పేట్ బషీరాబాద్ ప్రాంతంలో బస్తీ దవాఖాన ఏర్పాటు చేయాలని కోరుతూ గాజులరామారం డివిజన్ ఎన్టీఆర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సమావేశం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగింది. కాలనీలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రాథమిక వైద్య సేవలు అందుబాటులో లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, సమీపంలో బస్తీ దవాఖాన ఏర్పాటు చేస్తే స్థానికులకు మెరుగైన వైద్య సౌకర్యాలు లభిస్తాయని అసోసియేషన్ ప్రతినిధులు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య భద్రత తనకు అత్యంత ప్రాధాన్యమని స్పష్టం చేశారు. నగర పరిధిలో ప్రతి వాడలో నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని, ఎన్టీఆర్ నగర్ ప్రాంతంలో బస్తీ దవాఖాన ఏర్పాటు అంశాన్ని సానుకూలంగా పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.కాలనీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఎన్టీఆర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులను ఎమ్మెల్యే శాలువాలతో సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్, జనరల్ సెక్రటరీ అబ్దుల్ రజాక్, సభ్యులు శ్రీనివాస్ గౌడ్, మోహిన్, స్వామి గౌడ్, పుల్లారెడ్డి, రాజలింగం, అజమాత్ బైగ్, అంజద్, కృష్ణ, శ్రీనివాస్ శెట్టి, అస్లాం తదితరులు పాల్గొన్నారు. అలాగే పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాం రెడ్డి, సీనియర్ నాయకులు అంజన్ గౌడ్, కస్తూరి బాలరాజ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, సుంకరి చందు, శివా నాయక్, స్థానిక బస్తీ వాసులు హాజరయ్యారు.

## అలంపూర్ నియోజక వర్గంలో ప్రశాంతంగా మూడు మున్సిపల్ ఎన్నికల పోలింగ్

అలంపూర్ ఫిబ్రవరి 11 (విజన్ ఆంధ్ర)మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో భాగంగా అలంపూర్ నియోజక వర్గంలో బుధవారం జరిగిన మూడు మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. గద్వాల జిల్లా అయిజ, అలంపూర్, వడ్డేపల్లి మున్సిపల్ పరిధిలో అన్ని వార్డులకు గాను ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు మధ్య జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. అయిజలో 20 వార్డులు, అలంపూర్ లో 10 వార్డులు, వడ్డేపల్లి లో 10 వార్డులో ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన పోలింగ్ ఐదు గంటలకు పూర్తయింది. అన్ని మున్సిపల్ పరిధిలో వార్డులకు గాను పోటీలో నిలబడిన అభ్యర్థులకు చెమటలు పట్టించేలా ఓటర్లు వారి ఓటు హక్కును వినియోగించు కున్నారని చెప్పుకోవచ్చు. బ్యాలెట్ బాక్స్ లో నిక్షిప్తమైన ఓట్లు ఈనెల 13న కౌంటింగ్ లో ఓటర్లు ఎవరికి పట్టం కట్టారో.. అనేది శుక్రవారం వెలువడే ఫలితాల్లో గెలుపోటములు బయటపడతాయి. అందులో ఓటర్లు ఎవరికి పట్టం కట్టి గెలిపించారో విజేతలు ఎవరు అనేది తేలిపోనుంది. అయిజ మున్సిపాలిటీ పరిధిలో 23016 మంది మొత్తం ఓటర్లు ఉండగా, 19492 మంది తమ ఓటు హక్కు వినియోగించు కున్నారు. మొత్తం పోలింగ్ శాతం 84.69%, అలంపూర్ లో మొత్తం ఓటర్లు 8751 ఉండగా, 7104 మంది ఓటు హక్కును వినియోగించు కున్నారు. పోలింగ్ శాతం 81.18%, వడ్డేపల్లిలో మొత్తం ఓటర్లు 10604 ఉండగా 8935 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ శాతం 84.26% నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఈనెల 13వ తేదీన ప్రభుత్వ కళాశాలలో కౌంటింగ్ ప్రక్రియ ఉంటుందని ఎన్నికల అధికారులు వెల్లడించారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా బిజెపి మహిళా మోర్చా కార్యదర్శి గౌండ్ల కావ్యకృష్ణ గౌడ్



చేవెళ్ల,ఫిబ్రవరి 11 (విజన్ ఆంధ్ర):ప్రజల తీర్పే ప్రజాస్వామ్యానికి పునాది అని జిల్లా బిజెపి మహిళా మోర్చా కార్యదర్శి గౌండ్ల కావ్యకృష్ణ గౌడ్ అన్నారు. బుధవారం మున్సిపల్ ఎన్నికల సందర్భంగా చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని కండవాడ వార్డులో వారు పోలింగ్ కేంద్రానికి చేరుకుని తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రం వద్ద ప్రశాంత వాతావరణం నెలకొనగా, క్రమబద్ధంగా వరుసలో నిలబడి తమ హక్కును వినియోగించుకున్నారు. అనంతరం గౌండ్ల కావ్య కృష్ణ గౌడ్ మాట్లాడుతూ... పాలనకు దిశానిర్దేశం చేసేది ప్రజాభిప్రాయమేనని తెలిపారు. ప్రతి ఓటరు తన బాధ్యతను గుర్తించి ఎన్నికల ప్రక్రియలో భాగస్వామి కావాలని సూచించారు. సమర్థవంతమైన పరిపాలన కోసం ప్రజల చైతన్యం అవసరమని పేర్కొన్నారు. ఓటు హక్కు విలువైన సాధనమని, దాన్ని తప్పక వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఆమెతో పాటు బీజేపీ కందవాడ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి విజయలక్ష్మీ బాల్ రెడ్డిబీజేపీ నాయకులు శ్రీపాల్ రెడ్డి, వెంకటేష్, మహేశ్వర్ రెడ్డి, ఉమా శంకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరేష్ తదితరులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# హైదరాబాద్‌ను ముక్కలు చేసి పాలించాలనే కుట్ర: బిఆర్ఎస్ ఎల్పీ విప్ ,ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

### జీహెచ్ఎంసీ విభజన నిర్ణయం పనికిమాలిన చర్య స్పెషల్ ఆఫీసర్ల పాలనతో ఎన్నికల ఆలస్యం చేస్తున్నారని ఆరోపణ



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 11 (విజన్ ఆంధ్ర): జీహెచ్ఎంసీని మూడు కార్పొరేషన్లుగా విభజించాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ఎల్పీ విప్ కేపీ వివేకానంద్ తీవ్రంగా తప్పుబట్టారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ప్రభుత్వ నిర్ణయాలపై ఘాటుగా విమర్శలు గుప్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత బిఆర్ఎస్ ప్రభుత్వం పన్నెండు సంవత్సరాల పాటు ఎన్నికల ద్వారా ప్రజాస్వామ్య పద్ధతిలో పాలన సాగించిందని గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాలనలో వైఫల్యాలను దాచిపెట్టేందుకు హైదరాబాద్ నగరాన్ని కమిషనరేట్లు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లుగా విభజిస్తూ ముక్కలు చేయాలని చూస్తోందని ఆరోపించారు. ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు తెలియకుండా రహస్యంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆయన విమర్శించారు. స్పెషల్ ఆఫీసర్లను నియమించి ఎన్నికలను వాయిదా వేస్తూ రాచరిక పాలన కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం సరికాదని తెలిపారు.జీహెచ్ఎంసీ ఎన్నికలను ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేస్తూ హైదరాబాద్ నగరాన్ని దోచుకోవాలనే ప్రయత్నం జరుగుతోందని ఆయన ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రానికి గ్రేటర్ హైదరాబాద్ గుండెకాయ వంటిదని, అలాంటి నగరాన్ని విభజించడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి పునరాలోచన చేసి కార్పొరేషన్ల అంశంపై సరైన నిర్ణయం తీసుకోవాలని, లేనిపక్షంలో ప్రజలతో కలిసి న్యాయపోరాటానికి సిద్ధమవుతామని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ హెచ్చరించారు

# నియోజకవర్గ దేవాలయాల ఆహ్వాన పత్రికలు స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

### షాపూర్ నగర్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఆలయ కమిటీ సభ్యులు వార్షికోత్సవాలు, జాతరలకు హాజరు కావాలని విజ్ఞప్తి

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 11 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్లు, కాలనీలకు చెందిన ఆలయ కమిటీ సభ్యులు తమ ప్రాంతాల్లో నిర్వహించనున్న దేవాలయాల వార్షికోత్సవాలు, జాతరలు తదితర శుభకార్యాల ఆహ్వాన పత్రికలను స్థానిక మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కి అందజేశారు. షాపూర్ నగర్‌లోని ఆయన నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానం అందించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ తో పాటు ఆయన సోదరుడు, కంటెస్టెంట్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ కి కూడా ప్రత్యేకంగా ఆహ్వాన పత్రికలను అందజేశారు. దేవాలయ ఉత్సవాలు ఆధ్యాత్మికతను పెంపొందించడంతో పాటు సమాజంలో ఐక్యతను బలోపేతం చేస్తాయని వారు పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఆలయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, సమయం అనుకూలిస్తే కార్యక్రమాలకు హాజరై ఆశీర్వాదాలు పొందుతానని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో జరిగే ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజానికి దిశానిర్దేశం చేస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పలు ఆలయ కమిటీ సభ్యులతో పాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఫుట్‌పాత్‌ల విముక్తికి జీహెచ్ఎంసీ కఠిన చర్యలు

### గాజులరామారం చౌరస్తాసూరారం కట్ట మైసమ్మ మార్గంలో ఆక్రమణల తొలగింపు స్వచ్ఛందంగా తొలగించుకోకపోతే చట్టపరమైన చర్యలు తప్పవు: డిప్యూటీ కమిషనర్ ఎన్. కృష్ణ రెడ్డి

కొంపల్లి, ఫిబ్రవరి 11 (విజన్ ఆంధ్ర):నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ, పాదచారుల రాకపోకలకు కలుగుతున్న అంతరాయాల నేపథ్యంలో జీహెచ్ఎంసీ కొంపల్లి సర్కిల్--56 అధికారులు ఆక్రమణలపై దృష్టి సారించారు. బుధవారం గాజులరామారం చౌరస్తా నుండి సూరారం కట్ట మైసమ్మ దేవాలయం వరకు ప్రధాన రహదారిపై ఉన్న అనధికార నిర్మాణాలను తొలగించారు. ఈ కార్యక్రమాన్ని డిప్యూటీ కమిషనర్ ఎన్. కృష్ణ రెడ్డి స్వయంగా పర్యవేక్షించారు.ప్రధాన రహదారిపై ఫుట్‌పాత్‌లను ఆక్రమిస్తూ ఏర్పాటు చేసిన చిరు వ్యాపారాల షెడ్లు, పుష్‌కార్టులు, తాత్కాలిక కట్టడాలు, అనధికారంగా నిలిపిన వాహనాలను అధికారులు తొలగించారు. ఈ ఆక్రమణల వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలగడంతో పాటు అత్యవసర వాహనాల రాకపోకలు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అధికారులు పేర్కొన్నారు. స్థానిక ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ఈ చర్యలు చేపట్టినట్లు తెలిసింది.మిగిలిన ఆక్రమణలను సంబంధిత వ్యాపారులు స్వచ్ఛందంగా వెంటనే తొలగించుకోవాలని డిప్యూటీ కమిషనర్ సూచించారు. స్వయంగా తొలగించుకుంటే ఎలాంటి ఆర్థిక నష్టం లేకుండా ఉంటుందని, లేనిపక్షంలో జీహెచ్ఎంసీ చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. నగర సౌందర్యం, రహదారుల విస్తరణ, పాదచారుల భద్రత దృష్ట్యా ఫుట్‌పాత్‌లు పూర్తిగా ఖాళీగా ఉండాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. ఇటీవల నగరంలోని పలు ప్రాంతాల్లో కూడా ఇలాంటి ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, ప్రజల భద్రత, శుభ్రమైన నగర వాతావరణం లక్ష్యంగా దశలవారీగా ఆక్రమణల తొలగింపు కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ విభాగం అధికారులు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు ఈ చర్యలను స్వాగతిస్తూ, ఫుట్‌పాత్‌లు శాశ్వతంగా ఆక్రమణల నుంచి విముక్తి పొందాలని కోరుతున్నారు.

# తండ్రి గెలుపు కోసం విదేశాల నుండి వచ్చిన ఓటు హక్కు ను వినియోగించు కున్న కూతురు



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి(విజన్ ఆంధ్ర): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో బుధవారం జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో తన తండ్రి కోసం లండన్ దేశం నుండి ఓటు వేసేందుకు ఓటరు జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. జిల్లా కేంద్రంలో ఆరవ వార్డులో బారాస తరపున సీనియర్ నాయకుడు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలువేరు వెంకన్న బరిలో ఉండగా ఆయన కూతురు చిలువేరు శ్రేయ లండన్ లో ఎమ్మెసి పూర్తి చేసి ఆమె నెల రోజుల ముందు ఫ్లైట్ టికెట్ బుక్ చేసుకుని తన అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకునేందుకు స్వదేశానికి చేరుకున్నారు. ఓటు హక్కును వినియోగించుకోవడం ముఖ్యం కాగా ఒక్క ఓటు సైతం గెలుపోటములను తారుమారు చేసే పరిస్థితులు సైతం ఉంటాయి. ఈ క్రమంలో తన తండ్రికి ఓటు వేసి మద్దతు తెలిపేందుకు ఆరవ వార్డు అభ్యర్థి చిలువేరు వెంకన్న కూతురు శ్రేయ జిల్లా కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్ ఉర్దూ పాఠశాలలో తన అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు ను వినియోగించుకునేందుకు స్వదేశము నుండి విదేశానికి రావడంతో కుటుంబ సభ్యులు ఆమె స్నేహితులు అభినందించారు.

# పేద రోగులకు రోబోటిక్ విధానంలో ఫ్రీగా సర్జరీలు

హైదరాబాద్, ఫిబ్రవరి 11 : క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న పేద రోగులకు ఎంఎన్‌జే ఆసుపత్రిలో ఉచితంగా సర్జరీలు చేస్తున్నారు. రోబోటిక్ విధానంలో రోగులకు ఆరోగ్యశ్రీ పథకం కింద శస్త్రచికిత్సలు చేస్తున్నారు. గత రెండున్నరేళ్లలో ఆసుపత్రిలో రూ.12.5 కోట్ల విలువైన సర్జరీలు చేసినట్లు వైద్యులు వెల్లడించారు.పేద రోగులకు నిజంగా ఇది వరమనే చెప్పాలి. హైదరాబాద్ నగరంలోని ప్రభుత్వ ఎంఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రిలో పేద రోగులకు రోబోటిక్ విధానంలో అత్యాధునిక వైద్య సేవలు అందిస్తున్నారు. అవి కూడా ఉచితంగా. గడిచిన 30 నెలల వ్యవధిలో దాదాపు రూ.12.5 కోట్ల విలువైన రోబోటిక్ సర్జరీలు విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సేవలను ఆరోగ్యశ్రీ కింద పూర్తి ఉచితంగా పేద రోగులకు అందిస్తున్నారు. గత రెండున్నరేళ్లలో రికార్డు స్థాయిలో 250 వరకు రోబోటిక్ సర్జరీలు చేశారు. హైదరాబాద్ నగరం నుంచే కాకుండా ఇతర జిల్లాలు, సరిహద్దు రాష్ట్రాల నుంచి ప్రతి రోజూ 700-800 వరకు రోగులు క్యాన్సర్ చికిత్సల కోసం ఆసుపత్రిని ఆశ్రయిస్తుంటారు. చేతిలో చిల్లిగవ్వ లేకుండా చాలామంది రోగులు వస్తుంటారు. సాధారణంగా ఒక రోబో సర్జరీకి ప్రైవేటు ఆసుపత్రిలో అయితే రూ.5 లక్షల వరకు వసూలు చేస్తున్నారు. ఆరోగ్యశ్రీ పథకం కింద ప్రభుత్వం ఎంఎన్‌జేకు ఒక్కో రోబో సర్జరీకి రూ.1.5 లక్షల వరకు చెల్లిస్తోంది.కిడ్నీ, పెద్దపేగు, గ్యాస్ట్రిక్, గర్భసంచి, అన్నవాహిక, ప్రొస్టేట్ క్యాన్సర్లకు గతంలో కోత పెట్టి క్యాన్సర్ గడ్డలను తొలగించే వారు. అయితే అతి చిన్న క్యాన్సర్ గడ్డలను తొలగించడానికి డాక్టర్లకు కొన్నిసార్లు సాధ్యమయ్యేది కాదు. అధిక రక్త స్రావంతో పేషెంట్లు ఎక్కువ రోజులు హాస్పిటల్స్‌లోనే ఉండాల్సి వచ్చేది. ప్రస్తుతం అత్యాధునిక సర్జికల్ రోబోతో అతి చిన్న కణతులను చాలా ఈజీగా తొలగిస్తున్నారు. ఎలాంటి కోత లేకుండానే.. నాలుగు రంధ్రాలతో రోబో చేతులు లోపలకు వెళ్లి క్యాన్సర్ గడ్డలను పూర్తిగా తొలగిస్తున్నాయి. డాక్టర్లకు చేతులు వణుకు సమస్య ఉంటే ఈ శస్త్రచికిత్సలు చాలా కష్టమయ్యేవి. ప్రస్తుతం రోబోలతో సర్జరీలు చేస్తుండటంతో ఆ పరిస్థితి లేదు. ఇన్‌ఫెక్షన్లకు ఆస్కారం కూడా చాలా తక్కువ. మహిళల్లో వచ్చే గర్భాశయ క్యాన్సర్‌కు రోబోటిక్ సహాయ శస్త్ర చికిత్స మంచి ఫలితాలు అందిస్తోంది.ఇక తెలంగాణలో వైద్యారోగ్యశాఖ బలోపేతానికి సర్కార్ కీలక చర్యలు తీసుకుంటుంది. ఆసుపత్రుల్లో వైద్యులతో పాటు ఇతర సిబ్బంది నియామకానికి ఆదేశాలు ఇచ్చింది. దాంతో పాటుగా కొత్తగా ఆసుపత్రుల నిర్మాణం.. ఇప్పటికే ఉన్న ఆసుపత్రులను అప్‌గ్రేడ్ చేస్తున్నారు.

## కుత్బుల్లాపూర్ జోన్‌లో అక్రమ నిర్మాణాలపై కొరడా

### జీడిమెట్ల సర్కిల్--55లో స్థల పరిశీలన... శ్రీ దుర్గా ఎస్టేట్స్ సహా పలు ప్రాంతాల్లో నోటీసులు జారీ

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 11 (విజన్ ఆంధ్ర): సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ జోన్‌లో అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలపై అధికారులు కఠిన చర్యలకు శ్రీకారం చుట్టారు. జోనల్ కమిషనర్ ఆదేశాల మేరకు బుధవారం జీడిమెట్ల సర్కిల్--55 డిప్యూటీ కమిషనర్ ఆధ్వర్యంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ , టౌన్ ప్లానింగ్ సిబ్బంది పలు ప్రాంతాల్లో విస్తృతంగా స్థల పరిశీలనలు చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీ దుర్గా ఎస్టేట్స్, రామకృష్ణ నగర్, చెరుకుపల్లి కాలనీ, జై శంకర్ విగ్రహం సమీపంలోని చింతల్ ప్రాంతాల్లో నిర్మాణ అనుమతులు లేకుండా చేపట్టిన నిర్మాణాలు, రోడ్లు, ప్రజా స్థలాలను ఆక్రమించిన దుకాణాలు, భవనాలపై దృష్టి సారించారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలను గుర్తించి సంబంధిత భవన, షాపు యజమానులకు అధికారిక నోటీసులు జారీ చేశారు. అనుమతులు లేకుండా లేదా మంజూరు చేసిన ప్లాన్‌కు భిన్నంగా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. ప్రజా మార్గాలు, కాలువలు, పార్కింగ్ స్థలాలు తదితర ప్రాంతాల్లో ఆక్రమణలు కొనసాగితే వాటిని తొలగించేందుకు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. మున్సిపల్ నిబంధనలను పాటిస్తూ నిర్మాణాలు చేపట్టాలని, అనుమతుల విషయంలో సందేహాలు ఉంటే టౌన్ ప్లానింగ్ విభాగాన్ని సంప్రదించాలని డిప్యూటీ కమిషనర్ సూచించారు. నగరాభివృద్ధి, ట్రాఫిక్ సౌలభ్యం, ప్రజల భద్రత దృష్ట్యా అక్రమ నిర్మాణాలపై నిరంతర చర్యలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు

## గాజులరామరం టీ-జంక్షన్‌లో ట్రాఫిక్ సమస్యలకు చెక్

### మీడియన్ మార్పు, రోడ్డువెడల్పు చింతల్ వైపు ఫ్రీ లెఫ్ట్ ఏర్పాటు

గాజులరామరం, ఫిబ్రవరి 11 (విజన్ ఆంధ్ర): గాజులరామరం టీ-జంక్షన్ వద్ద రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం దొరికింది. షాపూర్ నుండి చింతల్ వైపు అలాగే గాజులరామరం గ్రామం వైపు వెళ్లే రహదారి ఇరుకుగా ఉండటంతో వాహనాల రాకపోకలు తీవ్రంగా నెమ్మదించేవి. దీంతో తరచూ ట్రాఫిక్ జామ్‌లు, రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటుండేవి. ఈ సమస్యను గుర్తించిన సంబంధిత అధికారులు జీడిమెట్ల ట్రాఫిక్ సిఐ నరసింహ ఆధ్వర్యంలో తక్షణ చర్యలు చేపట్టారు. జంక్షన్ మధ్యలో ఉన్న మీడియన్‌ను పక్కకు మార్చి, రహదారిని విస్తరించారు. దీంతో గాజులరామరం, చింతల్ వైపు వెళ్లే వాహనాలు సజావుగా ప్రయాణించేందుకు వీలుకల్పించారు. ముఖ్యంగా చింతల్ వైపు వెళ్లే వాహనాల కోసం ఉచిత ఎడమ (ఫ్రీ లెఫ్ట్) మార్గాన్ని ఏర్పాటు చేయడం ద్వారా ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గే అవకాశాలు కనిపిస్తున్నాయి. అదేవిధంగా, రహదారి మధ్యలో ఏర్పడిన గుంతలను సిమెంట్‌తో పూడ్చి వాహనదారులకు సౌకర్యం కల్పించారు. గుంతల కారణంగా వాహనాలు అకస్మాత్తుగా బ్రేక్ వేయాల్సి రావడం వల్ల ప్రమాదాలకు దారి తీసే పరిస్థితి ఉండేది. ప్రస్తుతం చేపట్టిన మరమ్మతులతో రోడ్డు పరిస్థితి మెరుగుపడింది. స్థానికులు, వాహనదారులు ఈ చర్యలను స్వాగతిస్తూ, ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అధికారులు మరిన్ని చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. సంబంధిత విభాగం సమన్వయంతో చేపట్టిన ఈ చర్యలు ప్రాంతంలో ట్రాఫిక్ సౌలభ్యాన్ని మెరుగుపరిచేలా ఉంటాయని అధికారులు తెలిపారు

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

సంగారెడ్డి జిల్లా, ఫిబ్రవరి 11, ( విజన్ ఆంధ్ర ప్రతినిధి) : సంగారెడ్డి మున్సిపాలిటీలోని 31వ వార్డు పరిధిలో విద్యానగర్‌లోని సెయింట్ ఆంథోనీ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ పి. ప్రావీణ్య సందర్శించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటర్ జాబితా, ఓటర్ కంపార్ట్మెంట్, బ్యాలెట్ బాక్స్ తదితర ఏర్పాట్లను పరిశీలించి పోలింగ్ కేంద్రం లోపల, బయట భద్రతా ఏర్పాట్లు, మౌలిక సదుపాయాలను తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాల్లో కల్పించిన సదుపాయాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఓటర్లను ఓటు వేయడానికి అనుమతించే ముందు ఎలాంటి గుర్తింపు పత్రాలు పరిశీలిస్తున్నారని పోలింగ్ సిబ్బందిని ప్రశ్నించగా, ఓటర్ ఐడి కార్డు, ఆధార్ కార్డు వంటి గుర్తింపు పత్రాలను పరిశీలించి అనుమతిస్తున్నట్లు వారు వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పదకొండు మున్సిపాలిటీలలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఉదయం 11 గంటల వరకు జిల్లావ్యాప్తంగా 30.67 శాతం పోలింగ్ నమోదైందని వెల్లడించారు. పోలింగ్ సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందని, అర్హులైన ఓటర్లు ఎటువంటి భయాందోళనలు లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.అనంతరం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ కంట్రోల్ రూంలను నుండి వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న పోలింగ్ తీరుతెన్నులను పరిశీలించారు. పోలింగ్ ముగిసే వరకు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని అడిషనల్ కలెక్టర్ పాండు కు సూచించారు.

## సింగరేణి పెన్షన్ సవరణకు కీలక అడుగు - పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

పెద్దపల్లి : సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ పెంపుదల కోసం చేస్తున్న ప్రయత్నాలకు కేంద్ర ప్రభుత్వం నుంచి కీలక స్పంద న వచ్చిందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ మీడి యాకు తెలిపారు. యాక్చురియల్ రిపోర్ట్ ఆధారం గా సింగరేణి పెన్షన్ సవరణ చేపట్టేందుకు కేంద్ర బొగ్గు గనుల శాఖ ముందడు గు వేసిందని, ఈ అంశంపై ఎంపీ వంశీకృష్ణ గత 6 న కేంద్ర బొగ్గు గనుల శాఖకు లేఖ రాసి, పెన్షన్ పెంపు, యాక్చురియల్ రీఅసెస్మెంట్ నిర్వహించాలని కోరారు. ఈ లేఖకు తాజాగా స్పందించిన కేంద్ర బొగ్గగనులశాఖఅండర్ సెక్రటరీ రూపిందర్ బ్రార్, గతేడాది డిసెం బర్ 22న సీపీఎఫ్ఓ ట్రస్టీల సమావేశం నిర్వహిం చామని లేఖలో వెల్లడించారు. ఆ సమావేశంలో పెన్షన్ నిధి మూల్యాంకనంతో పాటు యాక్చురీని నియమించాలనే నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ యాక్చురీ పెన్షన్ పెంపు,నిధుల స్థితి, ఇతరకీలకఅంశాలను సమగ్రం గా పరిశీలించి నివేదికఅందించ నుందన్నారు. ఆయాక్చురీ రిపోర్ట్ ఆధారంగాసింగరేణి రిటైర్డ్‌కార్మికుల పెన్షన్‌సవరణ చేపట్టను న్నారు.

# పాత్రికేయ దిగ్గజం పొత్తూరి వెంకటేశ్వరరావు



పొత్తూరి వెంకటేశ్వరరావు... తెలుగు పత్రికా పాఠకులకు సుపరిచితమైన పేరు. అయిదు దశాబ్దాలకు పైగా పత్రికా రంగంలో మమేకమై, తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందిన తెలుగు జర్నలిజానికి సాధికారిక గుర్తు ఆయన. విలువలకు ప్రాదాన్యత ఇచ్చి, కట్టుబడి, ఎన్నడూ రాజీ పడని అరుదైన వ్యక్తిత్వం ఆయనది. ఒక ట్రెండ్ సెట్టర్ గా నేటి తరానికి అచ్చమైన స్వచ్ఛమైన మార్గదర్శి పొత్తూరి. 1934 ఫిబ్రవరి 8వ తేదీన గుంటూరులో జన్మించిన డాక్టర్ పొత్తూరి వెంకటేశ్వరరావు 1957లో ఆంధ్ర జనతా పత్రికలో తొలిసారిగా ఆయన పాత్రికేయుడిగా, తొలి అడుగు వేశారు. ధృఢ చిత్తులై, వృత్తి నిబద్దత, నిజాయితీ, బాధ్యతల విషయంలో ఎన్నడూ వెనకడుగు వేయనే లేదు. ఈనాడు, ఆంధ్రభూమి, ఆంధ్రప్రభ, వార్త దినపత్రికల్లో ఎక్కడ పని చేసినా తన ప్రత్యేక ముద్రలు వేశారు. పొత్తూరి ఐదు దశాబ్దాలకు పైగా తెలుగు పత్రికా రంగంలో అనేక యాజ మాన్యాలను, సంఘటనలను, సందర్భాలను, పరిణామాలను, మార్పులను గమనించారు. తనదైన ప్రత్యేక శైలి సంపాదకీయాలు రాశారు. పొత్తూరి అంటే ఒక ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమి అధ్యక్షుడిగా వ్యవహరించారు. తెలుగు భాషా వికాసానికి, సాహిత్యాభివృద్ధికి నిరంతర కృషి చేశారు. ఎందరో సాహితీ వేత్తలకు వెన్నుదన్నుగా నిలిచి నిలిచి భాషాభ్యున్నతికి చేయూత అందించారు. దాదాపు నూట యాభై యేళ్ళ తెలుగు పత్రికా చరిత్ర గురించి సంపూర్ణ అవగాహన కలిగి, స్వయంగా ఒక సకల విషయ సంగ్రహ నిధిగా నిలిచారు. పత్రికా రచనల పట్ల, తెలుగు సాహిత్యం పట్ల అయన అంకిత భావం సాటిలేనిది. అందుకే తెలుగు పత్రికా రంగంలో మేటి సంపాదకులుగా పొత్తూరి గుర్తింపు పొందారు. సాహిత్య, సాంస్కృతిక, సాంఘిక, చమత్కార, జ్ఞాన, విజ్ఞాన, రాజకీయ ఒక్కటేమిటి పాత్రికేయులకు ఉండాల్సిన అన్ని అంశాలలో అపారమైన జ్ఞాన సంపన్నులుగా అసమాన ప్రతిభ కనబరిచారు. ''నాటి పత్రికలు విలువలు పాటించేవి. సంపాదకులు నడిపించేవారు. నేడు పరిస్థితి వేరు. యజమానులే నడిపిస్తున్నారు. పత్రికల ప్రతులు ఎక్కువ సంఖ్యలో అమ్ముకోవడానికి తాపత్రయ పడుతున్నారు. విలువలు పడి పోయాయని" తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తుండే వారు. యాజమాన్యాల భావజాలాలు అనుగుణంగా కాకుండా, సర్వ స్వతంత్రులుగా వ్యవహరించే వారు. కొన్ని సందర్భాలలో యాజమాన్యం ఆంక్షలు విధించితే, రాజీ పడక, రాజీనామా చేసి వెళతానని నిక్కచ్చిగా చెప్పేవారు పొత్తూరి వెంకటేశ్వరరావు. ఆయన వ్యాస పరంపర ఎంతో విలువైన సమాచారాన్ని విలువ కలిగిన సమాచార యుక్తంగా సామాన్య భాషలో, సూటిగా ఆకర్షణీయంగా ఉండేవి. తుదిశ్వాస వరకు జర్నలిజం విలువలకు కట్టుబడి తనదైన విలక్షణ వ్యక్తిత్వానికి దర్పణంగా నిలిచిన ధన్యజీవి పొత్తూరి.నాటి పత్రికల మేటి విలువలు , చింతన, చిరస్మరణీయులు, కాశీనాథుని నాగేశ్వరరావు, పారమార్థిక పదకోశం తదితర రచనలు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం నక్సలైట్లతో జరిపిన చర్చల్లోపౌర స్పందన వేదిక సభ్యుడిగా పొత్తూరి క్రియాశీల పాత్ర పోషించారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రచురణలకు గౌరవ సంపాదకత్వం కూడా వహించారు. లోకాయుక్త కమిటీలో జ్యుడీషల్ సభ్యుడిగా, సలహాదారుగా పొత్తూరి పనిచేశారు. పొత్తూరి వెంకటేశ్వరరావు బ్రిటీష్ లైబ్రరి సభ్యత్వం కలిగి ఉన్న అపురూప గౌరవం దక్కించు కున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో పొత్తూరి రాష్ట్ర విభజన సమయంలో ప్రత్యేక రాష్ట్ర వాదనకు ఆయన మద్దతు తెలిపారు. 2020 మార్చి 5న పొత్తూరి లోకాన్ని వదిలి వెళ్లారు.ఒక ట్రెండ్ సెట్టర్ గా నేటి తరానికి అచ్చమైన స్వచ్ఛమైన మార్గదర్శి పొత్తూరి. 1934 ఫిబ్రవరి 8వ తేదీన గుంటూరులో జన్మించిన డాక్టర్ పొత్తూరి వెంకటేశ్వరరావు 1957లో ఆంధ్ర జనతా పత్రికలో తొలిసారిగా ఆయన పాత్రికేయుడిగా, తొలి అడుగు వేశారు. ధృఢ చిత్తులై, వృత్తి నిబద్దత, నిజాయితీ, బాధ్యతల విషయంలో ఎన్నడూ వెనకడుగు వేయనే లేదు. ఈనాడు, ఆంధ్రభూమి, ఆంధ్రప్రభ, వార్త దినపత్రికల్లో ఎక్కడ పని చేసినా తన ప్రత్యేక ముద్రలు వేశారు. పొత్తూరి ఐదు దశాబ్దాలకు పైగా తెలుగు పత్రికా రంగంలో అనేక యాజ మాన్యాలను, సంఘటనలను, సందర్భాలను, పరిణామాలను, మార్పులను గమనించారు. తనదైన ప్రత్యేక శైలి సంపాదకీయాలు రాశారు. పొత్తూరి అంటే ఒక ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమి అధ్యక్షుడిగా వ్యవహరించారు. తెలుగు భాషా వికాసానికి, సాహిత్యాభివృద్ధికి నిరంతర కృషి చేశారు. ఎందరో సాహితీ వేత్తలకు వెన్నుదన్నుగా నిలిచి నిలిచి భాషాభ్యున్నతికి చేయూత అందించారు. దాదాపు నూట యాభై యేళ్ళ తెలుగు పత్రికా చరిత్ర గురించి సంపూర్ణ అవగాహన కలిగి, స్వయంగా ఒక సకల విషయ సంగ్రహ నిధిగా నిలిచారు. పత్రికా రచనల పట్ల, తెలుగు సాహిత్యం పట్ల అయన అంకిత భావం సాటిలేనిది. అందుకే తెలుగు పత్రికా రంగంలో మేటి సంపాదకులుగా పొత్తూరి గుర్తింపు పొందారు. సాహిత్య, సాంస్కృతిక, సాంఘిక, చమత్కార, జ్ఞాన, విజ్ఞాన, రాజకీయ ఒక్కటేమిటి పాత్రికేయులకు ఉండాల్సిన అన్ని అంశాలలో అపారమైన జ్ఞాన సంపన్నులుగా అసమాన ప్రతిభ కనబరిచారు. ''నాటి పత్రికలు విలువలు పాటించేవి. సంపాదకులు నడిపించేవారు.

## స్థానిక ఎన్నికలు బహిష్కరణ ఆలోచనలు?

విజయవాడ,: ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు కూటమి ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. మున్సిపల్, పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం ముగియగానే, వాటిని స్పెషల్ ఆఫీసర్ల పాలనలోకి వెళ్లనివ్వకుండా వెంటనే ఎన్నికలు జరిపించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృతనిశ్చయంతో ఉన్నారు. ముందుగా గ్రామ పంచాయతీలకు, ఆపై పరిషత్ ఎన్నికలకు, చివరగా మున్సిపల్ కార్పొరేషన్లకు ఎన్నికలు నిర్వహించేలా షెడ్యూల్‌ను సిద్ధం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యమని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, ఈ నిర్ణయం ప్రతిపక్ష వైసీపీని తీవ్ర ఆందోళనలోకి నెట్టింది.ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఈ ఎన్నికలు వైసీపీకి పెను సవాలుగా మారాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత పార్టీ క్యాడర్ ఇంకా కోలుకోలేదు. ఈ తరుణంలో ఎన్నికలకు వెళ్తే పరాభవం తప్పదనే భయం పార్టీ నేతల్లో కనిపిస్తోంది. ఇప్పటికే పార్టీలోని కొన్ని వర్గాలు ఈ ఎన్నికలను బహిష్కరించాలనే తీవ్ర ఆలోచన చేస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే, ఒకసారి ఎన్నికలను బహిష్కరిస్తే గ్రామస్థాయిలో క్యాడర్ పూర్తిగా నిస్తేజమైపోతుందని, అది పార్టీ ఉనికికే ప్రమాదమని రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.పోటీ చేస్తే ఓటమి భయం, తప్పుకుంటే క్యాడర్ దూరం.. ఈ విచిత్ర పరిస్థితి నుంచి బయటపడటానికి వైసీపీ న్యాయపోరాటాన్ని ఆశ్రయించే అవకాశం ఉందని భావిస్తున్నారు. వార్డుల పునర్విభజన, రిజర్వేషన్ల ఖరారు లేదా ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయంటూ కోర్టుల్లో పిటిషన్లు వేసి ఎన్నికల ప్రక్రియను నిలిపివేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. గతంలో ఎన్నికలను వాయిదా వేయడానికి చేసిన ప్రయత్నాలు బెడిసికొట్టిన అనుభవం ఉన్నప్పటికీ, ప్రస్తుతానికి ఎన్నికలను ఆలస్యం చేయడమే శ్రేయస్కరమని ఆ పార్టీ అగ్రనాయకత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది.మరోవైపు తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి శ్రేణులు ఈ ఎన్నికల కోసం ఉత్సాహంగా ఎదురుచూస్తున్నాయి. గ్రామాల్లో పట్టు పెంచుకోవడానికి ఇది సువర్ణావకాశమని భావిస్తున్న కూటమి నేతలు, క్షేత్రస్థాయిలో ప్రచారానికి సిద్ధమవుతున్నారు. వైసీపీ తన వ్యూహాలను మార్చుకోకపోతే, పంచాయతీ నుంచి మున్సిపాలిటీ వరకు ఏకపక్ష ఫలితాలు వచ్చే అవకాశం ఉంది. మొత్తానికి ఏపీ స్థానిక ఎన్నికలు కేవలం పదవుల కోసం కాకుండా, రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షం తన ఉనికిని కాపాడుకోవడానికి చేసే జీవన్మరణ పోరాటంగా మారనున్నాయి.

# రాజ్యసభ రేసు..

## మా కో సీటు కావాలంటూ వినతులు

విజయవాడ, : ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు ఇప్పుడు 'రాజ్యసభ సీట్ల' చుట్టూ తిరుగుతున్నాయి. వచ్చే జూన్ నెలలో ఖాళీ కానున్న నాలుగు రాజ్యసభ స్థానాల కోసం అధికార కూటమిలో ఇప్పటి నుంచే సమీకర ణాలు వేగంగా మారుతున్నాయి. శాసనసభలో కూటమికి ఉన్న తిరుగు లేని బలంతో ఈ నాలుగు స్థానాలు ఏకగ్రీవం కావడం ఖాయమని తేలిపోవడంతో, ఆ సీట్లను దక్కించుకునేందుకు ఆశావహుల సంఖ్య భారీగా పెరిగింది.ప్రస్తుత అంచనాల ప్రకారం, మొత్తం 4 స్థానాల్లో తెలుగుదేశం పార్టీ రెండు, బీజేపీ ఒకటి, జనసేన ఒక స్థానాన్ని పంచుకునే అవకాశం కనిపిస్తోంది. తమకు ఖచ్చితంగా ఒక స్థానం కేటాయించాలని పవన్ కల్యాణ్ పట్టుబడుతున్నారు. ఇప్పటికే ఆయన ఢిల్లీ వెళ్లి కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ అవ్వడం ప్రాధాన్యత సంతరించుకుంది. కూటమి ఏర్పాటులో కీలక పాత్ర పోషించినందున, తమ పార్టీకి పెద్దల సభలో ప్రాతినిధ్యం ఉండాలని జనసేన గట్టిగా కోరుతోంది.జనసేన కోటాలో సీటు దక్కితే, ప్రముఖ పారిశ్రామికవేత్త లింగమనేని రమేశ్ పేరు దాదాపు ఖరారైనట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. పార్టీకి ఆయన అందిస్తున్న సహకారం, పవన్ కల్యాణ్‌తో ఉన్న సాన్నిహిత్యం ఆయనకు ప్లస్ కానున్నాయి. టీడీపీతో సత్సంబంధాలు రమేశ్ కు కలిసొచ్చే అంశంఇక టీడీపీకి దక్కే రెండు స్థానాల కోసం పార్టీ సీనియర్ల మధ్య గట్టి పోటీ నెలకొంది. మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, దేవినేని ఉమా మహేశ్వర రావు, పార్టీ విధేయుడు కంభంపాటి రామ్మోహన్ రావు పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ప్రస్తుత సభ్యుడు సానా సతీశ్ తన పదవిని రెన్యూవల్ చేసుకోవాలని గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. సామాజిక సమీకరణాలు, పార్టీ అవసరాల దృష్ట్యా చంద్రబాబు ఎవరిని ఎంపిక చేస్తారనేది ఆసక్తికరంగా మారింది.బీజేపీకి దక్కే ఒక స్థానం విషయంలో అత్యంత ఆశ్చర్యకరమైన చర్చ జరుగుతోంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో కీలక నేతగా ఉండి ఆ పార్టీ నుంచి బయటికొచ్చిన విజయసాయి రెడ్డి, అనూహ్యంగా బీజేపీ తరపున రాజ్యసభకు వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారనే వార్తలు రాజకీయ వర్గాలను షేక్ చేస్తున్నాయి. ఆయన ఇప్పటికే ఎంపీ పదవికి రాజీనామా చేయడం, బీజేపీ పెద్దలతో టచ్‌లోకి వెళ్లడం ఈ ఊహాగానాలకు బలాన్ని చేకూరుస్తోంది. ఇటీవలే తాను జూన్ నుంచి రాజకీయాల్లో యాక్టివ్ అవుతానని ప్రకటించడంతో రాజ్యసభ సీటు ఊహాగానాలు నిజమేనేమో అనిపిస్తోంది. అయితే, బీజేపీ అధిష్టానం స్థానిక నేతలకు ఇస్తుందా లేక బయటి వ్యక్తులను ప్రోత్సహిస్తుందా అనేది సస్పెన్స్‌గా మారింది.కూటమిలోని మూడు పార్టీల మధ్య ఎక్కడా అసంతృప్తి రాకుండా, సమన్యాయం ప్రాతిపదికన సీట్ల పంపకం ఉండాలని చంద్రబాబు, పవన్ కల్యాణ్ భావిస్తున్నారు. జూన్ నాటికి ఈ సమీకరణాలు మరిన్ని మలుపులు తిరిగే అవకాశం ఉంది. ఏది ఏమైనా, ఈసారి ఏపీ రాజ్యసభ ఎన్నికలు కేవలం అభ్యర్థుల ఎంపిక మాత్రమే కాదు.. కూటమి పార్టీల మధ్య సమన్వయానికి, భవిష్యత్తు రాజకీయ వ్యూహాలకు ఒక పరీక్షగా నిలవనున్నాయి.

# ఆల్ ఇన్ వన్ స్మార్ట్ కార్డులు



ఏలూరు, : పాలనలో సరికొత్త సంస్కరణలు తీసుకువస్తున్న ఏపీ ప్రభుత్వం మరో సరికొత్త ఆలోచన చేస్తోంది. రాష్ట్రంలోని కోటీ 40 లక్షల కుటుంబాలకు స్మార్ట్ ఫ్యామిలీ కార్డులు అందించాలని నిర్ణయించింది. ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ కింద ఈ కార్డులను అందించనున్నారు. సోమవారం రోజున జరిగిన సమీక్షా సమావేశంలో స్మార్ట్ ఫ్యామిలీ కార్డులపై అధికారులకు సీఎం చంద్రబాబు పలు కీలక సూచనలు చేశారు. జూన్ నాటికి రాష్ట్రంలో స్మార్ట్ ఫ్యామిలీ కార్డులు పంపిణీ చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజలకు పౌరసేవలను మరింత వేగంగా, పారదర్శకంగా అందించేందుకు చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా పాలనాపరంగా పలు సంస్కరణలు తీసుకువస్తోంది. ఈ క్రమంలోనే పాలనలో టెక్నాలజీ వినియోగానికి అధిక ప్రాధాన్యం ఇస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే స్మార్ట్ రేషన్ కార్డులు అందించిన ఏపీ ప్రభుత్వం.. ఇప్పుడు మరో స్మార్ట్ ఆలోచన చేస్తోంది. రాష్ట్రంలోని కోటీ 40 లక్షల కుటుంబాలకు స్మార్ట్ ఫ్యామిలీ కార్డులు అందించాలని ఆలోచన చేస్తోంది. ఫ్యామిలీ కార్డు బెనిఫిట్ సిస్టమ్ ద్వారా వచ్చే జూన్ కల్లా రాష్ట్రంలోని కుటుంబాలకు స్మార్ట్ ఫ్యామిలీ కార్డులు పంపిణీ చేయాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు.సంజీవని ప్రాజెక్టు, జనాభా నిర్వహణ, పౌష్టికాహారం వంటి అంశాలపై సీఎం చంద్రబాబు నాయుడు సోమవారం రోజు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. సంజీవని ప్రాజెక్టు కింద జులై నాటికి రాష్ట్రంలోని 66 లక్షల హైరిస్క్ కేసులకు హెల్త్ స్క్రీనింగ్ చేయాలని చంద్రబాబు ఆదేశించారు. ఈ క్రమంలోనే ఫ్యామిలీ బెనిఫిట్ కార్డుల గురించి చంద్రబాబు చర్చించారు. జూన్ నాటికి రాష్ట్రంలోని కుటుంబాలకు వీటిని పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మరోవైపు వచ్చే సంవత్సరానికి ఏపీని ఎయిడ్స్ రహిత రాష్ట్రంగా ప్రకటిస్తామని చంద్రబాబు తెలిపారు.మరోవైపు ఈ ఏడాది జూన్‌లోగా స్మార్ట్ ఫ్యామిలీ కార్డులను ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు పంపిణీ చేయనుంది. ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ కింద ఈ కార్డులను అందిస్తారు. ప్రతీ కుటుంబాన్ని ఓ యూనిట్ కింద పరిగణిస్తారు. స్మార్ట్ ఫ్యామిలీ కార్డుల మీద ప్రత్యేకంగా ఓ క్యూఆర్ కోడ్ ముద్రిస్తారు. ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే ఆ కుటుంబం సమాచారం, వారికి అందుతున్న సంక్షేమ పథకాల వివరాలు, పీ4 అంశాలు వంటివి తెలిసేలా ఈ కార్డులను డిజైన్ చేయనున్నారు.అలాగే ఈ కార్డుల సాయంతో రేషన్ కార్డు సేవలు, ఉపకార వేతనాలు, కులధ్రువీకరణ పత్రాలు, పింఛన్ల వివరాలు, వ్యాక్సినేషన్ వంటి వివరాలను ట్రాక్ చేసేలా ప్రణాళికలు రచిస్తున్నారు. స్మార్ట్ ఫ్యామిలీ కార్డులలో కుటుంబం మొత్తం వివరాలు ఉండటంతో.. సంక్షేమ పథకాల అమలు సమయంలో అర్హులకు లబ్ధి చేకూరనుంది. అలాగే పౌరసేవలు వేగంగా అందుబాటులోకి వస్తాయి. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసిన వెంటనే కుటుంబం మొత్తం సమాచారం ఉండటంతో పత్రాలను మోసుకెళ్లాల్సిన అవసరం ఉండదు.

# టీడీపీలో ఫైర్ బ్రాండ్ మహిళా లీడర్లు

విజయవాడ, : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తెలుగుదేశం పార్టీ విజయ పరంపరకు మహిళా నేతలు నేడు అసలైన పిల్లర్లుగా నిలుస్తున్నారు. ముఖ్యంగా రెడ్డప్పగారి మాధవీరెడ్డి, మంత్రి సవిత, హోంమంత్రి వంగలపూడి అనిత, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి, మంత్రి సంధ్యారాణి వంటి నేతలు నేడు అసెంబ్లీలోనూ, బయటా తమ గళాన్ని వినిపిస్తూ ప్రత్యర్థులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు. వీరిలో కొందరు రాజకీయ వారసత్వంతో వచ్చినా, మరికొందరు సామాన్యులుగా రాజకీయాల్లోకి వచ్చినా.. తమదైన శైలిలో అరాచక శక్తులపై పోరాడుతూ పార్టీలో తిరుగులేని స్థానాన్ని సంపాదించుకున్నారు.రాయలసీమ గడ్డపై భూమా అఖిలప్రియ, గౌరు చరిత రెడ్డి వంటి వారు చూపుతున్న తెగువ రాజకీయాన్ని మరో స్థాయికి తీసుకువెళ్లింది. అరాచక పార్టీగా ముద్రపడిన వైసీపీ నాయకుల బెదిరింపులకు వెరవకుండా, క్షేత్రస్థాయిలో ప్రజలకు అండగా నిలవడంలో వీరు ముందుంటున్నారు. అలాగే గౌతు శిరీష, యువ నేత బండారు శ్రావణి శ్రీ వంటి వారు తమ వాగ్ధాటితో, కార్యదక్షతతో మెరుస్తున్నారు. వీరంతా కేవలం పదవుల కోసం కాకుండా, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడుతున్న తీరు టీడీపీని మహిళా పక్షపాత పార్టీగా గట్టిగా నిలబెట్టింది. గత ప్రభుత్వ హయాంలో వీరు ఎదుర్కొన్న వేధింపులు, పెట్టిన అక్రమ కేసులు వీరిని మరింతగా రాటుదేల్చాయే తప్ప ఎక్కడా వెనక్కి తగ్గించలేకపోయాయి.చంద్రబాబు నాయుడు దూరదృష్టితో టీడీపీలో మహిళలకు లభిస్తున్న ప్రాధాన్యత నేడు ఫలితాలను ఇస్తోంది. నారీ శక్తి ని కేవలం ఓటు బ్యాంకుగా చూడకుండా, నిర్ణయాధికారాల్లో భాగస్వాములను చేయడం వల్లే వీరు స్వతంత్రంగా , ధైర్యంగా తమ నిర్ణయాలను వెల్లడించగలుగుతున్నారు. ఈ ఫైర్ బ్రాండ్ మహిళా నేతలు చూపిస్తున్న చురుకుదనం సోషల్ మీడియాలో సైతం సెన్సేషన్ సృష్టిస్తోంది. తమ మీద దాడి జరిగినా, వ్యక్తిత్వ హననానికి పాల్పడినా.. రెట్టింపు వేగంతో కౌంటర్ ఇస్తూ ప్రత్యర్థి పార్టీలకు చుక్కలు చూపిస్తున్నారు.ఏపీ రాజకీయాల్లో ఈ మహిళా నేతలు ఒక కొత్త ఒరవడిని సృష్టిస్తున్నారు. వీరంతా రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయాలను శాసించే స్థాయికి ఎదుగుతారనడంలో ఎలాంటి సందేహం లేదు. టీడీపీ బలోపేతానికి వీరు చేస్తున్న కృషి, పార్టీకి ఇస్తున్న నైతిక బలం వెలకట్టలేనిది. ధైర్యానికి నిలువుటద్దంలా నిలుస్తూ, ప్రజాసేవలో దూసుకుపోతున్న ఈ మహిళా మణులు తెలుగు జాతి గర్వించదగ్గ నాయకురాళ్లుగా గుర్తింపు పొందుతున్నారు. అరాచకంపై వీరు సాగిస్తున్న ఈ ధర్మ యుద్ధం రాష్ట్ర ప్రగతికి , మహిళా సాధికారతకు ఒక గొప్ప నిదర్శనం.

# ఏపీలో మరో అండర్‌పాస్

నెల్లూరు, : ఏపీలో మరో అండర్‌పాస్ నిర్మాణం దిశగా కీలక ముందడుగు పడింది. నెల్లూరులో కీలకమైన అండర్‌పాస్ నిర్మాణానికి భూసేకరణ చేపట్టారు. ఇప్పటికే ఈ అండర్‌పాస్ నిర్మాణం కోసం రూ.115 కోట్లు మంజూరు చేసిన సంగతి తెలిసిందే. అయితే అధికారులు భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి అన్ని కుదిరితే ఏప్రిల్ నెలలో పనులు ప్రారంభించాలని భావిస్తున్నారు. నెల్లూరుకు ఈ అండర్‌పాస్ కీలకంగా మారనుంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రం సాయంతో రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాల్ని వేగవంతం చేసింది. రోడ్లు, రైల్వే లైన్లు, ఫ్లై ఓవర్లు, ఆర్వోబీలు, అండర్‌పాస్‌లు.. ఇలా ఎన్నో పనులు చేపడుతోంది. తాజాగా నెల్లూరు దగ్గర రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ ఇబ్బందులకు చెక్ పెడుతూ అండర్ పాస్ నిర్మాణానికి సిద్ధమైంది. నెల్లూరు సమీపంలోని చింతారెడ్డిపాళెం వెళ్లే జంక్షన్‌లో అండర్‌పాస్ నిర్మాణం చేయనున్నారు. ఈ అండర్ పాస్‌ను ఏకంగా ఆరు వరుసలు గా నిర్మించనున్నారు. వాస్తవానికి ప్రభుత్వం ఈ ప్రాజెక్టును గతేడాది నవంబరులో మంజూరు చేసింది. అంతేకాదు టెండర్ల ప్రక్రియను పూర్తి చేయగా.. ప్రస్తుతం భూసేకరణ చేపట్టారు. ఈ పనులు శరవే గంగా పూర్తిచేసి.. ఏప్రిల్ మొదటి వారంలో పనులు ప్రారంభించాలని భావిస్తున్నారు. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు ఈ అండర్‌పాస్ పనుల్ని పర్యవేక్షిస్తున్నారు.ఈ అండర్‌పాస్ కోసం మొత్తం రూ.115.27 కోట్లు మంజూరు చేసిన సంగతి తెలిసిందే. అయితే అండర్‌పాస్ నిర్మాణానికి 3.57 ఎకరాలు భూమిని సేకరించాలని నిర్ణయించారు. ఈ నిధుల్లో రూ.22 కోట్లు భూసేకరణ కోసం కేటాయించారు. ఈ అండర్‌పాస్ కోసం భూసేకరణ ప్రక్రియను పూర్తి చేసి.. వెంటనే అధికారులు పనులు ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. అన్నీ కుదిరితే ఈ ఏడాది ఏప్రిల్ నెలలో అండర్‌సాస్ పనులు ప్రారంభించి.. దాదాపు 15 నెలల్లో పూర్తి చేయిస్తామని చెబుతున్నారు అధికారులు. అందుకే భూసేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేస్తున్నారు అధికారులు.ఈ అండర్‌పాస్‌ను చింతారెడ్డిపాళేనికి వెళ్లే మార్గంలో నిర్మిస్తున్నారు. ప్రైవేట్ మెడికల్ కాలేజీ జంక్షన్ నుంచి హరనాథపురం చివర కలిసే కృష్ణపట్నం రోడ్డు దగ్గర దాబా వరకు పనులు చేపట్టే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ అండర్‌పాస్ ప్రస్తుతం సుమారు 2.12 కి.మీ. పొడవుతో ఉంది. ఇప్పుడు ఉన్న నాలుగు లైన్ల రోడ్డు స్థానంలో ఆరు వరుసల అండర్ పాస్ వచ్చేలా ప్లాన్ చేశారు. ఈ అండర్‌పాస్ అందుబాటులోకి వస్తే రోడ్డు ప్రమాదాలు నియంత్రించొచ్చని.. ట్రాఫిక్ ఫ్రీ జర్నీ చేయొచ్చు అంటున్నారు. మొత్తం మీద నెల్లూరు నగరానికి మరో అండర్‌పాస్ రాబోతోంది.

## తొలి సారి ఓటు హక్కు వినియోగించుకున్న ఎంబీబీఎస్ విద్యార్థిని

కరీంనగర్ ఫిబ్రవరి 11 : కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకున్న యువతరం ఎంబిబిఎస్ స్టూడెంట్ మానువాడ శ్రీవిద్య, ఇంజనీరింగ్ స్టూడెంట్ మానువాడ విజ్ఞాన్, తొలిసారిగా ఓటు హక్కును అందుల పాఠశాల రేకుర్తిలో వేసి ఓటు హక్కు వినియోగించుకోవడం చాలా సంతోషంగా ఉంది, భారత ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంత విలువైనది ఓటు ప్రాధాన్యతను గుర్తించి అందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు.

# సినిమా

# రెమ్యునరేషన్ లేకుండా సినిమా



సినిమా కళాత్మక వ్యాపారం. ఇక్కడ తారలు తమ ఇమేజ్‌ను బట్టి పారితోషకాల్ని డిమాండ్ చేస్తుంటారు. ఇక అగ్ర తారలైతే రెమ్యునరేషన్ విషయంలో ఏమాత్రం రాజీపడరు. కానీ ఈ ధోరణికి భిన్నంగా అగ్ర కథానాయిక తమన్నా 'ఓ రోమియో' అనే హిందీ సినిమాలో అతిథి పాత్రలో నటించినందుకుగాను ఎలాంటి పారితోషికాన్ని తీసుకోలేదట. ప్రస్తుతం ఈ విషయం బాలీవుడ్‌లో హాట్‌టాపిక్‌గా మారింది. షాహిద్‌కపూర్, త్రిప్తి డిమ్రి జంటగా నటించిన ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌కు విశాల్ భరద్వాజ్ దర్శకత్వం వహించారు. ఈ నెల 13న ప్రేక్షకుల ముందుకురానుంది. ప్రచార కార్యక్రమాల సందర్భంగా దర్శకుడు విశాల్ భరద్వాజ్ రెమ్యునరేషన్ల అంశం గురించి మాట్లాడారు. కథానాయిక తమన్నా, 12th ఫెయిల్' ఫేమ్ విక్రాంత్ మస్సే ఈ సినిమాలో అతిథి పాత్రల్లో నటించారని, తనతో ఉన్న స్నేహసంబంధాలతో పాటు ఓ మంచి కథకు న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో వారిద్దరూ పైసా పారితోషికాన్ని తీసుకోకుండానే నటించారని, ఈ రోజుల్లో అంతటి ఉదార స్వభావం ఉన్న వారు అరుదని ప్రశంసించారు. గెస్ట్‌రోల్ కోసం కొన్ని రోజులే కేటాయించినా.. ఇప్పుడున్న వ్యాపార దృక్కోణంలో ఉచితంగా నటించడం గొప్ప విషయమని బాలీవుడ్ వర్గాలంటున్నాయి. గత ఏడాది వచ్చిన 'ఓదెల-2' తర్వాత తెలుగులో తమన్నా మరే చిత్రానికి సైన్ చేయలేదు.

# శాకుంతలం గట్టి దెబ్బనే కొట్టింది



భారీ చిత్రాలను సమర్థవంతంగా తెరకెక్కించగల దర్శకుల జాబితాలో గుణశేఖర్ కనిపిస్తారు. జానపదాలు .. పౌరాణికాలపై కూడా ఆయనకి మంచి పట్టుంది. అందుకు నిదర్శనంగా ఆయన రూపొందించిన రుద్రమదేవి .. శాకుంతలం సినిమాలు కనిపిస్తాయి. అనుష్క ప్రధానమైన పాత్రగా ఆయన రుద్రమదేవిఁని తెరకెక్కిస్తే, సమంత ప్రధానమైన పాత్రగా శాకుంతలం ఆవిష్కరించారు. 2023లో శాకుంతలం సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. రీసెంటుగా ఒక ఇంటర్వ్యూలో గుణశేఖర్ మాట్లాడుతూ .. రుద్రమదేవి సినిమా వలన నాకు నష్టాలు రాలేదు. ఆ సినిమా వలన నాకు ఎలాంటి అప్పులు కాలేదు. కానీ శాకుంతలం మాత్రం గట్టి దెబ్బనే కొట్టింది. ఈ సినిమా ఓటీటీ వైపు నుంచి ఇబ్బంది పెట్టలేదు గానీ, థియేట్రికల్ వైపు నుంచి దెబ్బకొట్టింది. ఈ సినిమా వలన దిల్ రాజు గారు .. నేను ఇద్దరం కూడా సమానంగా రిస్క్ ఫేస్ చేయవలసి వచ్చింది. రావాల్సింది రాకపోవడం వలన ఇబ్బంది పడ్డాము అని అన్నారు. శాకుంతలం సినిమాపై వచ్చిన ఎమోంట్ తో నేను తీర్చవలసినవి కొన్ని ఉన్నాయి. ఆ సినిమా ఆ అవకాశం ఇవ్వకపోవడం వలన, తీర్చవలసినవి ఇప్పటికీ అలా కొనసాగుతూనే ఉన్నాయి. అయితే ఎంతో కొంత అప్పు ఉంటేనే బెటర్ అని నేను అనుకుంటూ ఉంటాను. లేదంటే రిలాక్స్ అవుతామనే భయం నాకు ఉంది. అందువలన నేను పూర్తిగా సేఫ్ జోన్ లోకి వెళ్లకుండా, కొంత రిస్క్ చేస్తూనే ఉంటాను.. అని అన్నారు.

# బాలకృష్ణపై నటి లయ ఆసక్తికర కామెంట్స్

అమాయకమైన చిరునవ్వు, చక్కని నటనతో నటి లయ ఆ రోజుల్లో కుర్రకారు మనసు గెలుచుకున్నారు. అచ్చ తెలుగు అమ్మాయి అయిన లయ ఆ తర్వాత పెళ్లి చేసుకుని అమెరికాలో సెటిల్ అయిపోయారు. ఇప్పుడు చాలా ఏళ్ల తర్వాత నటిగా ఆమె తన సెకండ్ ఇన్నింగ్స్ మొదలు పెట్టారు. హీరో శివాజీ, లయ జంటగా రూపొందిన ఁసాంప్రదాయిని సుప్పిని సుద్దపూసనిఁ చిత్రం ఈ నెల 12 నుంచి స్ట్రీమింగ్ కాబోతోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో లయ మాట్లడుతూ నటసింహం బాలకృష్ణ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బాలయ్య సినిమా ఁవిజయేంద్రవర్మఁలో లయ హీరోయిన్ గా నటించిన సంగతి తెలిసిందే. ఆ సినిమా సమయంలో బాలకృష్ణతో ఏర్పడిన అనుబంధాన్ని ఆమె పంచుకున్నారు. బాలయ్యగారు సెట్లో ఉంటే ఆ ఎనర్జీ వేరుగా ఉంటుందని లయ అన్నారు. ఆయన ఎంతో డిసిప్లిన్ గా ఉంటారని, అదే సమయంలో సహ నటీనటులతో ఎంతో సరదాగా జోకులు వేస్తూ అందరినీ నవ్విస్తుంటారని చెప్పారు. ఆయనతో కలిసి నటించడం తనకు దక్కిన గౌరవం అని అన్నారు. అవకాశం వస్తే మరోసారి ఆయనతో కలిసి నటించాలనేది తన కోరిక అని చెప్పారు. లయ కోరికను ఏ దర్శకుడైనా నెరవేరుస్తారేమో వేచిచూడాలి.



## ఆసుపత్రిలో ఆ క్షణాలు..

# కవలల రాకపై రామ్ చరణ్, ఉపాసన స్పెషల్ వీడియో విడుదల




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, ఉపాసన కామినేని దంపతుల ఇంట కవలల ఆనందం వెల్లివిరిసిన విషయం తెలిసిందే. జనవరి 31న ఉపాసన ఒక ఆడపిల్ల, ఒక మగపిల్లాడికి జన్మనివ్వడంతో మెగా కుటుంబంలో సంబరాలు అంబరాన్నంటాయి. తాజాగా ఈ సంతోషకరమైన ప్రయాణానికి సంబంధించిన ఓ ప్రత్యేక వీడియోను ఉపాసన సోషల్ మీడియాలో పంచుకోగా, అది ఇప్పుడు వైరల్‌గా మారింది. ఈ వీడియోలో ఆసుపత్రిలోని వాతావరణం, కుటుంబ సభ్యుల భావోద్వేగాలు, వైద్యుల స్పందనలు వంటి ఎన్నో హృద్యమైన సన్నివేశాలు ఉన్నాయి. ఈ వీడియోలో రామ్ చరణ్, ఉపాసన ఆసుపత్రికి చేరుకున్నప్పటి నుంచి డెలివరీ అనంతరం మెగాస్టార్ చిరంజీవి ఆనందంతో మాట్లాడిన క్షణాల వరకు అన్నీ పొందుపరిచారు. ఆసుపత్రి బయట అభిమానులు స్వీట్లు పంచుకుంటూ సంబరాలు చేసుకున్న దృశ్యాలు కూడా ఇందులో ఉన్నాయి. ఉపాసనకు చికిత్స అందించిన వైద్య బృందం మాట్లాడుతూ, ఆమె ఎంతో ప్రశాంతంగా, సంతోషంగా ఉన్నారని తెలిపారు. అపోలో హాస్పిటల్‌ను తన సొంత ఇంటిలా భావించారని, మొదటిసారి అడ్మిట్ అయిన గదిలోనే ఈసారి కూడా చేరడం ఒక సెంటిమెంట్‌గా అనిపించిందని వారు పేర్కొన్నారు.

రెండు మెడికల్ టీమ్స్ పర్యవేక్షణ: తల్లీబిడ్డల సంపూర్ణ ఆరోగ్య భద్రత కోసం రెండు ప్రత్యేక వైద్య బృందాలు పనిచేశాయని డాక్టర్లు వివరించారు. హైదరాబాద్ అపోలో నుంచి ఒక బృందం, చెన్నై అపోలో చిల్డ్రన్స్ హాస్పిటల్ నుంచి మరో బృందం ఈ మొత్తం ప్రక్రియను పర్యవేక్షించాయని తెలిపారు. కొంత ఒత్తిడి ఉన్నప్పటికీ తల్లి, ఇద్దరు శిశువులు సురక్షితంగా ఉండేలా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని స్పష్టం చేశారు. రామ్ చరణ్ ఉపాసనపై చూపించే ప్రేమే పిల్లలపై కూడా చూపిస్తారని, వారు ముగ్గురు పిల్లలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.

మెగా కవలల జననం వెనుక జ్యోతిష్యుడి సలహా: ఈ వీడియోలో మరో ఆసక్తికరమైన విషయం బయటపడింది. ఓ ప్రముఖ జ్యోతిష్కుడు కూడా ఈ ప్రక్రియలో పాలుపంచుకున్నట్టు వెల్లడైంది. డెలివరీకి అనుకూలమైన తేదీ, సమయాన్ని తాను సూచించానని, జనవరి 31 రాత్రి 11:30 గంటల తర్వాత మంచి ముహూర్తం ఉందని చెప్పినట్టు ఆయన తెలిపారు. వారి కోసం ప్రత్యేక ప్రార్థనలు కూడా చేశానని వెల్లడించారు. వైద్యుల పర్యవేక్షణతో పాటు జ్యోతిష్య సలహాలను కూడాపాటించినట్టు ఈ వీడియో ద్వారా తెలుస్తోంది. ప్రస్తుతం తల్లి, ఇద్దరు శిశువులు ఆరోగ్యంగాఉన్నారని కుటుంబ వర్గాలు తెలియజే శాయి. ఈ వీడియో మెగా అభిమానుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

## తెలుగువారికి తరిగిపోని మధురామృతం అందించిన..

# గానగంధర్వుడు ఘంటసాల



ఘంటసాల గానం వినగానే తెలుగువారి మది ఆనందసాగరంలో మునకలు వేస్తుంది. ఈ నాటికీ ఘంటసాల పాటతోనే తెలుగునాట ఎన్నో కోవెలలు మేలుకొలుపు పాడుతూ ఉన్నాయి. మాస్టారు గానం చేసిన భక్తిగీతాలు, భగవద్గీత శ్లోకాలు తెలుగువారికి సుపరిచితాలు. ఆ గళంలో జాలువారిన ప్రతీపదం అమృతమయం అవుతుందని తెలుగువారి విశ్వాసం. ఘంటసాల గాత్రం వెలువరించిన గీతాలు ఈ నాటికీ పరవశింప చేస్తూనే ఉన్నాయి... ముఖ్యంగా ఆయన పాడిన భక్తి గీతాలు ఎందరిలోనో ఆధ్యాత్మిక భావం నెలకొల్పుతున్నాయి. ఘంటశాల వెంకటేశ్వరరావు 1922 డిశంబర్ 4న గుడివాడ మండలం చౌటపల్లిలో ఘంటశాల సూర్యనారాయణ, రత్నమ్మ దంపతులకు జన్మించారు. చిన్నప్పటి నుండే భజనలు, కీర్తనలు తండ్రి వెంట పాడుతూ ఉండేవారు. తండ్రి ఆశయం నెరవేర్చాలనే లక్ష్యంతో సంగీత గురుకులంలో చేరారు. అక్కడి కట్టుబాట్లను తట్టుకోలేక తిరిగి సొంత ఊరికి వచ్చేశారు. తెలిసిన కొందరు సంగీత విద్వాంసుల ఇళ్ళలో పని చేస్తూ సంగీతం అభ్యసించాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో పని ఒత్తిడి పెరగడంతో ఆయన సంగీత కళాశాలలో చేరాలని అనుకున్నారు. 40 రూపాయలు విలువ చేసే ఉంగరాన్ని కేవలం రూ.8రూపాయలకు అమ్మి ఆంధ్రలో ఏకైక సంగీత కళాశాలలో చేరారు. అక్కడ ఉంటూ రోజుకు ఒక్కపూట భోజనం చేస్తూ అద్దె కట్టేందుకు డబ్బు లేక ఆ ఊళ్ళో ఉన్న ఎల్లమ్మ దేవాలయంలో తలదాచుకునేవారు. తరచూ ఆ గుడికి వచ్చే పట్రాయని సీతారామశాస్త్ర ఘంటశాల గురించి తెలసుకుని తన ఇంట ఉచితంగా సంగీత శిక్షణనివ్వడానికి అంగీకరించారు. శాస్త్ర చాలా పేదవారు కావడంతో భోజన వసతి కల్పించడానికి చాలా ఇబ్బందులు పడేవారు. 1942లో స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని రెండు సంవత్సరాలు అలీపూర్ జైల్లో జైలు శిక్ష అనుభవించారు. 1944 మార్చి4న సావిత్రమ్మతో పెళ్ళి జరిగింది. తన పెళ్ళిలో తనే కచేరి చేసి అందరినీ ఆశ్చర్యచకితులను చేశారు ఘంటసాల. ఘంటశాలలోని గాన సామర్థ్యాన్ని గుర్తించిన సముద్రాల నాటి మద్రాసులోని రేణుకా ఫిలింస్‌కు తీసుకువెళ్ళి చిత్తూరు నాగయ్య, బి.ఎన్ రెడ్డిలకు ఎదుట పాటకచ్చేరీ చేయించారు. తరువాత ఘంటశాల తన మకాంను పానగల్ పార్కు వాచ్‌మెన్‌కు నెలకు రూ.2/-లు ఇచ్చే ఒప్పందం చేసుకుని అక్కడకు మార్చారు. పగలంతా అవకాశాల కోసం వెతికి రాత్రికి పార్కులో నిద్రించేవారు. చివరికి సముద్రాల అప్పటి మద్రాసు రేడియో కేంద్రంలో లలిత గీతాల గాయకుడి అవకాశాన్ని ఇప్పించారు. పాటలు పాడుతూ సినీరంగంలో చిన్న చిన్న వేషాలు వేసేవారు. 1947లో లక్ష్మమ్మ చిత్రానికి సంగీత దర్శకునిగా మారారు. 100 సినిమాలకు పైగా సంగీత దర్శకత్వం వహించారు. కొన్ని చిత్రాలకు నిర్మాతగా కూడా వ్యవహించారు. 1969-72 మధ్యకాలంలో తిరుమల తిరుపతి దేవస్థాన ఆస్థాన గాయకునిగా కొనసాగారు. 1970లో ఆయనకు పద్మశ్రీ అవార్డు లభించింది. 1969 నుంచి తరచూ ఘంటశాల అనారోగ్యానికి గురయ్యేవారు. 1971లో ఐరోపా, అమెరికాలో ప్రదర్శనలు ఇస్తున్న సమయంలో ఘంటశాలకు గుండెనొప్పి వచ్చింది. హుటాహుటీన అక్కడి ఆసుపత్రికి తరలించారు. అప్పుడే ఆయనకు భగవద్గీత పాడాలనే కోరిక కలిగింది. భగవద్గీత పూర్తి చేసి సినిమా పాటలు పాడుకూడదని నిర్ణయించుకున్నారు. ఆ తరువాత 1972లో భక్త తుకారాం, జీవన తరంగాలు, దేవుడు చేసిన మనుషులు వంటి హిట్ చిత్రాలకు పాటలు పాడారు. ఘంటశాల గొంతు నుండి జాలువారిన భగవద్గీత శ్లోకాలు నేడు పార్థివ దేహాల వద్ద ఆలపించే పాటలుగా మారాయి. 1974 ఫిబ్రవరి 11న మరణించారు.

# ముందుగా గుర్తిస్తే చిన్నారుల గుండెలు సురక్షితం

## -ప్రతి ఏడాది భారత్‌లో సుమారు 2 లక్షల మందికి పుట్టుకతోనే గుండె లోపాలు



హైదరాబాద్, ఫిబ్రవరి 11 (విజన్ ఆంధ్ర) : ముందుగా గుర్తిస్తే చిన్నారుల గుండెలు సురక్షితంగా ఉంటాయని బంజారా హిల్స్‌లోని కేర్ హాస్పిటల్స్‌లోని ఇంటర్వెన్షనల్ పీడియాట్రిక్ కార్డియాలజిస్ట్ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ ప్రశాంత్ ప్రకాశ్‌రావు పాటిల్ అన్నారు. బుధవారం పీడియాట్రిక్ కార్డియోథొరాసిక్ సర్జరీ క్లినికల్ డైరెక్టర్, విభాగాధిపతి డాక్టర్ తపన్ కుమార్ డాష్ తో కలసి ఆయన మాట్లాడుతూ గర్భధారణ సమయంలో గుండె పూర్తిగా అభివృద్ధి చెందకపోవడం వల్ల ఈ లోపాలు ఏర్పడతాయని అన్నారు. గుండెలోని గదులు, వాల్వులు లేదా రక్తనాళాల్లో లోపాలు ఉండడం వల్ల రక్తప్రవాహం సరిగా జరగదని తెలిపారు. సమస్య తీవ్రంగా ఉంటే శరీరానికి సరైన ఆక్సిజన్ అందకపోవడం, గుండె బలహీనపడటం, పిల్లల పెరుగుదల మందగించడం వంటి సమస్యలు తలెత్తుతాయని అన్నారు. ప్రత్యేక పీడియాట్రిక్ కార్డియాలజీ, కార్డియోథొరాసిక్ శస్త్రచికిత్స బృందాలతో కేర్ హాస్పిటల్స్ సిద్ధంగా ఉందని, ప్రతి నూతన శిశువుకు స్క్రీనింగ్ చేయించుకోవడం, అనుమానం వచ్చిన వెంటనే వైద్యులను సంప్రదించడం ద్వారా అనవసరమైన ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు.

# పరకాల లో పోలింగ్ ప్రశాంతం

**22 వార్డులకు పోలింగ్ నిర్వహణ**
**పోలింగ్ 80.16 శాతం నమోదు**
**హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్**
**పరకాల లోని పలు పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ సరళీని పరిశీలించిన జిల్లా కలెక్టర్**



హనుమకొండ:జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11( విజన్ ఆంధ్ర,) హనుమకొండ జిల్లాలోని పరకాల మున్సిపాలిటీ లో 22 వార్డు స్థానాలకు గాను బుధవారం జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. పరకాల మున్సిపాలిటీ పరిధిలో 44 పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. పోలింగ్ కేంద్రాలలో ఉదయం 7 నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ సాగింది. ఆయా వార్డుల పరిధిలో ఉన్న పోలింగ్ కేంద్రాలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 22 వార్డు స్థానాలకు గాను 44 పోలింగ్ కేంద్రాలలో నిర్వహించిన పోలింగ్ ప్రశాంతంగా సాగినట్లు హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. పోలింగ్ 80.16 శాతం నమోదయినట్లు పేర్కొన్నారు. మున్సిపాలిటీ 13 వార్డులను సమస్యాత్మకంగా గుర్తించామని, వీటి పరిధిలో 26 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ ప్రశాంతంగా సాగేందుకు మైక్రో అబ్జర్వర్లు నియమించినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో వంద శాతం వెబ్ కాస్టింగ్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో ప్రశాంతంగా పోలింగ్ కొనసాగేందుకు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరకాల మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 26,784 ఓటర్లు ఉండగా 21469 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని వెల్లడించారు. ఉదయం 9 గంటల వరకు 2589 ఓటర్లు ఓటు వేయగా (9.67 శాతం), ఉదయం 11 గంటల వరకు 5904 మంది ఓటర్లు (22.04 శాతం), మధ్యాహ్నం ఒంటిగంట వరకు 14333 మంది ఓటర్లు(53.51 శాతం), మధ్యాహ్నం 3 గంటల వరకు 18789 ఓటర్లు ( 70.15శాతం ), సాయంత్రం ఐదు గంటల వరకు 21469 ఓటర్లు ఓటు వేయగా పోలింగ్ 80.16 శాతంగా నమోదయింది. పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ పరకాల మున్సిపాలిటీ పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ సందర్శించారు. వెలమవాడలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో (మూడో వార్డు)ఆరో పోలింగ్ కేంద్రాన్ని.. మోడల్ పోలింగ్ కేంద్రంగా అధికారులు ఏర్పాటు చేయగా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ ఎన్.రవి పరిశీలించారు. మోడల్ పోలింగ్ కేంద్రంలో పోలింగ్ సరళీని అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా రాజిపేటలోని ప్రాథమిక పాఠశాలల్లో ఏర్పాటుచేసిన 11, 12 పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ సందర్శించారు. ఆయా పోలింగ్ కేంద్రాలలో కొనసాగిన పోలింగ్ ప్రక్రియ గురించి కలెక్టర్ పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులకు కలెక్టర్ పలు సలహాలు సూచనలు చేశారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాలులో పరకాల మున్సిపాలిటీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను వెబ్ కాస్టింగ్ ద్వారా అధికారులు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ తో పాటు పరకాల ఆర్డీవో డాక్టర్ కన్నం నారాయణ, పరకాల మున్సిపాలిటీ కమిషనర్ అంజయ్య, తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపిడీవో రవీందర్, ఇతర అధికారులు ఉన్నారు. పోలింగ్ సరళీని పరిశీలించిన జిల్లా ఎన్నికల పరిశీలకులు శివ కుమార్ నాయుడు రెండో సాధారణ మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా పరకాలలో పోలింగ్ ప్రక్రియ ను జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు కె. శివకుమార్ నాయుడు పరిశీలించారు. ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల్లోని పోలింగ్ కేంద్రాలు, ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళీని ఎన్నికల పరిశీలకులు శివకుమార్ నాయుడు అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్ట్రాంగ్ రూమ్ కు బ్యాలెట్ బాక్స్ లు, పోలింగ్ సామగ్రి తరలింపు పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామగ్రిని పరకాల లోని గణపతి ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూమ్ కు పటిష్ట పోలీస్ బందోబస్తు మధ్య అధికారులు తరలించారు. 22 వార్డుల సంబంధించి 44 పోలింగ్ కేంద్రాల వారీగా బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ సామగ్రితో ఎన్నికల సిబ్బంది స్ట్రాంగ్ రూమ్ నకు చేరుకున్నారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద పటిష్ట పోలీస్ భద్రత ఏర్పాటు చేశారు. ఇక్కడే ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రం వద్ద ఈనెల 13వ తేదీన ఓట్ల లెక్కింపు జరగనుంది.

# కమ్యూనిటీ హాల్ నిర్మించాలని వినతి



అల్వాల్, ఫిబ్రవరి 11, (విజన్ ఆంధ్ర): అల్వాల్ వాసవి ఎన్‌క్లేవ్ కాలనీ లో కమ్యూనిటీ హాల్ నిర్మించాలని మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి కోరారు. బుధవారం ఆమె, వాసవి ఎన్‌క్లేవ్ కాలనీవాసులతో వెళ్లి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వాసవి ఎన్‌క్లేవ్ కాలనీ సభ్యులు సురేందర్ రెడ్డి, రమేష్, క్రిషన్ రెడ్డి, అమరేందర్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతం

**సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల్లో కలిపి మొత్తం పోలింగ్ 77.70 శాతం నమోదు**
**ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**

విజన్ ఆంధ్ర రాజన్న సిరిసిల్ల (ఆర్ సి), ఫిబ్రవరి -11జిల్లాలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లావ్యాప్తంగా పోలింగ్ 77.70 శాతం నమోదు అయిందని పేర్కొన్నారు.పోలింగ్ శాతంసిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 39,942 మంది పురుషులు, 42,011 మంది మహిళా ఓటర్లు, 06 ఇతర ఓటర్లు ఉండగా, 30, 466 పురుషులు, 33,091 మహిళలు, ఇతరులు 05 మొత్తం 63,562 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 77.55 పోలింగ్ శాతం నమోదు అయింది.అలాగే వేములవాడ మున్సిపల్ పరిధిలో 19,580 మంది పురుషులు, 21,279 మంది మహిళా ఓటర్లు, 18 ఇతర ఓటర్లు ఉండగా, 14,801 పురుషులు, 17,070 మహిళలు, ఇతరులు 10 మంది మొత్తం 31,881 మంది ఓటు హక్కు వినియోగించు కున్నారు. పోలింగ్ శాతం 77.99 నమోదు అయింది.జిల్లాలోని రెండు మున్సిపాలిటీల్లో కలిపి 1,22,836 మంది ఓటర్లు ఉండగా, 95,443 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. జిల్లా మొత్తం పోలింగ్ శాతం 77.70 నమోదు అయింది.సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని మోడల్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసిన కుసుమ రామయ్య ఉన్నత పాఠశాల అలాగే సిరిసిల్ల గీతా నగర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మున్సిపల్ పరిధిలోనిఇప్పలపల్లి ప్రాథమిక పాఠశాలలో ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ బుధవారం పరిశీలించారు. హెల్ప్ డెస్క్, మెడికల్ క్యాంప్ ను, ఓటింగ్ సరళిని సందర్శించి.. అధికారులతో మాట్లాడారు. అనంతరం వేములవాడ మున్సిపల్ పరిధిలోని కోనాయిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో .. అలాగే 20 వ వార్డు పరిధిలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రంలో పరిశీలించారు. వేములవాడ లోని సినారె కళామందిరంలో రిసెప్షన్ కేంద్రం, కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్లు పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం గాంధీ నగర్ లోని గ్రీన్ పోలింగ్ కేంద్రంలో పరిశీలించారు.పరిశీలనలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్ ,తహసీల్దార్లు మహేష్ కుమార్, జయంత్ కుమార్, టీపీఓ అన్సార్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అదనం కలెక్టర్ మధుసూదన్ నాయక్



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 11 విజన్ ఆంధ్రమున్సిపల్ రెండవ సాధారణ ఎన్నికల సందర్భంగా మహబూబ్ నగర్ కార్పొరేషన్, దేవరకద్ర మున్సిపాలిటీ,భూత్పూర్ మున్సిపాలిటీ లలో పలు పోలింగ్ కేంద్రాలను బుధవారం రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ సందర్శించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఉదయం తొలుతదేవరకద్ర మున్సిపాలిటీ జడ్పీహెచ్ఎస్ లో ఏర్పాటు చేసిన 5 పోలింగ్ స్టేషన్ల ను, ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఆరు పోలింగ్ స్టేషన్ లను , మీనుగోనిపల్లిలో గల పోలింగ్ స్టేషన్ లను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామిరెడ్డి , కమిషనర్ నరేష్ బాబు తో కలిసి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఎక్కడ కూడా ఎటువంటి పొరపాటున కు తావివ్వకుండా అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. పోలింగ్ స్టేషన్ పరిధిలో పోలీసు వారికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే మహబూబ్ నగర్ కార్పొరేషన్ లో జిల్లా పరిషత్ హై స్కూల్ గాంధీ రోడ్, కుమ్మరివాడి, వీరన్న పేటలో గల పోలింగ్ స్టేషన్లను స్థానిక తహసిల్దార్ ఘన్సీరామ్, గిర్ధవార్ సుదర్శన్ రెడ్డి తో పాటు పోలింగ్ పరిశీలించడం అధికారులకు పోలింగ్ సిబ్బందికి తగు సూచనలు ఇవ్వటం జరిగినది. వృద్ధులకు వీల్ చైర్ ద్వారా తీసుకెళ్లే విధంగా మున్సిపల్ సిబ్బందికి తగు జాగ్రత్త తో వ్యవహరించాలని చెప్పడం జరిగినది. భూత్పూర్ లోని మున్సిపల్ పరిధిలోగల నర్సింగాపూర్ పాఠశాల పోలింగ్ స్టేషన్ల పరిశీలించడం జరిగినది. మహబూబ్నగర్ ఉర్దూ పాఠశాల, ఎంవిఎస్ డిగ్రీ కాలేజ్, ఏఆర్ టాలెంట్ పాఠశాల, శ్రీ సత్యసాయి విద్యాలయం, గాంధీ రోడ్ పాఠశాలలో గల పోలింగ్ స్టేషన్లను. సందర్శించారు

# గ్రామ అభివృద్ధికి ప్రణాళికలు



ముధోల్:11ఫిబ్రవరి(విజన్ ఆంధ్ర న్యూస్)గ్రామ అభివృద్ధికి వచ్చే ఐదు సంవత్సరాల కాలంలో ప్రణాళికలను గ్రామస్తులు , వార్డ్ సభ్యులు,అధికారులు సహకరించాలని చించాల సర్పంచ్ దొడ్డికింది సర్వేశ్ అన్నారు. బుధవారం మండలంలోని చించాల గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ గా తొలిసారి అధ్యక్షతనలో గ్రామసభను చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామసభలో తాగునీటి, శానిటేషన్, డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణాల గురించి తీర్మానం చేశారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషిచేందుకు ప్రతి ఒక్కరి సహకారం ఎంతైనా అవసరం ఉందన్నారు. రానున్న బడ్జెట్ ఆధారంగా గ్రామాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. అనంతరం నూతనంగా ఎంపీ ఓగా బాధ్యతలు చేపట్టిన చంద్రశేఖర్ ను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సాయినాథ్ గౌడ్, వార్డు సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు

# అనాథ విద్యార్థులకు మూడు శాతం రిజర్వేషన్లు కల్పించాలి

**-తెలంగాణ అనాథ హక్కుల సంస్థ అధ్యక్షులు బొక్క వెంకటయ్య**
**-హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ బాలకృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేత**




హైదరాబాద్, ఫిబ్రవరి 11 (విజన్ ఆంధ్ర) : గత రెండు దశాబ్దాలుగా ప్రాణాలకు తెగించి, ప్రభుత్వంతో కొట్లాడి తాను తీసుకువచ్చిన అనాథలకు రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థలు, విశ్వ విద్యాలయాలలో 3 శాతం రిజర్వేషన్స్ జీవోను అమలు చేయాలని కోరుతూ బుధవారం తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ బాలకృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేసినట్లు తెలంగాణ అనాథ హక్కుల పరిరక్షణ సంస్థ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు, అనాథ హక్కుల పోరాట వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొక్క వెంకటయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ అనాథ పిల్లలకు విద్యావకాశాలు, సంక్షేమ చర్యలు చేపట్టాలని అన్నారు. సమాజంలో ముఖ్యంగా బలహీన, వెనుకబడిన అనాథ విద్యార్థులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. వివిధ సంక్షేమ కార్యక్రమాలు ఉన్నప్పటికీ, ఆర్థిక మద్దతు, కుటుంబ మద్దతు, సామాజిక భద్రత లేకపోవడం వల్ల అనాథ విద్యార్థులు ఉన్నత విద్యను పొందడంలో గణనీయమైన అడ్డంకులను ఎదుర్కొంటున్నారని అన్నారు. సమ్మిళిత విద్యను ప్రోత్సహించడానికి, సమానత్వం, సామాజిక న్యాయ సూత్రాలను నిలబెట్టడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ను కోరినట్లు చెప్పారు. ఈ విషయాన్ని వీలైనంత త్వరగా పరిశీలించి, అన్ని విశ్వ విద్యాలయాలు, అనుబంధ సంస్థలకు తగిన విధాన చర్యలు, అవసరమైన సూచనలను ప్రారంభించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. దీనిపై రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ, ప్రభుత్వ ఉన్నత విద్యా శాఖ, తెలంగాణ సెక్రటేరియట్, రాష్ట్ర కార్యదర్శి, మహిళా శిశు అభివృద్ధి, ఎస్సీ శాఖ, ప్రిన్సిపరల్ సెక్రటరీ, ప్రభుత్వ బిసి సంక్షేమ శాఖ, టిజి సెక్రటేరియట్, హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర సిఎం, రాష్ట్ర గవర్నర్ కు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 11,(విజన్ ఆంధ్ర) మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌లో భాగంగా ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. బుధవారం స్థానిక సాత్నాల క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన వార్డు నంబర్ 38, పోలింగ్ స్టేషన్ నంబర్ 170 వద్ద ఆయన సామాన్య ఓటరుల్లా వరుసలో నిలబడి ఓటు వేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైనదని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఓటరు తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఓటరు పోలింగ్ కేంద్రానికి చేరుకుని నిర్భయంగా ఓటు వేయాలని, స్థానిక స్వపరిపాలనలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



ముధోల్:ఫిబ్రవరి 11:విజన్ ఆంధ్ర న్యూస్.గురువారం జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని తెలంగాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికుల కర్షకుల వ్యవసాయం కూలీల సమస్యలకు పరిష్కారం కోసం ఈ సమ్మెను నిర్వహించడం జరుగుతుందన్నారు. 29వ కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చే 10 గంటల పని పెంచిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త సమ్మెను ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపునిచ్చారు. రైతులకు సమస్యలను పరిష్కరించాలని పార్లమెంట్ లో గిట్టుబాటు ధర కోసం చట్టం తీసుకురావాలన్నారు. మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తొలగించి వీబీజీ రాంజీ అనే కొత్త చట్టాన్ని తీసుకురావాలని పేర్కొన్నారు. వ్యవసాయ కూలీలకు పని దొరకకుండా చేస్తున్న చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తిరుపతి, ఉపాధ్యక్షులు నారాయణ, మండల కన్వీనర్ గంధం లింగన్న ఉన్నారు

# కౌంటింగ్ పూర్తయ్యే వరకు ఎన్నికల నియమావళి అమలు

**-- ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**
**-- ఎన్నికల సామాగ్రి రిసెప్షన్ సెంటర్, స్ట్రాంగ్ రూంల వద్ద మూడంచెల భద్రతా ఏర్పాట్లు**



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 11 విజన్ ఆంధ్ర మున్సిపల్ ఓట్ల లెక్కింపు ఎన్నికల నియమావళి అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ డి జానకి తెలిపారు. ఎన్నికల నియమ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.బుధవారంమహబూబ్‌నగర్ జిల్లా పరిధిలోని మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్, భూత్పూర్ మునిసిపాలిటీ మరియు దేవరకద్ర మునిసిపాలిటీలలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిశాయి. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జిల్లా పోలీసు యంత్రాంగం సమర్థవంతమైన భద్రతా చర్యలు చేపట్టింది.జిల్లా ఎస్పీ డి.జానకి పర్యవేక్షణలో ముందస్తు ప్రణాళికతో సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బలగాల మోహరింపు, ఫ్లాగ్ మార్చ్‌లు, మొబైల్ పట్రోలింగ్, క్విక్ రెస్పాన్స్ టీమ్‌లు, సీసీ కెమెరాల పర్యవేక్షణ వంటి చర్యలు చేపట్టడం ద్వారా ఎన్నికలు నిర్భయ వాతావరణంలో నిర్వహించబడినవి.అలాగే పాలమూరు యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి రిసెప్షన్ సెంటర్, స్ట్రాంగ్ రూమ్ మరియు కౌంటింగ్ సెంటర్లను జిల్లా ఎస్పీ స్వయంగా సందర్శించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. అక్కడ మూడంచెల భద్రతా వ్యవస్థను అమలు చేయాలని, 24 గంటల నిఘా, సీసీ కెమెరా పర్యవేక్షణ, నియమిత బందోబస్తు కొనసాగించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.జానకి, మాట్లాడుతూ, ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగిసినప్పటికీ ఓట్ల లెక్కింపు కార్యక్రమం పూర్తయ్యే వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోనే ఉంటుందని తెలిపారు. ఈ సమయంలో ఎలాంటి చట్టవిరుద్ధ చర్యలు, గందరగోళాలు లేదా సంఘ విద్రోహ కార్యకలాపాలకు తావు ఇవ్వబోమని హెచ్చరించారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.జిల్లా ప్రజలు ఎన్నికల ప్రక్రియలో సహకరించినందుకు జిల్లా పోలీసు శాఖ తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. **RNI.NO.70731/1999** EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.